# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

**ANDHRA PRADESH**
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

★★★★★

**శనివారము, 16 సెప్టెంబర్, 2000**
**వాల్యూం -VIII, సంబరు -4**
**శకసంవత్సరము - 1922, భాద్రం - 25**

SATURDAY, THE 16th SEPTEMBER, 2000
VOL - VIII, NO. - 4
25 - BHADRA, 1922 - S.E.

**#**


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
**హైదరాబాదు - 500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| | | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| | | |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| | | |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యానారాయణ |
| | | |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## ( మూడవ సమావేశము ః ఇరవై ఎనిమిదవ రోజు )

## శనివారము, 16 సెప్టెంబర్, 2000

## సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక

1. సభాకార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వ్రాతపూర్వక సమాధానములు
3. సంతాప ప్రతిపాదన
   మాజీ శాసన సభ్యుని మృతిపట్ల
4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు

5. ప్రభుత్వ బిల్లులు

1. 2000, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (సవరణ) బిల్లు
2. 2000, ఆంధ్రప్రదేశ్ వేతనాలు మరియు పింఛనుల చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ)బిల్లు

6. 2000-2001 సం . నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| 1. | అభ్యర్థన సెం . | XLII | గనులు, ఖనిజాలు |
| 2. | అభ్యర్థన సెం . | XLI | పరిశ్రమలు |
| 3. | అభ్యర్థన సెం . | XL | గ్రామీణ, లఘు పరిశ్రమలు |
| 4. | అభ్యర్థన సెం . | XXIII | కార్మిక, ఉపాధి కల్పన |
| 5. | అభ్యర్థన సెం . | XXVIII | ఉన్నత విద్య |
| 6. | అభ్యర్థన సెం . | LIV | క్రీడలు, కళలు, సంస్కృతి |
| 7. | అభ్యర్థన సెం . | XVIII | పాఠశాల విద్య |
| 8. | అభ్యర్థన సెం . | XIX | సాంకేతిక విద్య |
| 9. | అభ్యర్థన సెం . | LII | అల్పసంఖ్యాక వర్గ సంక్షేమం |
| 10. | అభ్యర్థన సెం . | XXIV | సాంఘిక సంక్షేమం |
| 11. | అభ్యర్థన సెం . | XXVII | మహిళా, శిశు సంక్షేమం |
| 12. | అభ్యర్థన సెం . | XXV | గిరిజన సంక్షేమం |
| 13. | అభ్యర్థన సెం . | XXVI | గిరిజన ఉప ప్రణాళిక |
| 14. | అభ్యర్థన సెం . | LIII | వెనుకబడిన తరగతుల సంక్షేమం |
| 15. | అభ్యర్థన సెం . | XXXVI | గ్రామీణాభి వృద్ధి |
| 16. | అభ్యర్థన సెం . | XXI | పట్టణాభి వృద్ధి |
| 17. | అభ్యర్థన సెం . | XLIX | స్థానిక సంస్థలకు, పంచాయతీ రాజ్ సంస్థలకు నష్టపరిహారములు మరియు కేటాయింపులు |
| 18. | అభ్యర్థన సెం . | LI | గృహ నిర్మాణం |
| 19. | అభ్యర్థన సెం . | XX | వైద్య మరియు ఆరోగ్య సేవలు |
| 20. | అభ్యర్థన సెం . | IX | రవాణావ పరిపాలన |
| 21. | అభ్యర్థన సెం . | XV | ప్రజా పనులు |
| 22. | అభ్యర్థన సెం . | XLIII | చిన్న తరహా ఓడరేవుల అభివృద్ధి |
| 23. | అభ్యర్థన సెం . | XLIV | రోడ్లు, వంతెనలు |
| 24. | అభ్యర్థన సెం . | II | గవర్నరు మరియు మంత్రి మండలి |
| 25. | అభ్యర్థన సెం . | IV | ఎన్నికలు |
| 26. | అభ్యర్థన సెం . | XI | సచివాలయం మరియు విధ పరిపాలన సర్వీసుల |
| 27. | అభ్యర్థన సెం . | I | రాష్ట్ర శాసనమండలి |
| 28. | అభ్యర్థన సెం . | XXII | సమాచారం మరియు ప్రచారం |

29.  అభ్యర్థన నెం .  XLVII  పర్యటన

(ఆమోదించబడినవి)

7.  304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
హైదరాబాద్ నగరపాలక సంస్థలో ఫైళ్ల గల్లంతగుటను గురించి

8.  జీరో అవర్

9.  ప్రభుత్వ బిల్లులు
2000, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా (ప్రజలు పాల్గొను) (సవరణ) బిల్లు
(ఎల్.ఎ. బిల్లు నెం . 36/2000)

★★★

## సభాకార్యక్రమము

MADAM SPEAKER: There is one adjournment motion given notice of by Dr.Y.S. Rajasekhara Reddy and others regarding conducting elections to Zilla Praja Parishads and Mandal Praja Parishads in the State. There is another adjournment motion given notice of by Sri N. Narasimhaiah regarding conducting elections to Zilla Praja Parishads and Mandal Praja Parishads in the State. Both have been disallowed.

(Interruptions)

వన్ మినిట్ కూర్చోండి. ఆల్‌రెడీ, 304 మైసూరా రెడ్డిగారు ఇచ్చిన దాని మీద అలౌ చేశాను. మినిస్టర్ ఫర్ మైన్స్ అనంతపూర్ వెళ్లడం వల్ల దీనిని పోస్ట్‌పోన్ చేశాము. నిన్న మైసూరారెడ్డిగారు వచ్చినపుడు రేపు వేస్తానని చెప్పాను. Tomorrow I will post.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డి(కమలాపురం): మొదటి 304 కదా.

మేడమ్ స్పీకర్: ఫస్ట్ 304 అయినా, సెకండ్ 304 అయినా టేకప్ చేయాల్సిందే కదా.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): స్పీకర్‌ను అడ్డం పెట్టుకొని ఎన్నికలు జరుపకుంటే మరొక వందకోట్లు నష్టం వస్తుంది.

మేడమ్ స్పీకర్: తరువాత మాట్లాడుకోండి.  ఇలా మాట్లాడితే 304 అవసరం లేదు కదా.  కనీసం సభ్యులంతా దయచేసి డైరెక్ట్  సంభాషణ కాకుండా, త్రూ ఛైర్ మాట్లాడితే గౌరవ ప్రదంగా ఉంటుంది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

## వృద్ధాప్య గృహాల స్థాపన

ప్రశ్న నెం .  181(874)

శ్రీ గద్దె బాబురావు (చీపురుపల్లి):   గౌరవనీయులైన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

ఎ. రాష్ట్రంలో వృద్ధుల ఆశ్రమాలను ఏర్పాటు చేసే ఏదేని ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నదా?

బి. అయితే, వాటిని ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారు?  ఒక్కొక్క ఆశ్రమంలోని సభ్యుల సంఖ్య ఎంత?

**స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎస్.సరస్వతి)**

ఎ. లేదండీ.

బి. ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ గద్దె బాబురావు: అధ్యక్షా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.  కొంచెం వినండి.  రేపు అందరికీ అవసరం రావచ్చు.  రాష్ట్రంలో చాలా కుటుంబాలు ఆర్థికంగా లేక  కనీసం పిల్లల ఆదరణ లేక కాని పెద్దతనం వచ్చిన తరువాత చాలా ఇబ్బందులకు గురౌతున్నారు.  దీని గురించి ప్రయివేటు వ్యక్తులు ఆదరంగా ఓల్డేజ్ హౌసెస్ మెయింటెయిన్ చేస్తున్నారని తెలిసింది.  మానవతా దృక్పదంతో, వయస్సు వచ్చిన తరువాత కూడ పని చేయలేని స్థితిలో  వివిధ రకాలుగా ఇబ్బందులలో ఉన్న వయసు ఉడికిన వారిని ఓల్డేజ్ హౌసెస్‌లో పెట్టి వారిని ఆదుకునే ఆలోచన ఉందా? అని అడాగాము.  మంత్రిగారు లేదన్నారు. ఇప్పుడు లేకపోతే ఇకముందైనా ఆలోచించి పెట్టడానికి అవకాశం ఉందా ? అని అడుగుతున్నాను.  ఇప్పటికి రాష్ట్రంలో ప్రయివేటు వారు నిర్వహిస్తున్న  ఓల్డేజ్ హోమ్స్ పైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని, దానిలో పంపించే వ్యక్తుల మీద నార్మ్స్ ఫిక్స్ చేశారా? ప్రయివేటు హౌసెస్‌లో పెట్టిన  ఓల్డేజ్ వారితో ఏ మైనా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారా?  కూరగాయలు పెంచడం కాని, వారితో పనులు  చేయించడం కాని చేస్తున్నారా? వీటిపై ప్రభుత్వ అజమాయిషీ ఉందా?  చెక్ ఉందా, లేదా?

శ్రీమతి  ఎస్.సరస్వతి: మేడమ్ స్పీకర్, గౌరవ శాసనసభ్యులు గద్దె బాబురావుగారు అడిగిన ప్రశ్నకు గవర్నమెంట్ తరపున ఇప్పటి వరకు రాష్ట్రంలో  చిత్తూరు, హైదరాబాదులో  రెండు హోమ్స్ ఉన్నాయి.   ప్రయివేటు పరంగా నిర్వహించే ఈ ఓల్డేజ్ హోమ్స్‌పై గవర్నమెంట్ అజమాయిషీ ఉందా? అని అడిగారు.  దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌జిఓస్ నిర్వహించే ఓల్డేజ్ హోమ్స్ 108 ఉన్నాయని తెలియచేస్తున్నాను.    వీటికి ఒక ప్రిస్క్రైబ్డ్ ఫార్మేట్ తయారుచేసుకొని, క్వార్టర్లీ వుమెన్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుంచి పి. డి.  ఇన్‌స్పెక్ట్ చేయడం జరుగుతుంది.  గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఎన్‌జిఓస్‌కు 90 శాతం గ్రాంట్ వస్తుంది.   మిగిలిన 10 శాతం వారి యొక్క కంట్రిబ్యూషన్ వేసుకొని నడుపుతున్నారని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ గద్దె బాబురావుః చాలా ఇంపార్టెంట్ అధ్యక్షా, ప్రభుత్వం వారు రెండు హోమ్స్ నిర్వహిస్తున్నారని చెప్పారు. అదేమాదిరిగా జిల్లా కేంద్రాలలో నిర్వహించడానికి అవకాశం ఉందా? ఈ ప్రయివేటు వ్యక్తులు పెట్టారని అన్నారు. ఓల్డేజ్ హోమ్స్‌లో కెపాసిటీకి మించి మనుష్యులను పెడుతున్నారని, వారితో ఒక ఎకరం నేల తీసుకొని కూరగాయలు పండిస్తున్నారు. వాటిని అక్కడ కొన్ని ఉపయోగించి, మిగిలిన వాటిని సేల్స్ చేస్తున్నారు. ఇంచుమించు వంద, రెండు వందల వరకు ప్రయివేటు వ్యక్తుల చేతిలో ఉన్నాయి. ఇవి సక్రమంగా నిర్వహిస్తే తప్పు లేదు. ఈ విధంగా ముందుకు వచ్చిన వారికి ధన్యవాదాలు తెలపాలి. కేంద్రప్రభుత్వంతో వచ్చే గ్రాంటుతో రన్ చేస్తున్నారు . కాబట్టి వృద్ధాప్యంలో వున్న వారికి సరైన చర్యలు చేకూరుతున్నాయా, లేదా అనేది ప్రభుత్వం చూడవలసిన అవసరం ఉంది. ఆ రకంగా చూస్తారా, లేదా? వారితో కొన్ని పనులు చేయిస్తున్నారు. వారు ఏ అవకాశం లేక, పిల్లలతో ఆదరించబడక వయస్సు ఉడికిపోయి, బ్రతుకుదెరువు లేక అక్కడికి వెళితే, వారితో కూరగాయలు పండించడం, అమ్మించడం చేస్తారా? వాటిని అరికట్టే ఆలోచన ఉందా? ఏ రూపంలో, ఏ చర్యలు తీసుకుంటారు?

శ్రీ జె.రత్నాకర్ రావు(బుగ్గారం): అధ్యక్షా, మంత్రిగారు వృద్ధులకు ఇళ్లు కేటాయించే కార్యక్రమం లేదన్నారు. 90 శాతం కేంద్రం నుండి నిదులు వచ్చినపుడు ఒక పది శాతం డబ్బును ఎన్‌జిఓస్ భరిస్తున్నారు. గద్దెబాబురావు గారు, మా వయస్సు వారి గురించి అడిగినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. వృద్ధుల గురించి ఈ క్వశ్చన్ రెయిజ్ చేశారు. వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. నేను 20 ప్రశ్నలు ఇచ్చాను రాలేదు. ఇకముందు వచ్చే శాసనసభలో వారి ద్వారా క్వశ్చన్స్ పంపించే ఏర్పాటు చేస్తానని తెలియచేస్తున్నాను. బాబురావుగారు చెప్పినట్లుగా వృద్ధులైన వారు చేతులుడిగిపోయిన వారు, ఆరోగ్యం బాగలేని వారు , కుటుంబంలో ఆదరణ కరువైన వారు అక్కడికి వస్తే, వారితో కూరగాయలు పండించే పద్ధతి న్యాయమా? అని అడుగుతున్నాను.
ఉ. 8.40

మాకు భయం వేస్తోంది, భవిష్యత్తులో మేము కూడా పోతే, ఆ పని చేయిస్తారా అని. వృద్ధులకు ఇళ్లు కట్టించే ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్: మీరు 10 ప్రశ్నలు వేశాను, రాలేదు అన్నారు. వాటిలో ఒక్కటయినా వృద్ధులకు సంబంధించి వేశారా?

శ్రీ జె. రత్నాకర రావుః నా గురించి నాకంటే వారు ఎక్కువ ఆలోచిస్తున్నారు.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): ఈ వృద్ధుల గృహాలకు సంబంధించిన ప్రశ్నలో మొదటి ప్రశ్నకు మంత్రిగారి నుండి లేదు అనీ తరువాత తావు లేదని వచ్చింది. వృద్ధుల గృహాలకు, వృద్ధాప్య పింఛనులకు సంబంధించి మనం ఆలోచిస్తే, దేశానికి కూడు పెట్టడానికి తన జీవిత కాలంలో శక్తినంతా ధారపోసి, జవసత్వాలు ఉడిగిన దశలో పట్టెడు తిండి పెట్టే వారు లేక బిక్షాటనకు సిద్ధపడే రైతుకూలీల గురించి ఆలోచించాలి. అందుకే వృద్ధాప్య పింఛనులను గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగింది. వృద్ధులకు గృహాల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా మాత్రమే, వాలంటరీ సంస్థలకు సహాయం అందుతున్న విషయం అందరూ ఇక్కడ ఒప్పుకున్నారు. మన రాష్ట్రంలో ఇటువంటివి ఎన్ని గృహాలు ఉన్నాయి? అందులో వృద్ధులకు సహాయం అందుతోందా? వారిలో నిజంగా అర్హులైన వారు ఎంత మంది అనేది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? తనిఖీ, పర్యవేక్షణ బాధ్యత రాష్ట్రప్రభుత్వానిదే కదా? దాని గురించి ప్రభుత్వం ఇంత వరకూ ఏం చర్యలు తీసుకుంది? రాష్ట్రంలోని బీద వృద్ధుల సంఖ్యలో కనీసం 10 శాతానికి కూడా సహాయం జరగడం లేదనేది తెలిసినప్పుడు, దీనిపై చర్య తీసుకోడానికి ప్రభుత్వం వద్ద ఏదయినా ఆలోచన ఉందా? ఇటువంటి గృహాలను స్థాపించే విషయంలో, వృద్ధాప్య పింఛనుల సంఖ్యను, మొత్తాన్ని పెంచాలనే డిమాండు ప్రభుత్వం ఏ విధంగా తీరుస్తుంది? మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్)ః 65 సంవత్సరాల వయసు పైబడిన దంపతుల కోసం కేంద్ర ప్రభుత్వం 'అన్నపూర్ణ' పథకాన్ని ప్రవేశపెట్టి, ఉచితంగా వారికి 10 కిలోల బియ్యం పంపిణీ చేసే పద్ధతి ఉంది. ఈ పేరుతో వచ్చిన ఫండ్స్‌ను డైవర్ట్ చేసి, పెన్షన్స్‌కు మారుస్తున్నారు.

మేడమ్ స్పీకర్ః ప్రశ్న వేరే అయితే వుమెన్ వెల్ఫేర్ మినిస్టర్ ఏం చెబుతారండీ?

డా. కె. లక్ష్మణ్ః మన వైపు నుంచి జాగ్రత్తలు తీసుకున్నారా? నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ వారు ఈ వృద్ధాప్య హోంలను మెయిన్‌టెయిన్ చెయ్యడానికి ముందుకు వచ్చినట్లయితే, కేంద్ర ప్రభుత్వం వారికి 90 శాతం గ్రాంటు ఇస్తుంది. రాష్ట్రప్రభుత్వం కనీసం వారికి లీజు పేరుతో ల్యాండ్స్ కానీ వారు కోరినట్లుగా వసతులు కానీ కల్పించడానికి మన ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

శ్రీ పి. రాములు(అచ్చంపేట)ః మేడమ్, వృద్ధాప్య గృహాలు ముఖ్యంగా బాగా వెనుకబడిన ప్రాంతాలలో, అదే విధంగా ఎస్.సి., ఎస్.టి.లు ఉండే ప్రాంతాలలో, అడవి ప్రాంతాలలో చాలా అవసరం . అక్కడ సరైన వైద్యం దొరకక, చాలా పేదరికంతో ప్రజలు ఉండి ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రాంతాలలో అవసరం . ప్రభుత్వం ఈ గిరిజన ప్రాంతాలలో, ముఖ్యంగా వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో నియోజక వర్గానికి ఒకటయినా ఏర్పాటు చెయ్యాలి. ప్రభుత్వం ఆలోచించి, మహబూబ్‌నగర్ వంటి కరువు జిల్లాలలో నియోజక వర్గానికి ఒకటయినా వీటిని మంజూరు చెయ్యాలని కోరుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి)ః 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న విషయం వాస్తవమని మంత్రిగారు ఒప్పుకున్నారు. అందరికీ తెలుసు. అయితే ఎన్. ఆర్.ఐల నుంచి ఏమయినా నిధులు ప్రభుత్వానికి ఈ వృద్ధాప్య గృహాలు నడపడానికి వస్తున్నాయా? ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చే లోన్స్ నుంచి ఏమయినా నిధులను ఈ వృద్ధాప్య గృహాలకు ఇస్తున్నారా? స్వచ్ఛంద సంస్థలు నడిపే హోమ్స్, వారికే ఉపాధి నిలయాలుగా మారుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? కేంద్రం నుంచి వచ్చే నిధుల మీద రాష్ట్ర ప్రభుత్వానికి అజమాయిషీ ఉన్నా కానీ దానిని తీసుకోవడం లేదనేది వారి దృష్టికి వచ్చిందా? మా నియోజక వర్గంలోన్ ఒక కోటి రూపాయలు దుర్వినియోగం అయింది. వెపంజెరి నియోజక వర్గంలో గంగాధర నెల్లూరు మండలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు కోటి రూపాయలు దుర్వినియోగం అయినాయి. ఈ విషయాన్ని ఆరు నెలల ముందు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఇంత వరకూ ఏ చర్యా తీసుకోలేదు. చర్య తీసుకుంటారా?

శ్రీమతి ఎస్. సరస్వతిః బాబూరావు గారు అడిగారు. వృద్ధాప్య గృహాలలో ఉండే ఇన్‌మేట్స్‌తో కూరగాయలు పండిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అన్నారు. అక్కడ గల వృద్ధులకు రిక్రియేషన్ ఉండాలనే ఉద్దేశంతో చేసి ఉండవచ్చు. అయితే రిక్రియేషన్‌కు గాను టి.విలు, రేడియోలు, వీడియోలు, ఇతర సదుపాయాలు ఎన్.జి.వోలు, గవర్నమెంట్ ద్వారా కల్పించడం జరుగుతోంది. ప్రధానంగా ఎన్.జి.వోల ద్వారా చేయిస్తున్నారు. అయితే వారికి కొంత ఊరట ఉంటుందనే ఉద్దేశంతో ఫిజికల్ ఎక్సర్‌సైజ్ ఉంటుందనే ఉద్దేశంతో చేసి ఉండవచ్చును. అటువంటివి ఏవయినా ఉంటే సరిచేస్తాము. రత్నాకర రావుగారు వేసిన ప్రశ్నకు కూడా ఇదే మనవి చేస్తున్నాను. రాజ్యలక్ష్మిగారు అడిగారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని హోమ్స్‌ను ఎన్.జి.వోలు నిర్వహిస్తున్నారు, ఇన్‌మేట్స్‌కు ప్రభుత్వం ఏ రకంగా సహాయం అందిస్తున్నది అన్నారు. వారు అడిగిన ప్రశ్నకు రాష్ట్రవ్యాప్తంగా 108 గృహాలను ఎన్.జి.వోలు నిర్వహిస్తున్నారు, డేకేర్ సెంటర్స్ ఉన్నాయి, మొబైల్ మెడికల్ కేర్ సెంటర్స్ ఉన్నాయి. ఒక్కొక్క హోంలో 25 మంది ఇన్‌మేట్స్ ఉంటారని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ప్రభుత్వ సహాయం అంటే ప్రధానంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

ఎన్.జి.వొలకు 90 శాతం ఇస్తుంది. గౌరవ సభ్యులు లక్ష్మణ్‌గారు అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం ఏవయినా సౌకర్యాలు చేస్తుందా అని అడిగారు. పెన్షన్ల గురించి అడిగారు. పెన్షన్స్ విషయం నా శాఖకు సంబంధించినది కాదు రెవెన్యూ వారిది, మరొక రూపంలో వస్తే, వారికి సమాధానం వస్తుంది. రాములు గారు చెప్పారు, నియోజక వర్గ స్థాయిలో హోమ్స్ ఇవ్వాలని కోరారు. రాబోయే రోజులలో పరిశీలించడం జరుగుతుంది. ఒక్కొక్క హోమ్‌ను ప్రారంభించాలంటే, గవర్నమెంట్ తరఫున రు. 12 లక్షలు అవుతుంది. దానిని పరిశీలించి చర్య తీసుకుంటాము. కుతూహలమ్మగారు ప్రపంచ బ్యాంకు నుంచి కానీ ఎన్.ఆర్.ఐల నుండి కానీ నిధులు ఏమయినా వస్తున్నాయా అని అడిగారు. కోటి రూపాయలు వారి ప్రాంతంలో దుర్వినియోగం అయిందని చెప్పారు. అటువంటివి మా దృష్టికి తెస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ప్రపంచ బ్యాంకు కానీ, ఎన్.ఆర్.ఐల నుండి కానీ నిధులు రాలేదు.
ఉ. 8-50

MADAM SPEAKER: Question No. 182 (1383) is postponed at the request of the Member.

## గ్రంథాలయాల పనితీరు

ప్రశ్న నెం. 183 (1321)
సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి,ఎన్. రఘువీరా రెడ్డి,జి. వెంకట రెడ్డి. గౌరవనీయులైన పాఠశాల విద్య, గ్రంథాలయాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) రాష్ట్రంలోని 2512 ప్రభుత్వ గ్రంథాలయాలకు గాను కేవలం 1836 గ్ర ంథాలయాలు మాత్రమే పని చేస్తున్నాయన్న మాట వాస్తవమేనా?
బి) రాష్ట్రంలో మిగిలిన 676 గ్రంథాలయాలను మూసివేయుటకు గల కారణాలేమిటి?
సి) అవసరమైన నిధులను, మౌలిక సదుపాయాలను సమకూరుస్తూ ఆ గ్రంథాలయాలను పున: ప్రారంభించే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా?

**పాఠశాల విద్య, గ్రంథాలయాల శాఖా మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి)**

ఎ) బి) లేదండీ. ప్రభుత్వ రంగం క్రింద ఆరు ప్రాంతీయ గ్రంథాలయాలు, ఒక రాష్ట్ర కేంద్ర గ్రంథాంలయం వున్నాయి. వ్యాను పని చేయని కాంణంగా మూసి వేసిన ఏలూరులోని ప్రభుత్వ సంచార గ్రంథాలయం తప్ప ఈ గ్రంథాలయాలన్నీ పని చేస్తున్నాయి.
సి) లేదండీ.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు చాలా తెలివిగా తప్పించుకోవాలని అనుకుంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వ గ్రంథాలయాలు అంటే శాఖా గ్రంథాలయాలను కూడా మామూలుగా ప్రభుత్వం క్రింద పని చేసే గ్రంథాలయాలని పిలుస్తూ వుంటారు. ఒక వేళ వారు మంత్రిగా పని చేస్తున్నారు కాబట్టి టెక్నికల్ నేమ్ వారికి తెలిసి వుండవచ్చు. మాకు తెలియకపోయి వుండవచ్చు. మేము ఎప్పుడైతే ఆ సంఖ్య చెప్పినామో, అప్పుడే మంత్రిగారు జవాబుకు ప్రిపేరై రావలసి వుండినది. మంత్రులను వార్న్ చేయాలి. నిన్ననే సంపూర్ణ అక్షరాస్యత గురించి మాట్లాడుకున్నాము. దీనిలో భాగంగా గ్రంథాలయాలు మూసి వేయడం దానికి ఉపకరిస్తుందా? ఇప్పటికైనా మంత్రిగారు ఆ టెక్నికాలిటీస్ వదలాలి. రాష్ట్రంలో 2512 గ్రంథాలయాలు వున్న మాట వాస్తవమేనా? అడపా, దడపా నడుస్తున్న శాఖా గ్రంథాలయాల్లో కూ లైబ్రరియన్స్ వెళ్లడం లేదు. సగానికిపైన కేవలం అటెండర్లతోనే నడుస్తున్నవి. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? గత 5 సంవత్సరాలలో లేదా 6 సంవత్సరాలలో ఎన్ని శాఖా గ్రంథాలయాలు ఈ రాష్ట్రంలో ప్రారంభించారు? సంపూర్ణ అక్షరాస్యతద సాధించే దానిలో భాగంగా రాబోయే 4 సంవత్సరాలలో

క్రొత్తగా గ్రంథాలయాలు గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించడానికి ప్రభుత్వం దగ్గర ఏదైనా పథకం వున్నదా? అంతేకా ఇంటర్నెట్ సౌకర్యం కలుగజేస్తామని చెబుతున్నారు. అది ఎంతవరకు జరిగింది? ఎన్ని గ్రంథాలయాల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు? అంతేగాకుండా జిల్లా గ్రంథాలయాల్లో పుస్తకాలు కనిపిచడం లేదనేది వున్నది. అదెంతవరకు వాస్తవం? దీని మీద ఏమైనా ఎంక్వయిరీ వేసినారా? రిపోర్టు ఏమైనా వచ్చిందా? లేకపోతే వేయడానికి ఏమైనా ఆలోచన వున్నదా? 40 శాతం గ్రంథాలయాలకు అసలు బిల్డింగ్స్ లేవు. ఆని గురించి ప్రభుత్వ ఆలోచన ఏమిటి? ఇంతకు ముందు జిల్లా గ్రంథాలయ సంస్థలకు లోకల్ బాడీస్ ద్వారా ఎన్నికలు జరిగేవి. దాదాపు 10, 12 సంవత్సరాలుగా అవి జరగడం లేదు. దానికి ఎన్నికలు సమర్థవంతంగా జరపడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ఆలోచన వున్నదా?

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, ఏ ప్రశ్న అయితే దీనిలో పొందుపరచబడ్డదో ఆ ప్రశ్నకు సరైన సమధానం నేను చెప్పాను. ఒక వేళ టెక్నికాలిటీస్‌ను దాటి మిగతా విషయాలకు కూడా సమాచారం అందించాలని అంటే కూడా సమాచారం అందజేయడానికి నేను సిద్ధంగా వున్నాను. నేను చెప్పినది మాత్రం వాస్తవ విషయమే. సభకు ఎలాంటి అవాస్తవాలు చెప్పలేదు. రాష్ట్రంలో ప్రైవేట్ సెక్టార్‌లో కానీ , జిల్లా గ్రంథాలయ సంస్థల ఆధ్వర్యంలో కానీ వివిధ మేనేజ్‌మెంట్స్ క్రింద గవర్నమెంట్ సెక్టార్‌లో 8 , డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీలు 23, బ్రాంచ్ లైబ్రరీలు 1449, విలేజ్ లైబ్రరీలు 357, బుక్ డిపాజిట్ సెంటర్స్ 576, మొబైల్ లైబ్రరీలు 99, మొత్తం 2512 గ్రంథాలయాలు పని చేస్తున్నాయి. అయితే దీనిలో పని చేయనివి దాదాపు 676 వున్నట్లుగా చెప్పారు. ఎక్కువ శాతం ఇందులో ప్రస్తుతం పని చేయని బుక్ డిపాజిట్ సెంటర్స్, బ్రాంచ్ లైబ్రరీలకు , విలేజ్ లైబ్రరీలకు అటాచ్ అయి వుంటాయి. ఆ బ్రాంచ్ లైబ్రరీలు , విలేజ్ లైబ్రరీలు అందుబాటులో వున్న గ్రామాలలో 30 నుంచి 35 పుస్తకాలు ఒకరు తీసుకువెళ్లి ఆ గ్రామంలో డిస్ట్రిబ్యూట్ చేసి అందరు చదివిన తరువాత తిరిగి తీసుకువచ్చి రిటన్ చేసి మరల ఒక 30, 35 పుస్తకాలు తీసుకువెళ్లే అలవాటు వుంటుంది. దీనిని బుక్ డిపాజిట్ సెంటర్స్ అంటారు. ఆ రకంగా పని చేసే వారికి భృతి అనండి, హానరోరియం అనండి నెలకు రు. 30లు ఇస్తారు. అది వాళ్లకు ఉపయోగపడడం లేదనే ఉద్దేశ్యంతో చాలా మంది పని చేయడం మాని వేశారు. తద్వారా రాష్ట్రంలో 576 బుక్ డిపాజిట్ సెంటర్స్‌కుగాను 130 మాత్రమే పని చేస్తున్నాయి. 446 పని చేయడం లేదు. దానికి గాను మొన్ననే జిల్లా గ్రంథాలయ పరిషత్ వారి సమావేశంలో బుక్ డిపాజిట్ సెంటర్స్‌లో పని చేసే వారికి రు. 30 లకు బదులుగా రు. 150 లు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నారు. దానిని అమలు చేయడానికి, తద్వారా బుక్ డిపాజిట్ సెంటర్స్ పని చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా బ్రాంచ్ లైబ్రరీలు ప్రస్తుతం 27, విలేజ్ లైబ్రరీలు 116, మొబైల్ లైబ్రరీలు 71, మొత్తం 214 పని చేయడం లేదు. దీనికి కారణం చాలా మంది రిటైర్ అయి పోస్టులు ఖాళీగా వున్నాయి. ఆ ఖాళీలను భర్తీ చేయవలసిన అవసరం వన్నది. అందుకు ఇప్పుడు ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోడానికి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ముందుకు వచ్చింది. గ్రేడ్ త్రీ లైబ్రరియన్ పోస్టులు ఖాళీగా వున్న శాఖా గ్రంథాలయాలలో నెలకు రు. 1500 లు కన్సాలిడేటెడ్ పే మీద రిటైర్ అయిన లైబ్రరియన్స్ సర్వీసెస్‌ను ఉపయోగించుకోవాలని అనుకుంటున్నాము. అదే విధంగా విలేజ్ లైబ్రరీలలో, బ్రాంచ్ లైబ్రరీలలో నెలకు రు. 1000ల చొప్పున హానరోరియం ఇచ్చి రిటైర్ అయిన లైబ్రరియన్ సర్వీసెస్‌ను ఉపయోగించుకుని ఆ శాఖా గ్రంథాలయాలను తిరిగి ప్రారంభించే ఏర్పాట్లు చేస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the State Central Library is located in Afzalgunj in the City of Hyderabad. The facilities over there for the readers who are visiting that library are going down. It is a big library with many historical books. They are not being kept in proper condition and lot of malpractices and corrupt activities are going on there. Will the Hon'ble Minister be kind enough to inform the House what steps the Government is taking to protect the books of historical importance which are available in that library?

శ్రీ పి. విజయకుమార్‌రెడ్డి:- అధ్యక్షా, పంచాయతీలు, మున్సిపాలిటీపలు ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేసినప్పుడు లైబ్రరీ సెస్ అని వసూలు చేయబడుతున్నది. ఈ ఎమౌంట్ జిల్లా గ్రంథాలయ సంస్థ వారికి మున్సిపాలిటీ ద్వారా కానీ, పంచాయతీ

ద్వారా కానీ పంపించడం జరుగుతుంది. అది ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారు? కేవలం పుస్తకాలు ఇతర సౌకర్యాల కోసమా? లేదా నియోజక వర్గ స్థాయిలో కానీ, మున్సిపాలిటీ స్థాయిలో కానీ లైబ్రరీ బిల్డింగ్స్ కట్టడానికి ఏమైనా ఈ నిధులు కేటాయిస్తున్నారా? అదే విధంగా సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంలో సాధించాలంటే ప్రతి మరలంలో కూడా ఒక లైబ్రరీ ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది కాబట్టి ప్రభుత్వం దీని గురించి ఆలోచన చేసి దానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందా? ఈ రోజు అన్ని మండలాల్లో జన్మభూమి భవనాలు వున్నాయి. బిల్డింగ్ నిధులు రాకపోతే ఈ జన్మభూమి భవనాలు ఉపయోగించుకోవచ్చు. పుస్తకాలు ఇవన్నీ వస్తే లైబ్రరీలు లేని ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇది కొద్దిగా ఉపయోగపడుతుంది కాబట్టి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ 9.00

శ్రీ ఎం .ఎ. వేమాః ఈనాడు సమాజంలో ఇంటర్‌నెట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఉంటోంది. ప్రపంచ దేశాలలో జరిగే సంఘటనలు ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుంది. గ్రంధాలయాలలో జిల్లా స్థాయిలో కానీ డివిజన్ స్థాయిలో కానీ ఇంటర్‌నెట్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.ఆ ఆలోచన ఉందా?

శ్రీ ఎ. వివేకానంద రెడ్డిః మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. నెల్లూరు జిల్లాలో ప్రతిష్ఠాత్మక రావుబహద్దూర్ రేబాల పట్టాభిరామిరెడ్డిగారి గ్రంధాలయ సమస్యలను గురించి చెప్పాలి. నెల్లూరు లైబ్రరీకి సంబంధించి ప్రతి నెలా రు. 5,50,000 ఇవ్వాలి. పెన్షన్స్ క్రింద రు. 90 వేలు ఇవ్వాలి. రు. 66 వేలు కంటింజెన్సీ, ఇతర రెంట్స్‌కు అవుతుంది. ప్రభుత్వం నుండి శాలరీ క్రింద కేవలం రు. 3,54,000 వచ్చేది ఉంది. జిల్లాకు సంబంధించిన శాలరీ గ్రాంటు క్రింద, ఈ లైబ్రరీకి గాను రు. 50 లక్షల గ్రాంటు బాకీ ఉంది. అదే విధంగా పెన్షన్స్ క్రింద దాదాపు 20 లక్షలు బకాయి ఉంది. కానీ ఉద్యోగస్థులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో లైబ్రరీ అథారిటీస్ ఉన్నాయి. సెస్ ఎరియర్స్ చాలా ఎక్కువగా ఉంది. నెల్లూరు మునిసిపాలిటీ రు. 18 లక్షలు ఎరియర్స్ ఇవ్వాలి. గూడూరుకు సంబంధించి రు 10 లక్షలు మేజర్ పంచాయతీలు, మైనర్ పంచాయతీలు కలిపి రు. 32 లక్షలు సెస్ ఎరియర్స్ ఉన్నాయి. 54 బ్రాంచీలు గల నెల్లూరు లోకల్ లెబ్రరీ అథారిటీ – మూడు బ్రాంచీలు, రాపూరు, దొరవారిసత్రం, వింజమూరివారి సత్రం లలో పోస్టులు భర్తీ కానందున ఈ లైబ్రరీలు మూత పడినాయి. దాదాపు ఆరు లైబ్రరీలను అటెండర్స్ మేనేజ్ చేస్తున్నారు. టౌన్‌లో కూడా జస్టిసే అన్సారీ లైబ్రరీని ఒక అటెండర్ నడుపుతున్నారు. ఇక్కడ సుమారు 7 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సెకెండ్ గ్రేడ్, గ్రేడ్ 1, టైపిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంకా పి.ఆర్. సి రు. 9 లక్షలు నెల్లూరుకు బాకీ ఉంది. శాలరీ గ్రాంటు బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? పి.ఆర్.సి బకాయిలు ఎప్పుడు ఇస్తారు? పెన్షన్ బకాయిలు ఎప్పుడు ఇస్తారు? సెస్ ఎరియర్స్ ఎప్పుడు ఇస్తారు? వేకెంట్ పోస్టులను ఎప్పుడు ఫిలప్ చేస్తారు? నాన్ అఫిషియల్స్‌ను పెట్టి, త్రాగుబోతులను కాకుండా, ఇతర చెడు అలవాట్లు గలవారిని కాకుండా, సరైన వారికి ఇస్తారా?

శ్రీ సున్నం రాజయ్యః గ్రంధాలయాల లెక్కలు చెప్పారు. విగ్రహాలు లేని దేవాలయాల మాదిరిగా గ్రంధాలయాలు ఉంటున్నాయి. మండల కేంద్రాలలోగల గ్రంధాలయాలు మూతపడుతున్నాయి. నా నియోజక వర్గం చెర్ల మండలంలో 10,15 సంవత్సరాల నుంచీ గ్రంధాలయం శిధిలావస్థలో ఉంది. స్థానిక దాతలు కొంత డబ్బు సమకూర్చి, కొంత ప్రయత్నం చేశారు. కంప్లీట్ చెయ్యడానికి అవసరమయిన డబ్బు లేదు. భవనం కూలిపోయే పరిస్థితి ఉంది. పుస్తకాలు చెదలు పట్టిపోతున్నాయి. మండల హెడ్‌క్వార్టర్స్‌లో భవన నిర్మాణం చేపట్టే ప్రతిపాదన ఉందా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, నేను 5, 6 ప్రశ్నలు అడిగితే, మంత్రిగారు చాలా వాటికి అవాయిడ్ చేశారు. మళ్లీ అడుగుతున్నాను. చెప్పాలి. అవాయిడ్ చేసినవి అడుగుతాను. ఇప్పుడు క్లోజ్ అయిన గ్రంధాలయాలను ఎప్పటిలోగా రివైవ్ చేస్తారు? ఒక డెడ్‌లైన్ పెట్టాలి. కాంగ్రెస్ పార్టీ నుండి మా నిరశన తెలియచేస్తున్నాము. ఎందుకంటే, కన్‌సాలిడేటెడ్ పేతో రు.

1000, రు. 1500 చొప్పున ఇస్తూ, ఉద్యోగులను వేసుకుంటున్నారు. మంచిదే. అయితే రిటైర్ అయిన వారినే ఎందుకు వేసుకుంటున్నారు? ఎంతో మంది యూత్ ఉద్యోగాలు లేక తీవ్రవాదం వైపు పోతుంటే, ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా? ఇచ్చే వాటిని యూత్‌కు ఇవ్వండి. ఈ రకంగా నిర్ణయాన్ని మార్చుకోవలసిన అవసరం ఉంది. లేకపోతే చాలా బ్యాడ్ సిగ్నల్స్ సమాజంలోకి పంపినట్లు అవుతుంది. ఈ 5 సంవత్సరాలలో ఎన్ని ప్రారంభించారు అంటే జవాబు లేదు, రాబోయే 4 సంవత్సరాలలో ఎన్ని ప్రారంభిస్తారంటే జవాబు లేదు. సమాధాం చెప్పాలి. ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించాలి. చాలా బ్రహ్మాండంగా గొప్పలు చెప్పారు. చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరి: మేడమ్, గౌరవ సభ్యులు ఒవైసీగారు సిటీ సెంట్రల్ లైబ్రరీ, అఫ్జల్‌గంజ్‌లో ఉన్నది ప్రస్తుతం బాగా లేదు అన్నారు. ప్రస్తుతం ఆ సమాచారం మా వద్ద లేదు. శాఖకు ఆదేశాలు ఇచ్చి, సౌకర్యాలను ఏర్పాటు చేయిస్తాము. విజయ్‌కుమార్ రెడ్డిగారు చెప్పారు. సెస్‌ను కలెక్ట్ చేసిన తరువాత ఏ విధంగా ఉపయోగిస్తున్నారని అడిగారు. జనరల్‌గా బుక్స్ పర్చేస్ కోసం, పేపర్స్ పర్చేస్ కోసం, బిల్డింగ్స్ నిర్మాణానికి ఆ రకంగా ఉపయోగిస్తాము. వేమాగారు అడిగారు. రఘువీరారెడ్డిగారు కూడా అడిగారు. ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తారా అని అడిగారు. ఆల్‌రెడీ మొత్తం ఎస్టిమేట్స్ చేశాము. గవర్నమెంట్‌కు ప్రపోజల్ వచ్చింది. శాంక్షన్ తీసుకుని, త్వరలోనే అన్ని జిల్లా గ్రంధాలయాల శాఖలలో మాత్రమే – 23 డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీలలో మాత్రమే, అదే విధంగా 7 రీజనల్ లైబ్రరీస్‌కు టోటల్‌గా 30 లైబ్రరీలకు మాత్రమే ఇంటర్‌నెట్ సౌకర్యం ఇచ్చే ప్రతిపాదన చేస్తున్నాము. త్వరలోనే చేస్తాము. వివేకానంద రెడ్డిగారు అడిగారు. నెల్లూరు గ్రంధాలయం గురించి చాలా చెప్పారు. శాలరీ, పెన్షన్ రావడం లేదని చెప్పారు. గత సంవత్సరం శాలరీ, పెన్షన్ క్రింద దాదాపు రు. 10 కోట్లు రిలీజ్ చేశాము. ఇంకా కొంత చెయ్యాలి. రిలీజ్ చెయ్యడానికి బడ్జెటులో పెట్టాము. తప్పకుండా శాలరీ, పెన్షన్ గ్రాంటులు విడుదల చేస్తాము. వేకెన్సీలు ఉన్నాయని, దాని వల్ల గ్రంధాలయాలు సరిగ్గా పని చెయ్యడం లేదని అన్నారు. పోస్టుల భర్తీని రిటైర్ అయిన వారితో చెయ్యాలని అనుకున్నాము. అయితే రఘువీరా రెడ్డిగారు ఒక సూచన చేశారు. దానిని దృష్టిలో పెట్టుకుంటాము. నిర్ణయం తీసుకుంటాము. అన్‌ఎంప్లాయిడ్ యూత్‌ను పెట్టుకోమన్నారు. తప్పకుండా వారి సూచన పరిశీలిస్తాము. వివేకానందరెడ్డిగారు చెప్పారు. గ్రంధాలయ సంస్థలకు సెస్ బకాయిలు రాలేదన్నారు. సోదరులు నిన్నటి వరకూ మునిసిపల్ చైర్మన్‌గా ఉన్నారు. వారి మునిసిపాలిటీ నుంచే రు. 18 లక్షలు రావాలి. ఇప్పుడు వారు సభ్యులుగా వచ్చారు. కనుక మునిసిపాలిటీ చెల్లించలేదని అంటున్నారు. ఏది ఏమయినా ......

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి: రు. 18 లక్షలలో నేను ఉండగానే రు. 9 లక్షలు క్లియర్ చేశాను.

**ఉ.9.10**

ఈనాడు నెల్లూరు మున్సిపాల్టీకి వివిధ గ్రాంట్ల క్రింద ప్రభుత్వం నుండి 25 లక్షల రూపాయాలు రావలసి ఉంది. అది ఇచ్చేయమనండి, మేము ఇచ్చేస్తాం . ఒక డైరక్షన్ ఇవ్వండి. గ్రంథాలయాలకు అవసరమైన పేపర్ కూడ మేము సెస్‌ల నుండే కొనాలి. గతంలో సెంట్రల్ అథారిటీకి 25 వేల రూ.లు ఇచ్చే వాళ్లు . అలాగే చిన్న, చిన్న లైబ్రేరీలకు 8 వేల రూ.లు, పంచాయితీల్లో ఉండే గ్రంథాలయాలకు 4 వేల రూ.లు ఇచ్చేవారు. అటువంటిది ఇప్పుడు దానిని తగ్గించేశారు. సగానికి సగం తగ్గించారు. ఇప్పుడు సెంట్రల్ లైబ్రరీకి 15 వేల రూ లు మాత్రమే ఇస్తున్నారు. అంటే మీరు ఇచ్చేది కాదు, బడ్జెట్ అలోకేషన్ అది.

శ్రీ కడియం శీహరి: నేను గౌ.సభ్యులు వివేకానందరెడ్డిగారు చెప్పిన విషయాన్నే చెప్పాను . వేరే చెప్పలేదు. అతను చెప్పిన దాని కన్నా అదనంగా చెప్పితే ఎక్స్‌పంజ్ చేయండి, నాకేమి అభ్యంతరం లేదు...

మేడమ్ స్పీకర్ అదనంగా ఏమి చెప్పలేదలేండి.

శ్రీ కడియం శ్రీహరి : మున్సిపాల్టీల నుండి రావలసిన సెస్ గ్రంథాలయాలకు రావడం లేదు. దాని వల్ల గ్రంథాలయాలు పనిచేయడం లేదు. He came to my rescue. దానికి నేను వారిని అభినందిస్తున్నాను. అయితే నెల్లూరు మున్సిపాల్టీ నుండి 18 లక్షల రూ.లు డ్యూస్ ఉన్నాయి. గూడూరు మున్సిపాల్టీ వాళ్లు 16 లక్షల రూ.లు డ్యూస్ కట్టాలి. రాష్ట్ర వ్యాప్తంగా మాకు మున్సిపాల్టీల నుండి గాని గ్రామ పంచాయితీల నుండి కాని 360 కోట్ల రూ.లు రావాలి. స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, ఇప్పటి వరకు 9 నుండి 10 కోట్ల రూ. ల వరకు కలెక్టు చేయగలిగాం . ఇంకా ఈ స్పెషల్ డ్రైవ్‌ను కంటిన్యూ చేయాలనుకొంటున్నాం .

శ్రీ ఎ .వివేకానందరెడ్డి: గవర్నమెంట్ కూడ మున్సిపాల్టీలకు దాదాపు 220 కోట్ల రూ లు బాకీ ఉంది.

శ్రీ కడియం శ్రీహరి: దట్ ఈజ్.....

శ్రీ ఎ.వివేకానందరెడ్డి: నాన్‌అఫీషియల్ బాడీస్ గురించి చెప్పండి.

మేడమ్ స్పీకర్: అప్రాప్రియేషన్ బిల్లులో మాట్లాడండి.

శ్రీ కడియం శ్రీహరి: నేను ఒకటొకటి చెప్పుకొంటూ వస్తున్నాను. అదే విధంగా రాజయ్యగారు చర్ల లైబ్రరీ గురించి చెప్పారు. అదే విధంగా చాల గ్రంథాలయాల్లో బుక్స్ అవేలబుల్‌గా లేవని చెప్పారు. గత సంవత్సరం అంటే 1999-2000 సం .లో మొట్టమొదటిసారిగా బుక్స్ పర్చేజ్ మీద ఉన్న కంట్రోల్ ఎత్తి వేయడం జరిగింది . 2 కోట్ల రూ లు విలువైన పుస్తకాలను గత సంవత్సరం వివిధ జిల్లా గ్రంథాలయాలో కొనుగోలు చేశామని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. చర్ల గురించి వారు సెపరేట్‌గా చెప్పారు . నేను తప్పకుండా దానిని వెరిఫై చేయిస్తాను. రఘువీరారెడ్డిగారు కూడ అడిగారు--నిన్ననే మా హోంమినిస్టర్‌గారు చెప్పారు, రఘువీరారెడ్డికి చక్కటి వాయిస్ ఉంది, ఆయన సజెస్టివ్‌గా చెపుతారు, కాని హోంవర్క్ చేసుకొని రాడు అని. ఆయన ఏది మాట్లాడినా నిరశన వ్యక్తం చేస్తూ ఉంటారు. ఈ ప్రభుత్వం చేసే అన్ని కార్యక్రమాలపైన నిరశన వ్యక్తం చేస్తూ ఉంటారు. ఆఖరికి సంపూర్ణ అక్షరాస్యత పైన కూడ...

SRI N. RAGHUVEERA REDDY : Madam, it is highly objectionable. How can he say like that ? He has taken my name.

శ్రీ కడియం శ్రీహరి: ప్రాథమిక విద్యా వ్యాప్తి కి సంబంధించినంతవరకు , గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నది. గతంలో ప్రాథమిక విద్యను ఇగ్నోర్ చేయడం వల్ల ఈ రోజు ప్రాథమిక విద్య విషయంలో , అక్షరాస్యత విషయంలో మన రాష్ట్రం దేశవ్యాప్తంగా అథమ స్థానంలో ఉన్నాం . దానికి మనమందరం బాధ్యత వహించాలి. కాని గత నాలుగైదు సంవత్సరాలుగా దీని మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి, దాదాపు లక్షా అయిదు వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం . అంతే కాకుండా, 25 వేల పాఠశాల గదులు కట్టాం . మొన్నటికి మొన్న ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రాథమిక విద్యా వ్యాప్తి కోసం తీసుకొంటున్న చర్యల గురించి చెప్పారు....

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: లైబ్రరీలకు సంబంధించి సమాధానం చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరి: లైబ్రరీలకు సంబంధించిన విషయంలో మూసివేసిన లైబ్రరీలను పునఃప్రారంభించేందుకుగాను చర్యలు తీసుకొంటున్నాం . రిటైర్డు ఎంప్లాయిస్, నిరుద్యోగ యువకులు సర్వీసులను తీసుకొని, అతి త్వరలోనే ఈ లైబ్రరీలకు పనిచేసే విధంగా చర్యలు తీసుకొంటాం

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: మేడమ్, మంత్రిగారు చాల బాధ్యతారహితంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు. సంపూర్ణ అక్షరాస్యత మీద ఆ రోజున నాలుగు గంటలసేపు చర్చ జరిగితే, మేము పూర్తిగా సహకరించి, సలహాలు ఇచ్చాం . బాగా పని చేయాలని చెప్పాం . ఈనాడు 651 లైబ్రరీలను మూసివేశారు. మళ్లీ మీరు మాట్లాడుతున్నారు. వాటి గురించి చెప్పమంటే అది నిరశనా?

శ్రీ కడియం శ్రీహరి: గౌరవ సభ్యలు రఘువీరారెడ్డిగారు చెప్పిన దానిని రెక్టిఫై చేయాలనుకొంటున్నాను. 671 లైబ్రరీలు మూతపడ్డాయని చెప్పారు, అది వాస్తవం కాదు అని తమరి ద్వారా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. 214 లైబ్రరీలు మాత్రమే పనిచేయడం లేదు. వాటిని కూడ పని చేయించడానికి ప్రయత్నం చేస్తాం .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: గ్రామ పంచాయితీల నుండి లైబ్రరీ సెస్ కలెక్టు చేస్తున్నారు. మా దగర గడ్డిఅన్నారం గ్రామ పంచాయితీ నుండి 1979 నుండి ఇప్పటివరకు కనీసం కోటి రూపాయాలు లైబ్రరీ సెస్‌ను వసూలు చేశారు. కాని అక్కడ ఇంతవరకు ఒక్క లైబ్రరీని కూడ కట్టలేదు. ఇప్పటికైనా అక్కడ ఒక లైబ్రరీ అయిన కడతారా?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, సెస్ కలెక్షన్‌కు గవర్నమెంట్‌కు సంబంధం లేదు. కలెక్టు చేయబడిన సెస్ అంతా జిల్లా గ్రంథాలయ సంస్థలకు పోతుంది. ఆ నిధుల్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆయా జిల్లా గ్రంథాలయ సంస్థలే నిర్ణయించుకుంటాయి.వారి నిర్ణయాల్లో ప్రభుత్వం యొక్క ప్రమేయం ఏమి ఉండదని తమరి ద్వారా గౌ.సభ్యులకు మనవి చేసుకొంటున్నాను.

## నిజామాబాద్ జిల్లాలో కలప దొంగ రవాణా

ప్రశ్న నంబరు 184 (1285)

సర్వశ్రీ కొండబాల కోటేశ్వరరావు, జి.నగేష్, పల్లె రఘునాథరెడ్డి, ఎన్.స్వామిదాస్: గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) నిజామాబాదద్ జిల్లా వేల్పూర్‌లో అనేక చెట్లను అటవీశాఖ అధికార్లతో కుమ్మక్కయి రాత్రులందు నరికి, ఎద్దు బండ్లల్లో రవాణా చేస్తున్న విషయం నిజమేనా?

(బి) ప్రతి రోజూ 10 నుండి 15 బండ్లలోడ్‌ల కలప స్మగ్లింగ్ జరుగుతున్న విషయం, వాటిలో పెక్కు లోడ్‌లు భీంగల్ వైపుకు వెళ్లుతున్న విషయం కూ డా నిజమేనా?

(సి) అయితే, ఆ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**అడవులు,పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు):**

(ఎ) లేదండీ

(బి) లేదండీ

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె .కోటేశ్వరరావు: మేడమ్ స్పీకర్, మంత్రిగారు లేదండీ అని చెప్పారు. అయితే ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇప్పటివరకు స్మగ్లింగ్‌కు సంబంధించి ఎన్ని కేసులు బుక్ చేయడం జరిగింది? అట్లాగే ఎవరినైనా పీనలైజ్ చేశారా? ఎంత పెనాల్టీ వసూలు చేశారు? ఆ ప్రాంతంలో ఉన్నటువంటి వి.ఎస్.ఎస్.లు చేస్తున్న కార్యక్రమాలేమిటి? దయచేసి మంత్రిగారు వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు: నిజామాబాద్ జిల్లా వేంపూర్ మండలంలో అటవీ భూభాగం లేదు. ప్రక్కన ఉన్న రామన్నపేట్, జాగిరాల, బాల్కొండ ,కొప్పం ప్రాంతాల్లో అటవీ భూములున్నాయి. అది అంతా రిజర్వ్డు ఫారెస్టు. ఇక్కడ నాలుగు సా మిల్స్ ఉన్నాయి. ఇక్కడ కలపను పీసెస్ గా కట్ చేసే అవకాశం లేదు . అయితే గత సంవత్సరం ఆ జిల్లాలో జరుగుతున్నటువంటి దొంగ అటవీ రవాణాను అరికట్టడం కోసం డిపార్టుమెంట్ ద్వారా చర్యలు తీసుకోవడం జరిగింది. ఇప్పటివరకు 1245 కేసుల్ని ఆ జిల్లాలో బుక్ చేయడం జరిగింది. దీని ద్వారా 25 లక్షల 95 వేల రూ. ల వరకు సి--బుక్ ద్వారా కలెక్టు చేయడం జరిగింది. 14 లారీలను సీజ్ చేయడం జరిగింది అంతేకాకుండా డిపార్టుమెంట్ ద్వారా నే కాకుండా వన సంరక్షణ సమితుల ద్వారా ఈ స్మగ్లింగ్‌ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని 225 వి.ఎస్.ఎస్.ల సేవలు ఉపయోగించుకోవడం జరుగుతున్నది. వీరి ద్వారా 74,277 హెక్టార్లల్లో ప్లాంటేషన్ చేయడం జరుగుతున్నది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: మేడమ్ స్పీకర్, ఈ స్మగ్లింగ్ చేస్తున్న వారిపై పేట్ట కేసులు బేయిల్‌బుల్ కేసులుగా నమోదు చేస్తున్నారు.దాని వల్ల సులభంగా రెండు, మూడు గంటల్లోనే తప్పించుకొంటున్నారు. కాబట్టి స్మగ్లింగ్ కు పాల్పడే వ్యక్తులపై తీవ్రమైన చర్యలు తీసుకొనేందుకు గాని చట్టాన్ని సవరించే ఆలోచనను ప్రభుత్వం ఏమైన చేస్తున్నదా?రెండవది, స్మగ్లింగ్ ఆచూకీ తెలిపిన వారికి, పట్టించిన వారికి , ప్రజలకు గాని స్పెషల్ ఇన్సెంటివ్ ఇచ్చే ందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నదా?

డా.ఎం .వి.మైసూరారెడ్డి: మేడమ్ స్పీకర్, రెండు రోజుల క్రితమే కడప జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ ఉంటే, ఫారెస్టు రేంజర్స్ కాల్పులు కూడ చేశారు. ఇద్దరు చనిపోయారు.ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చి ఉంటుంది. కొంత మందిని అరెస్టు చేసినట్లుగా తెలిసింది. ఇందులో తెలుగుదేశం నాయకుల హస్తం ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. చనిపోయిన వారు కూడ తెలుగుదేశానికి చెందిన వారే అనే మాట కూడ వాస్తవమేనా? ఈ విషయంపై ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్నదా?

శ్రీ ఎన్.ఆంజనేయులు: అధ్యక్షా, నిజమాబాద్ జిల్లాలో కలప స్మగ్లింగ్ జరుగుతున్నదా అని అడిగితే మంత్రిగారు లేదు లేదు అన్నారు. ఆ తరువాత కొన్ని కేసులు బుక్ చేశామన్నారు. కలప స్మగ్లింగ్‌లో స్మగ్లర్స్‌తో సా మిల్ వాళ్లు, అటవీ శాఖ సిబ్బంది సహకరిస్తున్నారు. దయచేసి ఎ.సి. బి. ద్వారా కాని, విజిలెన్స్ ద్వారా కాని స్మగ్లింగ్‌కు సహకరించే అటవీ శాఖ సిబ్బందిపై దాడులు, విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేకమైన సెల్‌ను ఏర్పాటు చేస్తారా? అదే విధంగా సా మిల్స్ రాత్రి వేళల్లో పనిచేయవచ్చా? ఇప్పటి వరకు ఎన్ని సా మిల్స్ మీద రేయిడ్ చేశారు? అక్రమంగా కలపను కోత కోసే సా మిల్స్ యజమానులపై ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు? కొత్తగా సా మిల్స్ ఏర్పాటు చేసే విషయంలో ప్రభుత్వం ఏమైన అనుమతులిస్తున్నారా?

శ్రీ ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి: రాష్ట్రంలోనే అత్యధికంగా అడవులు గల జిల్లా ఆదిలాబాద్. అయితే అక్కడ రోజు రోజుకు అడవులు తరిగిపోతున్నాయి. నేషనల్ హైవే ద్వారా, గోదావరి నది ద్వారా కలపను స్మగ్లింగ్ చేస్తున్నారు . అధికారులు అక్కడ సక్రమంగా పట్టించుకో వడం లేదు. ఇప్పటికే ఎన్నో కలప లారీలు సీజ్ చేయబడి ఉన్నాయి. అడవులను రక్షించడానికి, స్మగ్లింగ్ చేసే వారిపైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనేందు కు ప్రభుత్వం ఏదైన ఆలోచిస్తున్నదా? కాగజ్‌నగర్ ఏరియాలో కలప మొత్తం స్మగ్లింగ్ జరుగుతున్నది. జిన్నారం నుండి కలప గోదావరి నది గుండా స్మగ్లింగ్ జరుగుతున్నది .దీనిపైన ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారో ప్రభుత్వం చెప్పవలసిందగా కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చంనాయుడు: అధ్యక్షా, సీజ్ చేయబడే కలపను ఏమి చేస్తుంటారు? సీజ్ చేయబడిన కలప చాలా వరకు వృథాగా పోతున్నది . దీనిని ఆక్షన్ వేయడం వల్ల ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చింది తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాల మంది అడిగారు. రాష్ట్రంలో అడవులను అభివృద్ధిపరిచేందుకుగాను డిపార్టుమెంట్‌తోపాటు, వి.ఎస్.ఎస్.లను, పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసి, తద్వారా ఫారెస్టు గ్రోత్ పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఫారెస్టులను కాపాడావలసిన అవసరం ఈ రోజు ఎంతైనా ఉంది . అచ్చంనాయుడుగారు సీజ్ చేసిన కలపను ఆక్షన్ వేయడం ద్వారా ఎంత ఆదాయం వచ్చింది అని అడిగారు. ఇప్పటివరకు 12 కోట్ల 40 లక్షల రూ .ల వరకు కలెక్టు చేయడం జరిగింది. మొత్తం 583 వెహికల్స్ ను సీజ్ చేయడం జరిగింది. కలప స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు గాను 18 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను, 2 విజిలెన్స్ పార్టీలను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా కలప స్మగ్లింగ్ విషయంలో ప్రభుత్వానికి సహకరించే వారికి పారితోషకం ఇవ్వడం కొరకు 12 లక్షల రూ.లతో ఒక సీక్రెట్ ఫండ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా వన సంరక్షణ సమితులు ఏవైన కలప స్మగ్లింగ్‌ను అరికట్టడంలో గాని, ఆచూకీ గాని తెలిపితే, సీజ్ చేయడం ద్వారా వచ్చే ఆదాయంలో 50 పర్సెంట్ వారికే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుబడిన వారిని కోర్టుకు తీసుకొనివెళ్లితె, రెండు, మూడు గంటల్లోనే బేయిల్ మీద బయటకు వస్తున్నారు. అంచేత యాక్ట్‌కు అమెండ్‌మెంట్ తీసుకొనివచ్చి , స్మగ్లింగ్ చేసే వ్యక్తులపై నాన్-బేయిల్‌బుల్ క్రింద కేసులు బుక్ చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. ఆల్‌రెడీ దాని కోసం ఒక కమిటీని అపాయింట్ చేయడం జరిగింది. మైసూరారెడ్డిగారు కడప జిల్లాలో జరిగిన సంఘటనలో ఇద్దరు మనుష్యులు చనిపోయారని చెప్పడం జరిగింది . గతంలో కూడ అక్కడ ఇటువంటి సంఘటనలు జరిగాయి. అయితే చనిపోయిన ఆ ఇద్దరు వ్యకుల్తు ఏ పార్టీకి చెందిన వారో నాకు తెలియదు . పూర్తి వివరాలు తెప్పించుకొని, మైసూరారెడ్డిగారికి అందచేయడం జరుగుతుంది.

**ఉ.9.20**

## 1998, ''ఎంసెట్''లో మొదటి ర్యాంకు పొందిన విద్యార్థి కనిపించకుండుట

ప్రశ్న నంబరు 185 (732-ఎ)

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్: గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) 1998, ఎంసెట్ ప్రథు ర్యాంకరు అయిన శ్రీ సంతోష్ మర్దా, 1999,జూన్ నుండి కనిపించకుండా పోయిన విషయం సూల్తాన్‌బజార్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్. 156/99 క్రింద ఒక కేసు బుక్ చేసిన విషయం వాస్తవమేనా?

(బి) అయితే, సదరు విద్యార్థిని కనుగొనేందుకు తీసుకున్న చర్యలేమిటి?

**హోంశాఖ మంత్రి (శ్రీ టిదేవేందర్ గౌడ్):**

(ఎ)అవునండీ

(బి) ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడమయింది. ఫోటోలు, ఇతర వివరాలను వార్తా పత్రికలు, టివీల ద్వారా విస్తృతంగా సర్క్యులేట్ చేయడమయింది. నగరంలోని ఇతర ప్రాంతాలలోని అన్ని పోలీసు స్టేషన్లను అప్రమత్తం చేయడమయింది. కనిపించకుండా పోయిన అబ్బాయి గురించి ఉపయోగకరమైన సమాచారాన్ని తెలియచేసిన వారికి రూ.2.00 లక్షల రివార్డును కూడ ప్రకటించడమయినది ఆయనను కనుగొనడానికి ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్: అధ్యక్షా, ఇంతకను ముందే సభలో చెప్పడం జరిగింది మంత్రిగారు తగిన చర్యలు తీసుకొంటామన్నారు. Mr. Santhosh Marda was a brilliant student. He had acquired First Rank in the Eamcet Examinations 1998. అధ్యక్షా, ఆ రోజున అబ్బాయికి గిడ్డీనెస్ వచ్చింది కాలేజ్ ప్రెమిసెస్‌లోనే . దాని తరువాత మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు మాయమయ్యాడు. ఇదే కాకుండా ఇంతకు ముందు కూడ సెకండ్ ఇయర్ ఇంటర్మీడియేట్ అబ్బాయి మిస్ అయ్యాడు. అతను ఐడియల్ జూనియర్ కాలేజ్, గడ్డి అన్నారంలోచదువుతుండేవాడు అతని పేరు Sri Pratap Narasa Raju, S/o. P. Ramachandra Raju, SBI Colony, Moosarambag, under Malakpet Police Station limits. ఆ కేసు ఇంకా పెండింగ్‌లో ఉంది. ఇంతవరకు ఏమి చేయలేదు. 12--8--98వ తేదీన ఆర్కిటక్ట్ ఇంజనీరు చదువుతున్న కళాధర్, రెసిడెంట్ ఆఫ్ సీతాఫల్‌మండి అనే అబ్బాయి మిస్ అయ్యాడు. అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీలో థర్డ్ ఇయర్ చదువుతున్న విద్యాసాగర్ అనేఎలక్ట్రానిక్ ఇంజనీరు విద్యార్థి మిస్ అయ్యాడు . యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌లో కేసు వాళ్ల తండ్రి ఫైల్ చేశారు . ఈ రకంగా కాలేజ్ స్టూడెంట్స్ మిస్ అవుతున్నారు . కఠినమైన చర్య తీసుకోకపోతే మంచిగా చదివే స్టూడెంట్స్ ఇలా మిస్అవుతుంటే, మంచి ర్యాంక్‌లు ఎలా వస్తాయి? వాళ్ల తల్లిదండ్రులంతా బాధపడుతున్నారు. మొత్తం హైదరాబాద్‌లో భయంగా ఉంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: గతంలో కూడ ఈ విధంగా మిస్ అయిన స్టూడెంట్స్‌కు సంబంధించిన విషయాలు మా దృష్టికి వచ్చాయి . ఎవరయితే మెరిట్‌లో ముందుకు పోతున్నారో, వెంజెన్స్‌తో గాని, ఫ్యామిలోల్లో మా కంటె ముందుకు పోతున్నాడు అనే శాడిస్టిక్ మెంటాల్టితో ఈ రకమైనవి జరుగుతున్నాయి . కాబట్టి వీటన్నింటిని అరికట్టేందుకు ప్రత్యేకంగా టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఆ టీమ్స్ ఎక్కడెక్కడకు వెళ్లాయి? ఏమైన క్లూ దొరికిందా? ఆ విషయం చెపితే, తరువాత ఫర్దర్‌గా క్వశ్చన్స్ వేస్తాం . ఈ కేసులన్నీ ర్యాగింగ్‌కు సంబంధించినవా, లేక ఇతరత్రా సంబంధించినవా వారు చెపితే, దానిని బట్టి మాట్లాడుతాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు రాథోడ్‌గారు చెప్పారు. ఈకేసులకు సంబంధించి విషయమే కాకుండా, ఇతర విషయాలు కూడ వారు చెప్పారు . వాటిలో ఒకటి, రెండింటికి సంబంధించిన వివరాలు మాత్రమే నా దగ్గర ఉన్నాయి. ఎంసెట్ ఫస్ట్ ర్యాంకర్ ఈ విధంగా మిస్ కావడం చాల దురదృష్టకరం . ఆ అబ్బాయి కాలేజ్‌కి వెళ్లిన నెక్స్ట్ డేనే తన ఆరోగ్యం బాగాలేదని చెప్పి ఇంటికి ఫోన్ చేసి నేను ఇంటికి వచ్చేస్తున్నాను అని చెప్పాడు. అయితే ఆ రోజంతా ఆ అబ్బాయి ఇంటికి రాలేదు . తెల్లారి అతని స్నేహితులు ఆ అబ్బాయి మిస్ అయినట్లుగా సుల్తాన్‌బజారు పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ ఇస్తే, కేసు రిజిస్టర్ చేసుకోవడం జరిగింది . వెంటనే అన్ని పోలీసు స్టేషన్స్‌ను అలర్ట్ చేశాం . ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, వార్తా పత్రికల ద్వారా ప్రకటనలు ఇప్పించాం . ఆ అబ్బాయి ఆచూకీ తెలిపిన వారికి 2 లక్షల రూ .లు బహుమతి కూడ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాని దురదృష్టం, ఇంతవరకు ట్రేస్ అవుట్ కాలేదు. ఈ విధంగా ఒక్క హైదరాబాద్ నగరలోనే మిస్సింగ్ కేసుల్ని

ఒకసారి చూసినట్లయితే, 1998 లో 702 మిస్సింగ్ కేసులు రిపోర్టుకాగా, అందులో 691 ట్రేస్ అవుట్ అయ్యాయి, 1999లో 760 కేసులు రిపోర్టు కాగా, అందులో 746 కేసులు ట్రేస్ అవుట్ అయ్యాయి . అదే విధంగా 2000 సం .లో ఇప్పటి వరకు 480 కేసులు నమోదు కాగా, అందులో 465 కేసులు ట్రేస్ అవుట్ అయ్యాయి అని మీకు తెలియచేసుకొంటున్నాను. కొన్ని కేసులు మాత్రం ఈ విధంగా ట్రేస్ అవుట్ కాలేకపోతున్నాయి. డిపార్టుమెంట్‌పరంగా అన్ని ఎఫెర్ట్స్ చేస్తున్నామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

ఉ.9.30

**MADAM SPEAKER:** Question No.654. Now, onwards I will allow only single supplelmentaries.

## హైదరాబాద్‌కు భూకంపహాని ప్రమాదం

**LAQ NO.186(654)**

**Sri P.Raghunatha Reddy, Sri S.Venkateswara Rao:** Will the Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that as per survey report of the Geophysicists and Officials, Hyderabad has been pin pointed as having high vulnerability to earthquakes along with some of its peripheral areas such as Rajendranagar, Moinabad, Patancheru etc. places; and

b) If so, the steps proposed to be taken by the Government to avert from any untoward incident?

MINISTER FOR REVENUE: (SRI P.ASHOK GAJAPATHI RAJU):

a) No sir.

b) Does not arise.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: మేడమ్ స్పీకర్, భూప్రకంపనాలు గుర్తించి, వాటి ప్రమాద స్థాయిని రికార్డు చేసే కేంద్రాలు రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయి? ప్రతి సంవత్సరం వర్షాం కాలం తరువాత జూబ్లీహిల్స్ ప్రాంతంలో చిన్న చిన్న

భూప్రకంపనాలు వస్తున్న మాట వాస్తవమేనా? 1969లో భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లోనూ, 1980లో గండిపేట వద్ద , 1983 జూన్ నెలలో మేడ్చేల్ వద్ద భూప్రకంపనాలు వచ్చిన మాట వాస్తవమేనా? వాటి ప్రమాద తీవ్రత ఎంత? ఎన్.జిఆర్ఐ వాళ్లు ఏమి చెపుతున్నారంటే, మనది దక్కను పీఠభూమి కాబట్టి ఎక్కువుగా భూప్రకంపనాలు వస్తాయని చెప్పిన మాట వాస్తవమేనా?

**SRI P.ASHOK GAJAPATHI RAJU:** India is divided into five seismic zones. We are in the low density area. అయితే కొంత రిస్క్ ఉంది. No body can predict an earthquake. Earlier, low density quakes took place in Bhadrachalam, Srikakulam, Secunderabad and Vizianagaram measuring a seismic phenomena between 5 to 5.7 on the richter scale. It is a fact that Medchal, Gandipet and Jubilee Hills have all suffered tremors in the past.

When this Government came in, we wanted to formulate a strategy for rescue and relief to face any unfortunate earthquakes. A draft earthquake manual has also been completed. And we had thought of putting this draft earthquake manual before the political parties in the near future. Once it is finalised we can bring it into operation. We want to develop a preparedness with regard to earthquakes in the State. We are taking up this matter very, very seriously despite the fact that our State is considered to be one of the lowest earthquakes effected State in the country.

**SRI ASADUDDIN OWAISI**: Madam, even Mr.Nagender wants to ask supplementaries.

The Director and Head of I.I.T., Professor Ramesh Singh had recently issued a detailed statement on 27th August stating that Hyderabad is prone to earthquakes because of the heavy rain fall. He has given a detailed statement, let the Hon'ble Minister reply to it.

**MADAM SPEAKER:** He will examine it.

**SRI P.ASHOK GAJAPATHI RAJU**: No body can predict earthquakes. I think any body in the world can do it.

**SRI D.NAGENDER:** This is very important, madam.

**SRI ASADUDDIN OWAISI:** To monitor the situation ….

## ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ పనితీరు

ప్రశ్న నంబరు 187 (1336)

శ్రీ మండలి బుద్దప్రసాద్,(అవనిగడ్డ): గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) రెండున్నర దశాబ్దాల క్రితమే ప్రభుత్వం బాలల కోసం ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమిని ఏర్పాటు చేసిన విషయం నిజమేనా?
(బి) అయితే , కార్యనిర్వాహక మండలి పనిచేస్తున్నదా?
(సి) లేనట్లయితే, అకాడమీ సమర్థవంతంగా పని చేసేందు కోసం కార్యనిర్వాహక కమిటీని ప్రభుత్వం తిరిగి ఏర్పాటు చేస్తుందా?

శ్రీ కడియం శ్రీహరి:

(ఎ) బాలల ప్రయోజనం కోసం ప్రభుత్వం 1976 సం లో ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమిని ఏర్పాటు చేసింది.
(బి) ప్రస్తుతానికి కార్యనిర్వాహక మండలి పనిచేయడం లేదు..
(సి) 1988 సం .లో ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీని జవహర్ బాలభవన్ డైరక్టరు యొక్క నేరు నియంత్రణ పర్యవేక్షణ క్రింద ఉంచడమయింది.

శ్రీ మండలి బుద్ధ ప్రసాద్: అధ్యక్షా, బాలల అకాడమీ యొక్క కార్యనిర్వాహక మండలి పనిచేయడలేదన్నారు మంత్రిగారు. ఈ అకాడమీ యొక్క కానిస్టిట్యూషన్ ప్రకారం దీనికి మంత్రిగారే ఛైర్మన్. అంటే మంత్రిగారు పనిచేయడం లేదా? 33 మంది సభ్యులతో జనరల్ కౌన్సిల్ ఒకటి ఏర్పాటు చేయాలి దానికి సంబంధిత మంత్రిగారు ఛైర్మన్‌గా ఉంటారు. గతంలో ఈ అకాడమీ ఉద్యమ స్ఫూర్తితో పనిచేసేది. బాలచంద్రిక అనే పత్రికను నడిపింది , పుస్తకాలు ప్రచురించింది. క్యాసెట్స్ తయారుచేసింది. అయితే కార్యనిర్వాహక మండలి లేకపోవడం వల్ల బాలల అకాడమీ సరిగ్గా పనిచేయడం లేదు. అందుకు నేను విచారిస్తున్నాను. ఎందుకంటే ప్రభుత్వం ప్రతిరోజు మహిళలకొరకు, పిల్లల కొరకు అనేక స్కీమ్స్ తసుకొనివచ్చామని చెపుతూ ఉంటారు. కాని ఈవేళ ఈ బాలల అకాడమీ కోసం ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అంచేత తమరి ద్వారా గౌ.మంత్రిగారిని కోరేది వెంటనే కార్యనిర్వాహక మండలి ఏర్పాటు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, 1976 లో బాలల అకాడమీని ఏర్పాటు చేయడం జరిగింది. జి.ఓ ఎం ఎస్ నంబరు 241 ప్రకారం 36 మంది సభ్యులతో కార్యనిర్వాహక మండలిని ఏర్పాటు చేసిన మాట వాస్తవమే. అయితే 1988లో లలిత కళా అకాడమీ, సాహిత్య అకాడమీ, నాటక అకాడమీ, సంగీత అకాడమీలను అన్నింటిని రద్దు చేయడం జరిగింది. వీటన్నింటిని తెలుగు విజ్ఞాన పీఠం క్రింద తీసుకొని వచ్చి ఏర్పాటు చేయడం జరిగింది. దాని తరువాత దీనికి తెలుగు విశ్వవిద్యాలయం అని నామకరణం చేయడం జరిగింది. అయితే ఈ బాలల అకాడమీని మాత్రం జవహర్ బాల్ భవన్ ఆధ్వర్యంలో నడిపించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా బాలల అకాడమీని జవహర్ బాలభవన్ లో మర్జ్ చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంది. ప్రస్తుతం బాలల అకాడమీ జవహర్ బాల భవన్ ఆధ్వర్యంలో సక్రమంగానే పనిచేస్తున్నది. అందుకనే దీనికి ప్రత్యేక కార్యనిర్వాహక మండలి ఏర్పాటు చేయడం లేదు. దీనిని జవహర్ బాల్ భవన్ లో మర్జ్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

## నియోజకవర్గం ప్రాతిపదికగా మండలాలను పునరుద్ధరించుట

**LAQ NO.188 (930)**

**Sri Gadde Babu Rao:** Will the Minister for Revenue be pleased to state:

a) Whether there is any proposal to revive the Mandals on the basis of constituency; and

b) If so, the time by which they will be revived?

MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPATHI RAJU)

a) No, sir.

b) Does not arise.

ఉ.9.40

శ్రీ గద్దె బాబూరావు ః- అధ్యక్షా, రెండు ప్రశ్నలు వేశాను. రెండిటికీ తావు లేదన్నారు. అది నా అదృష్టం. ఇది చాలా మంది నియోజకవర్గాలకు ఇబ్బంది కలిగించేది. ఒక్కొక్క నియోజకవర్గంలో మూడేసి మండలాలున్నాయి. ఎలాంటి ఇబ్బంది అంటే, నియోజకవర్గం వారివి ఏ మండలంలో ఉంటే ఆ గ్రామాలకు పరిమితమై అభివృద్ధి చేసుకుంటూ మిగిలిన గ్రామాలు వేరే నియోజకవర్గంలో ఉంటే వాటిని చిన్న చూపు చూస్తున్నారు. ఉదాహరణకు పొందూరు మండలం ఉంది. ఇందులో 3 నియోజకవర్గాలున్నాయి. మీకు తెలుసు, ఎచ్చెర్ల, చీపురుపల్లి, పాలకొండ నియోజకవర్గాలిందులో ఉన్నాయి. మండలాలను నియోజకవర్గాలకు పరిమితం చేస్తే అభివృద్ధి చేసుకోడానికి శాసనసభ్యుడికి పూర్తిగా ఇంట్రెస్టు ఉంటుంది. కాబట్టి మండలాలను నియోజకవర్గాలకు పరిమితం చేస్తారా? వాటిని పునరుద్ధరించి కోటెర్మినేట్ చేసే అవకాశాం ఉందా? చేస్తే ఎప్పటిలోగా చేస్తారు? అభివృద్ధి పథంలో వెళ్లడానికి ఇది చాలా అవసరం . చాలా ఇబ్బంది పరిస్థితులున్నాయి. నియోజకవర్గంలోకి ఎవరు రావాలన్నా వారు మండల హెడ్‌క్వార్టర్సుకు రావాలి.

శ్రీ పి. అశోకగజపతిరాజు ః- అధ్యక్షా, administrative convenience is one angle and constituencies is another angle. రాష్ట్రంలో 1106 మండలాలున్నాయి. మనకు 294 నియోజకవర్గాలున్నాయి. So the whole thing will start becoming incongruous. But we have to keep in mind as to how best we can take the administration as closer to the people as possible. We are working on these things. At any rate, no reorganization can be effected because the work of census is in progress till March, 2001. No reorganization of any administration level is possible. But any suggestions in strengthening of administration and taking it closer to the people are always welcome.

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః- అధ్యక్షా, ఇది 294 నియోజకవర్గాలకు సంబంధించిన సమస్య. ప్రతి నియోజకవర్గంలోని గ్రామాలూ అటూ ఇటూ కావడంతో ఇబ్బందులున్నాయి. సవతి తల్లి ప్రేమలున్నాయి అభివృద్ధి చేయడంలో. సెన్సెస్ అయిన తర్వాత అయినా మంత్రి గారు దీన్ని గురించి ఆలోచిస్తారా?

శ్రీ పి. అశోకగజపతిరాజు ః- మండలాలను తీసుకు వచ్చి నియోజకవర్గంలో కుదించలేము. The Mandals have been formed under Acts of this House. There is a statutory backing to it. The Panchayat Raj and Revenue have been coterminus as far as Mandal levels are concerned. Just like a district they are coterminus upto that level. There are lots of problems. The whole purpose of exercise is to take the administration closer to the people and to be of use to the people. We will try and work in that direction. Any suggestions in that direction are welcome.

## వర్షాభావ పీడిత ప్రాంతాలలో విద్యార్థులకు ఫీజురాయితీలు

ప్రశ్న నెం . 189(369)

సర్వశ్రీ నోముల నరసింహయ్య, ఎస్. రాజయ్య: గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. అనావృష్టికి గురైన ప్రాంతాలలోని విద్యార్థులకు మంజూరు చేసిన రుసుము రాయితీని అమలు పరచిన మాట వాస్తవమేనా?

బి. అనావృష్టికి గురైన కొన్ని ప్రాంతాలలోని విద్యార్థుల నుంచి రుసుము వసూలు చేసిన మాట కూడా వాస్తవమేనా?

సి. అయితే వసూలు చేసిన రుసుములను వాపసు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

**శ్రీ కడియం శ్రీహరి :-**

ఎ. ఇంకా అమలు పరచలేదు.

బి. అవునండీ.

సి. అవునండీ.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, ఇక్కడ విచారించవలసిన విషయం ఏమిటంటే 1100 మండలాలలో 800 మండలాలను కరువు మండలాలుగా ఉంటే, కరువు మండలాల్లో ఫీజులు మాఫీ చేయాలని ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేయగానే మొట్టమొదట సంతకం చేసిన ఫైలు ఇదే. మళ్లీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ వారిని ఇంత గొప్పగా పనిచేస్తూ ఉంటే ప్రచారం చేయలేదని అన్నారు. అణగారిన విద్యార్థులను ఎంత ప్రేమగా చూస్తున్నారో తెలుస్తోంది. ' తిను, తాగు, మెతుకు మాత్రం ముట్టకు ' అన్నట్టుంది. ప్రభుత్వ విధానంలో ఉంది. నిన్న నాలుగు గంటలసేపు చెప్పారు. విద్యార్థులకు సంబంధించి అనేక రకాలుగా చెబుతూ అమలు చేయడం లేదు. ముఖ్యమంత్రి గారు సంతకం చేసింది, దీనికి ఎంతకాలం పడుతుంది అమలు చేయడానికి. ఈ ఫీజులు ఇవ్వనీయకుండా చేసి కాలేజీ విద్యార్థులకు దూరమయ్యారు. ఇది ఎప్పటిలోగా ఇస్తారు? మీరు చెప్పిందే చెయ్యరా?

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, ఆలస్యం అయింది. డిమాండ్సు అప్రూవ్ కాగానే రీఇంబర్సుమెంటు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారు, ముఖ్యమంత్రి గారూ 4 - 5 గంటలసేపు విద్య గురించి బాగా చేస్తామని చెప్పి, ఇప్పుడింత దయనీయమైన స్థితిలో ఉన్న తీరుకు నిరశన తెలియజేస్తూ వాకవుట్ చేస్తున్నాము.

(శ్రీ నోముల నరసింహయ్య, శ్రీ ఎస్. రాజయ్య సభ నుండివాకవుట్ చేశారు.)

## రైతుల నుండి ధాన్యాన్ని సేకరించుట

ప్రశ్న నెం 190(1302)

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు, (ముదినేపల్లి), శ్రీ పాల్వాయి గోవర్ధనరెడ్డి(మునుగోడు), గౌరవనీయులైన ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. 2000-2001 సంవత్సరంలో రైతుల నుండి ధాన్యం సేకరించడంలో ప్రభుత్వ విధానం ఏమిటి?

బి. ప్రస్తుతం ఉన్న రెండు గ్రేడుల నుండి ధాన్యం గ్రేడులను మార్చడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా?

సి. అయితే, దాని వివరాలేమిటి?

**ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి (డా.ఎన్. జనార్దనరెడ్డి) :-**

ఎ. ధాన్యం పై చట్టబద్ధమైన లెవీ ఏదీ లేదు. ధాన్యం కోసం రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కంటే తక్కువ ధరలను మిల్లర్లు, వర్తకులు ఇవ్వజూపినపుడు, రైతులు మామూలుగా కనీస మద్దతు ధరకు ధరల మద్దతు కార్యకలాపాల క్రింద భారత ఆహార సంస్థకు ధాన్యాన్ని అందజేస్తారు.

బి. లేదండి.

సి. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు :- మేడమ్ స్పీకర్, ప్రత్యేకంగా కృష్ణా, నల్గొండ, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఖరీఫ్‌లో 2067, 2077, స్వర్ణ, 1001 ధాన్యం రకాలు పండుతాయి. రబీలో 1001, 1015 రెండు రకాలు పండుతాయి. గత సంవత్సరం వరకూ ఈ 4 వెరైటీస్‌ను ఫైన్ వెరైటీస్‌గా తీసుకున్నారు. గ్రేడ్ 'ఏ' గా తీసుకున్నారు. ఈ సంవత్సరం 1001ని కామన్ వెరైటీగా రబీ నుంచి తీసుకుంటున్నారు. దీని వల్ల రైతులకు క్వింటాలుకు రూ.50 వరకూ దాని రేటు మీద తేడా వస్తోంది. మంత్రి గారు చెబుతూ అటువంటి విధానం లేదన్నారు. రైతులు ఇబ్బంది వచ్చినపుడే ఎఫ్‌సిఐని కలుస్తారు. ఎల్‌బి రేషియో అని చెప్పి తీసుకోవడం ద్వారా ఎఫ్‌సిఐ కి సరిపోతోంది. బియ్యం మిల్లర్సు తీసుకున్నపుడు ఈ ఎల్‌బి రేషియో చాలడం లేదని చెబుతున్నారని మిల్లర్లు చెబుతున్నారు. ఈ రకంగా రైతులు క్వింటాలుకు రూ.50 చొప్పున ఎక్కువ భరిస్తున్నారు. మొత్తం అన్నింటికీ గ్రేడ్సు ఒకటిగా చేయడానికి అవకాశం ఉందా?

రెండవది, బ్రోకెన్స్‌కు ఎఫ్‌సిఐ వారు 16శాతం నుంచి 14 శాతం వరకూ తగ్గిస్తున్నామని న్యూస్‌పేపర్సులో వేశారు. అలాగే డ్యామేజి, డిస్‌కలర్‌కు తగ్గిస్తామని చెబుతున్నారు. న్యూస్‌పేపర్సు ఘోషిస్తున్నాయి ఈ సంవత్సరం ఎంతవరకూ తీసుకుంటుందని. గోడౌన్సు నుంచి కొంతమంది రైతులు ఇప్పటికే తెచ్చుకున్న ధాన్యానికి రేటు పూర్తిగా పడిపోయింది. ఇది తెలిసి తీసుకునే పరిస్థితిలో లేరు. ఈ రకంగా గ్రేడ్ పెంచవలసిన ఆవశ్యకత ఏమిటి? తర్వాత, నాకు తెలిసినంత వరకూ, మంత్రి గారు

చెప్పడం లేదు గానీ, గవర్నమెంటుకు గ్రేడు తగ్గించడం వల్ల రూ.181కోట్లు ఆదా అవుతుంది. దీని వల్ల వారికి లాభం కలుగుతుంది గానీ రైతు రూ.200 చొప్పున నష్టపోతున్నాడు. దీనిని కామన్‌గా ఒకే వెరైటీగా చేసి, ఏదీ తక్కువ కాకుండా గ్రేడ్ 'ఏ' గా మార్చి చేయడానికి మంత్రి గారు చర్య తీసుకోవాలి.

డా. ఎన్. జనార్దనరెడ్డి :- అధ్యక్షా, రెండు వెరైటీల బియ్యం గురించి చెబుతున్నారు. వారు ధాన్యం గురించి ప్రశ్న వేశారు. బియ్యం గ్రేడ్ 'ఏ' మరియు కామన్ వెరైటీ అని రెండు వెరైటీలు. Length by width ప్రకారం 2.5 గ్రేడ్ 'ఏ', 2.5 కంటే తక్కువ ఉంటే కామన్ వెరైటీ గా గ్రేడ్ చేయడం జరుగుతుంది. అదే విధంగా స్పెసిఫికేషన్సులో ప్యాడీలో అయితే ముఖ్యంగా ఇప్పుడు మనం ఫారెన్ మేటర్ ఇనార్గానిక్ 1 శాతం. అదే విధంగా డ్యామేజి, డిస్‌కలర్స్ 3 శాతం, ఇమ్మెచ్యూర్డు 3 శాతం, ఎడ్‌మిక్స్చేర్డ్, లోయర్ వెరైటీస్ 10 శాతం, మాయిశ్చర్ 18 శాతం దానికి ఉంటుంది.

ఉ 9 .50

అదేవిధంగా మాయిస్చరైజ్డు రైస్‌కు 14 శాతం కంటే తక్కువ ఉండాల్సిందిగా స్పెసిఫికేషన్స్ ఉన్నాయి . దాని ప్రకారమే తీసుకోవడం జరుగుతోంది . దీనిని ఏ వైరయిటీ అని కాకుండా గ్రేడ్ ఎ అండ్ కామన్ వెరయిటీ , గ్రేడ్ ఎ రైస్‌గా ట్రీట్ చేయడం జరుగుతుంది . గత సంవత్సరం కంటే ధాన్యం ఎక్కువ పండినందున గత సంవత్సరం 38 లక్షలు ఉన్న లెవీని 55 లక్షలకు పెంచడం జరిగింది . ఈ సంవత్సరం తిరిగి 55 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించాలని ఎఫ్‌సి ఐ వారిని కోరడం జరిగింది ఈనాడు రాష్ట్రంలో ధాన్యంధరలు తక్కువగా వునమాట వాస్తవమే . దీనిపై జాయింటు కలక్టర్లతో నిన్ననే వీడియో కాన్ఫరెన్స్ పెట్టి మద్దతుధరకు తక్కువ ఇవ్వడానికి లేకుండా వర్తకులకు, మిల్లర్లకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా .. According to the clause 4(a) of the A.P Rice Procurement Levy Order, 1984 and clause 14 of the A.P.Scheduled Commodities Dealers' Licensing and Distribution Order, Rice Millers and Dealers should not purchase paddy at a price lower than the notified price ie., the minimum support price, and if they do so, they are liable for action under the EC Act, 1955 ie., seizure of stocks and arrest. దాని గురించి ప్రభుత్వం కనీస మద్దతుధర వచ్చేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగింది . దీని విషయంలో ముఖ్యమంత్రిగారు కేంద్ర ఆహార శాఖమంత్రిగారితో మాట్లాడడం జరిగింది ఉత్తరం రాయడం కూడా జరిగింది . రైతులకు మైజ్, ప్యాడీలకు సరైన మద్దతుధర ఇచ్చేందుకు ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను .

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు : మేడమ్, 20-67, 20-71, 1001 స్వర్ణ వైరయిటీలు గ్రేడ్ ఎ లో లేదు . కామన్ వెరయిటీ అంటున్నారు . గత సంవత్సరం గ్రేడ్ ఎగా తీసుకొని ఈ సంవత్సరం కామన్ వెరయిటీగా మార్చడానికి ఎల్‌బి వెరయిటీ రేషియో మారిందా ? సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

**డా ఎస్ జనార్ధన రెడ్డి** : అధ్యక్షా, ఈ గ్రేడ్లు మార్చడం జరగలేదు . ఈనాడు లెంగ్త్ బై విడ్త్ రేషియోలో 2 .5 దానిపైన ఉంటే గ్రేడ్ ఎ, 2 . 5 కంటే తక్కువ ఉన్నప్పుడు కామన్ వెరయిటీ గా తీసుకుంటున్నాము .

శ్రీ పిన్నమనేని **వెంకటేశ్వర రావు** : గత సంవత్సరం 1001 ధాన్యాన్ని ఖరీఫ్‌లో గ్రేడ్ ఎ గా తీసుకొని, రబీలో కామన్ వెరయిటీగా తీసుకున్నాము . గత రెండున్నర సంవత్సరాలుగా ఒకే పద్ధతిలో తీసుకుంటున్న పరిస్థితిలో ఇప్పుడు ఎల్‌బి రేషియో ఏమయినా మార్చారా అని అడుగుతున్నాను .

**డా . ఎస్.. జనార్ధన రెడ్డి** : గత సంవత్సరం దీనిని కామన్ వెరయిటీక్రింద మార్చినప్పుడు కేంద్రప్రభుత్వంతో సంప్రదించినపుడు గ్రేడ్ ఎ క్రింద తీసుకోవాలని చెప్పడం జరిగింది . గత సంవత్సరం సెంట్రల్ గవర్నమెంట్ వారి

ఆదేశాల మేరకు దీనిని గ్రేడ్ ఎ క్రిద ట్రీట్ చేయడం జరిగింది కనీసం గతంలో రు 490 కామన్ మద్దతుధర వుండగా దీనిని రు 510 నుండి 540 వరకు పెంచడం జరిగందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

## కొల్లేరులో కాంటూరులకు దిగువనగల ప్రాంతాన్ని వన్యరక్షణ ప్రాంతంగా మార్చుట

ప్రశ్న నెం .4(764-Q)

సర్వశ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి, డా.అర్ రవీంద్రనాథ రెడ్డి, (అలంపూర్): గారవనీయులైన అడవులు పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

ఎ) కొల్లేరులో కాంటూర్లకు దిగువనున్న ప్రాంతాని అభయారణ్యంగా మార్చడంలో ప్రభుత్వ ఉత్తర్వును అమలుపర్చడం లేదన్న విషయం వాస్తవమేనా ?

బి) అటవీ శాఖ, రెవిన్యూ శాఖ ఉద్యోగులు కుమ్ముక్కై సదరు ప్రాంతంలో భూమిశిస్తును వసూలుచేసి, ఆ నిధులను కాజేయడం మూలంగా రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లుతున్న విషయం కూడా వాస్తవమేనా ?

సి) అయితే, ఇందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి ?

**శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు**

ఎ లేదండీ

బి లేదండీ

సి ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ పిన్నమనేని **వెంకటేశ్వర రావు** : అధ్యక్షా, ప్రభుత్వం గత సంవత్సరం కొల్లేరు ప్రాంతానికి సంబంధించి 5వ కాంటూరు వరకు ఉన్న ఆక్రమణలను తొలగిస్తామని ప్రకటించడం జరిగింది . కానీ తొలగించలేదు . ప్రభుత్వం కొల్లేరు ప్రాంతంలోని వరద చెరువుల వద్ద ఉన్న ఆక్రమణలను తొలగిస్తామని చెప్పి సర్వే నెంబర్లతో సహా తీసుకొని ఆ కార్యక్రమాన్ని చేపట్టలేదు . మరల దానిని నిలుపుదల చేయడం జరిగిందా ? కోర్టు ఆదేశాల ప్రకారం వీటిని తొలగించేదానికి చర్యలు తీసుకుంటారా ?

**శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు :** అధ్యక్షా, హైకోర్టు మరియు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 26 (ఎ) వైల్డ్‌లైఫ్ యాక్ట్ 98 ప్రకారం కొల్లేరు సరస్సులో 30,855 ఎకరాలను వైల్డ్ లైఫ్ శాంక్చరీ నిర్మించేందుకు గాను ప్రకటించడం జరిగింది దీని అభివృద్ధి కొం రు 53 కోట్ల తో యాక్షనప్లాన్ తయారుచేయడం జరిగింది యాక్షన్ ప్లాన్ అప్రూవల్ కోసం భారతప్రభుత్వానికి పంపడం జరిగింది ఇప్పటివరకు 9వ పంచవర్ష ప్రణాళిక ద్వారా రు. 32.70 లక్షలు రీచ్ చేయడం జరిగింది . దీనికి బౌండరీస్ ఐడెంటిఫై చేయడం కోసం పనిప్రారంభించాము . ఇప్పటివరకు 6 మండలాలలో పని పూర్తయింది . 8 మండలాలలో పూర్తి చేయవలసి ఉంది . ఇది కాకుండా శాంక్చరీకి పట్టాభూములు సుమారు 17,550 ఎకరాలు ఉన్నాయి . ఆ భూములు క్యాన్సిల్ చేసి రైతాంగానికి వేరే చోట ల్యాండ్ చూపించాలి . టూ ప్రభుత్వం కాంపెన్సేషన్ ఇవ్వాలంటే రు 200 కోట్లు ప్రభుత్వం బడ్జెట్‌లో చేపట్టాల్సిన అవసరం ఉంది . ముందుగా

బౌండరీస్ ఫిక్స్‌చేసి శాంక్చరీ డెవలప్ చేయడం కోసం ప్రభుత్వం యాక్షన్‌ప్లాన్ తయారుచేసిందని గౌరవసభ్యులకు తెలియజేసున్నాను .

శ్రీ పిన్నమనేని **వెంకటేశ్వర రావు** : కాంటూరు 5 లోపల కొల్లేరులో వున్న చెరువులను తొలగిస్తారా లేదా ? ఆక్రమణలను తొలగిస్తారా లేదా ?
ఉ.10.00

**శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :** అధ్యక్షా, నేను ముందుగానే చెప్పడం జరిగింది. అక్కడ ఇంతకు ముందు ప్రభుత్వం పట్టాలాండ్స్‌ను కొంతమందికి ఇవ్వడం జరిగింది. 17,550 ఎకరాలకు పట్టాలు ఇవ్వడం జరిగింది. అక్కడ వున్న రైతులను ప్రక్కకు మార్చాలంటే వారికి గవర్నమెంటు ల్యాండ్ అయినా ఇవ్వాలి, లేకపోతే కంపెన్సేషన్ అయినా ఇవ్వాలి. కంపెన్సేషన్ ఇవ్వాలంటే, రు.200.00 కోట్లు ఇవ్వాలి కాబట్టి, ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపు చేయలేము కాబట్టి త్వరలోనే వారిని వేరే చోటకు మార్చడానికి కాని లేక కంపెన్సేషన్ ఇచ్చేందుకు కాని ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేస్తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## సంతాప ప్రతిపాదన
## మాజీ శాసన సభ్యుని మృతిపట్ల

మేడమ్ స్పీకర్: ''ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ ఎల్.లక్ష్మణదాసుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. ''

శ్రీ ఎల్.లక్ష్మణదాసుగారు 1952-57, 1957-62, 1962-67 సంవత్సరాలలో శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజక వర్గమునకు మరియు 1972-78 సంవత్సరాలలో పొందూరు నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ మరియు కార్మిక శాఖల మంత్రిగా మరియు వివిధ శాసన సభా కమిటీలలో సభ్యునిగా పని చేసారు. వీరు దివంగత రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి గారి దగ్గర అత్యంత సన్నిహితులుగా వుండేవారు. వీరి వయస్సు 82 సంవత్సరాలు.

వీరు 2,000, సెప్టెంబరు 13 వ తేదీన మరణించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాలపాటు మౌనం పాటించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

*(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)*

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All the papers are deemed to have been laid.

1. A copy in each of the Annual Reports of Andhra Pradesh Beverages Corporation Limited for the years 1994-95 and 1995-96 (Eighth & Nineth) , in compliance with Section 619 (4) of the Companies Act, 1956 along with reasons for delay.

2. A copy of Audit Certificate and Annual Accounts of AP Khadi & Village Industries Board, Khadi and Crafts, Khadi Gramodyoga Mahavidyalaya for the year 1992-93, as required under Section 22(2) of A.P.Khadi and Village Industries Board ACt, 1958.

3. A copy of 40th Administration Report of Andhra Pradesh State Electricity Board for the year 1998-99 (upto 31-1-1999), as required under Section 75(1) of the Electricity (Supply) Act, 1948.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2000, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (సవరణ) బిల్లు

SRI P. ASHOK GAJAPATHI RAJU (DEPUTISING THE CHIEF MINISTER): Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa Lokayukta (Amendment) Bill, 2000."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa Lokayukta (Amendment) Bill, 2000."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 2. 2000, ఆంధ్రప్రదేశ్ వేతనాలు మరియు పింఛనుల చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

SRI P. ASHOK GAJAPATHI RAJU (DEPUTISING THE CHIEF MINISTER): Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pesnion and Removal of Disqualifications (Amendment) Bill, 2000."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pesnion and Removal of Disqualifications (Amendment) Bill, 2000."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 2000-2001 సం . నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| 24. | అభ్యర్థన నెం . | II | గవర్నరు మరియు మంత్రి మండలి |
| 25. | అభ్యర్థన నెం . | IV | ఎన్నికలు |
| 26. | అభ్యర్థన నెం . | XI | సచివాలయం మరియు విధ పరిపాలన సర్వీసుల |
| 27. | అభ్యర్థన నెం . | I | రాష్ట్ర శాసనమండలి |
| 28. | అభ్యర్థన నెం . | XXII | సమాచారం మరియు ప్రచారం |
| 29. | అభ్యర్థన నెం . | XLVII | పర్యటన |

SRI P. ASHOK GAJAPATHI RAJU (Deputising the Chief Minister) : Madam, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.7,48,51,000/- under Demand No.II - Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.5,89,88,000/- under Demand No.IV - Elections."

"That the Government be granted a sum not exceeding Rs.316,18,57,000/- under Demand No.XI - Secretariat and other miscellaneous Administrative Services."

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.22,54,19,000/- under Demand No.I - State Legislature."

SRI K. SIVA PRASAD: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.72,76,06,000/- under Demand No. XXII - Information and Publicity."

SRI E. PEDDI REDDY: Madam, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.18,53,72,000/- under Demand No.XLVII - Tourism."

MADAM SPEAKER: Demands moved. Cut motions are deemed to have been moved.

# జీరో అవర్

శ్రీ **డి.నాగేందర్ :** మేడమ్ స్పీకర్, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంత దయనీయమైన పరిస్థితులలో వుందో ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. రాష్ట్రంలో వుండే ప్రభుత్వ భూములు, వాక్ఫ్ ప్రాపర్టీస్, హౌజింగ్ బోర్డ్ ప్రాపర్టీస్‌ను కాపాడడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. కాని దురదృష్టం ఏమిటంటే, ఈ రాష్ట్రంలో వుండే కొంత మంది మంత్రులు కాని, అధికారులు కాని అధికార దుర్వినియోగం చేస్తూ, ప్రైవేటు ప్రాపర్టీస్ గురించి చీఫ్ సిటీ ప్లానర్ ఒక లెటర్ ఇవ్వడం జరిగింది. మంత్రిగారు ఒక లెటర్ ఇవ్వడం జరిగింది. బంజారాహిల్స్‌లో వుండే పెట్రోల్ బంక్‌ను రాత్రికి రాత్రే మొత్తం డిమాలిష్ చేయడం జరిగింది. హైకోర్టు కూడా దానిపై ఒక డైరక్షన్ ఇవ్వడం జరిగింది. ఆ కేసులో ఒక 'స్టే' కూడా గ్రాంట్ చేయడం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం వారికి కన్‌స్ట్రక్షన్ చేసుకునేందుకు పర్మిషన్ ఇవ్వడంలేదు. వారిని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

తమరి ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేదేమిటంటే, రాష్ట్రానికి సంబంధించిన ప్రభుత్వ భూములను కాపాడడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంది. హైదరాబాదులోని నా నియోజక వర్గంలో 'ఆల్ రహీమ్ ఫర్నిచర్స్' షాపు వుండే ప్రాంతం పూర్తిగా నోటిఫైడ్ వక్ఫ్ బోర్డ్ ప్రాపర్టీ. అయితే 24 గంటలూ తెలుగుదేశం నాయకుల వెంట తిరుగుతాడు కాబట్టి అతనికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అలాగే అజంతా గేటు ముందర ఎ.పి.ఫర్నిచర్స్ షాపు వుంది. అది హౌజింగ్ బోర్డుకు సంబంధించింది. దానిని కూడా పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోలేకపోతున్నాము.
ఉ.10.10

SRI D. NAGENDER: In what way are you concerned with the private properties. కాబట్టి, ముఖ్యమంత్రి గారు హజ్‌లో ఉన్నారు. వక్ఫ్ బోర్డు ప్రాపర్టీలను కబ్జా చేస్తున్నారు. కబ్జా చేస్తున్నవారిపై ఏమి చర్యలు తీసుకొంటారో తెలియజేయాలి. ప్రయివేటు ప్రాపర్టీలను మీరు వెంటనే వచ్చి డిమాలిష్ చేస్తున్నారు. ఒక పెట్రోల్ పంపుని హై కోర్టు ఆర్డర్స్ కూల్చవద్దని ఉన్నా మీరు కూల్చేశారు. చిరాగలీ లైన్‌లో ముతవల్లీ లేరు, గ్రేవ్‌యార్డ్ లే దు. వక్ఫ్ బోర్డు ప్రాపర్టీగా అక్కడున్న భూమిని చూపించి, అక్కడ కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టారు. ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి ఎందుకు రావడం లేదు. ప్రభుత్వానికి రావాల్సిన రాబడి పోతోంది. నేనిచ్చిన సమాచారాన్ని మీరు కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, యాక్షన్ తీసుకోడానికి సిద్ధంగా ఉంటే పూర్తి వివరాలను మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తాను. పోలీసు శాఖలో ఉన్న

అవినీతిపై చర్యతీసుకోడానికి ఒక స్పెషల్ కమిటీ వేశారు. అలాగే వక్ఫ్ బోర్డు ప్రాపర్టీ విషయమై కుడా ఒక స్పెషల్ కమిటీ వేయమని చెపుతున్నాను.

శ్రీ ఎన్.ఎమ్డి. ఫరూఖ్ :- జీరో అవర్‌లో సభ్యులు చాలా విషయాలు చెప్పారు. రాష్ట్రములో ఉన్న వక్ఫ్‌బోర్డు ప్రాపర్టీల గురించి చెప్పారు. పెట్రోల్ పంపు విషయాలు, చిరాగలీ లైన్ లోని ప్రాపర్టీకి మీ కాంగ్రెస్ ప్రభుత్వమే క్లియరెన్స్ ఇచ్చింది. మీ దగ్గర ఏదైనా సమాచారం ఉంటే ఇవ్వండి . ప్రతి విషయంపై ఎలాబరేట్‌గా జీరో అవర్‌లో చెప్పాలంటే ఎట్లా ? డీటేల్స్ ఇవ్వండి నేను సమధానం చెపుతాను.

SRI D. NAGENDER: I will send the concerned information through you to the Hon'ble Chief Minister.

మేడమ్ స్పీకర్ :- మీరు మీ వద్ద ఉన్న సమాచారాన్ని పంపించండి.

SRI D. NAGENDER: I am herewith enclosing the representation of the.......

( సభలో విద్యుత్ సరఫరాకి అంతరాయం ఏర్పడింది. కాంగ్రేస్ వారు " షేమ్ ... షేమ్ " అని నినాదాలుచేశారు)

అంధకారంలో అసెంబ్లీ సమావేశాలు జరిగే పరిస్థితి ఏర్పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చి ఈ విధంగా నడిపిస్తోందా ?

శ్రీ టి. జీవన్ రెడ్డి :- మెరుగైన విద్యుత్ సరఫరాకి ఇదే నిదర్శనం అధ్యక్షా.

( సభలో విద్యుత్ సరఫరా పునరుద్ధరింపబడినది )

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, ఇటీవల నగరంలో కురిసిన భారీ వర్షాల వల్ల అనేక మంది నిరాశ్రయులైయ్యారు. నా ముషీరాబాద్ నియోజకవర్గంలో కూడా వందలాది మంది పేదలు నిరాశ్రయులైయ్యారు. కొద్దిగా సహాయాన్ని ప్రభుత్వం అందించినా, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారిని ఆదుకోవడం జరిగింది. వీరికి శాశ్వతంగా పునరావాసం కల్పించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. నా నియోజకవర్గంలో హుస్సేన్ సాగర్ నాలాని ఆనుకొని ఉన్న దామెదరం సంజీవయ్యనగర్, అరుంధతీ నగర్, అంబేద్కర్ నగర్ లలోని 63 బస్తీలలోని 541 ఇళ్లను , 200 లకు పైగా ఉన్న భవనాలను బుల్డోజర్స్‌తో కూల్చివేయడానికి గాను ప్రభుత్వం ఒక కమిటీని నియమించి సర్వే జరిపిందని దాని వివరాలు పేపర్‌లో రావడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. అధికారులు వచ్చి ఆయా ఏరియాల్లో తిరిగి మార్కింగ్స్ చేసుకొని, రాళ్లు పాతినట్లు తెలిసింది. ఈ విషయమై కమీషనర్ గార్ని అడిగితే ఇతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ప్రభుత్వం దృష్టికి రిపోర్ట్ తీసుకు వెళుతున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు కాబట్టి, అక్కడి ప్రజల జీవన విధానానికి భంగం కలుగకుండా, ప్రత్యామ్న్యాంగా శాశ్వతముగా పునరావాస చర్యలు కల్పించి, ప్రభుత్వ నాలాకి ఏదైతే ప్రహరీ గోడ కట్టాలని అనుకొంటున్నారో అది కానీయండి, నాలా లోపల ఇళ్లు వుంటే వాటికి ప్రత్యామ్న్యాయముగా పరిసర ప్రాంతాలైన డి.బి.ఆర్. మిల్స్ వెనక ఉన్న స్థలంలో కానీ, ఎల్.ఐ.సి ప్రక్కన ఉన్న స్థలంలో గానీ బలహీన వర్గాల గృహనిర్మాణం క్రింద గానీ,ఇతరత్రాగా గానీ శాశ్వతంగా ఇళ్లు కట్టించి ఇచ్చే చర్యలు తీసుకోవాలి. ప్రజాప్రతినిధులకు, ఎమ్.ఎల్.ఏ. లకు వివరాలు తెలికుండా పేపర్స్‌లో వస్తున్నాయి. ప్రజలను

ఆందోళనకు గురిచేయడం సరైన పద్ధతి కాదు. ఈ విషయంలో మంత్రి గారు జాగ్రత్తగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- చాలా విషయాల గురించి గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. రెస్క్యూ అండ్ రిలీఫ్ ఆపరేషన్స్ పూర్తయ్యాయి. రెండు కమిటీలు ఈ సమస్యపైన కూర్చున్నాయి. వీటి విషయమై ఆలోచిస్తున్నాయి. ఈ ఎంక్రోచ్ మెంట్స్ ఎక్కువయ్యాయి. అందరికీ సమస్యలు తెచ్చిపెట్టాయి. టెంపరరీ, పర్మనెంట్ రిహాబిలిటేషన్ చేయాలని అనుకొంటున్నాము. ఎవరైనా వాటర్ బాడీస్‌లో ఉంటే, ఇతరులకు ఇబ్బంది తీసుకువచ్చే హక్కు ఉందంటే ఇది మంచిది కాదు. అయితే, మానవతా దృక్పథంతో మిగతా విషయాలు చేస్తామని చెపుతున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, this issue pertains to the Hon'ble Minister for Revenue. This is not the first time I am raising this issue. Earlier, many a time, when Sri T. Devender Goud was the Minister for Revenue, I had raised this issue. But, so far no positive action has been taken-up. In my constituency, Fathimanagar and Farooqnagar where thousands of people are living for the last twenty five years, Sri N. Chandrababu Naidu distributed pattas to the eligible persons on 26th January, 1995 and 1996. Then, after some time, Rs. 2.00 crores worth developmental works viz. roads, drainage, street lights, water lines etc. were taken up. But, to the utter surprise of the local residents, in the year 1999, officials of the Police Department stated that this particular land was given to them and therefore, the people who were in receipt of the pattas, have no right over that land. As a result, the poor people are put to a lot of ultold suffering and agony. In this regard, I have given the proposals to the government to the effect that the vacant government lands should be identified and given to the police officials and these poor people should not be disturbed. Several times, when the district incharge Minister, Dr. Sivaprasada Rao and K. Vijayarama Rao, Minister for Roads and Buildings, visited those areas, I have requested and submitted representations to them to kindly look into the problem. I have also raised this issue during the meeting of DDRC. Now, I kindly request the Hon'ble Minister for Revenue to look into this matter and help these poor people.

SRI P. ASHOKGAJAPATHI RAJU: The Hon'ble Member has raised a vaxatious problem, it is noted down and we will search for a solution.

**ఉ.10.20**

శ్రీ సున్నం రాజయ్య :- మేడమ్ స్పీకర్, భద్రాచలం నియోజక వర్గానికి సంబంధించినటువంటి అంశాలను గురించి సభ దృష్టికి తెస్తున్నాను. నా నియోజక వర్గంలో శబరి నదిపై బ్రిడ్జ్ నిర్మాణానికి 1998 , డిసెంబరు, 25 వ తారీకున మన

ముఖ్యమంత్రిగారు శంకు స్థాపన చేశారు. కానీ ఇంతవరకూ పనులు ప్రారంభం కాలేదు. అధికారులను అడిగితే వారు టెక్నికల్‌గా టెండర్స్ తదితరాలు ఇంతవరకూ రాలేదని అన్నారు. అదేవిధంగా చర్ల మండలం లోని తాల్పేరు నదిలో గోదావరి వచ్చినా, వర్షం వచ్చినా జూలై, ఆగస్టు, సెప్టెంబరు ఆ మూడు నెలలూ, చుట్టు ప్రక్కల వున్న వాజేడు, వెంకటాపురం , చర్ల మండలంలోని ప్రజల కందరికీ, ఆయా ప్రాంతాల నుండి భద్రాచలానికి గానీ, ఇతర బాహ్యప్రపంచంతో గానీ సంబంధం లేని పరిస్థితి వుంది. మొన్న జూలై 11 వ తేదీన జరిగిన పడవ ప్రమాదంలో 23 మంది చనిపోయారు. కనుక అక్కడ తక్షణమే హైలెవల్ ప్రాజెక్టు నిర్మాణం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. చింతూరు , వి.ఆర్.పురం మండలాలలో వున్నటువంటి సోలేరు నదిపై హైలెవల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలి. కట్టమోతు వాగుపై హైలెవల్ బ్రిడ్జ్ నిర్మించి, రామవరం వాగు పై కూడా హైలెవల్ బ్రిడ్జ్ నిర్మించాలి. కుమ్మూరు వద్ద చంద్రవంక వాగుపై హైలెవల్ బ్రిడ్జ్ నిర్మించినట్లయితే 365 రోజులూ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా ఆ ప్రాంతాల ప్రజలు స్వేచ్ఛగా మార్కెటుకు, పట్టణానికి , హాస్పిటల్స్‌కు, విద్యా, ఉద్యోగాలకు వెళ్లడానికి అవకాశం వుంటుంది. ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసిన బ్రిడ్జ్ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని తమ ద్వారా అడుగుతున్నాను. తాల్పేరు పై హైలెవల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలి. నిధులు మంజూరు చేసి పనులు త్వరగా చేపట్టాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను.

శ్రీమతి కె. అచ్చమాంబ :- మేడమ్ స్పీకర్ ,నాది తూర్పు గోదావరి జిల్లా బూరుగుపూడి నియోజక వర్గం . గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు గారు మా నియోజక వర్గంలో మాకు స్వరపాల రిజర్వాయరును శాంక్షను చేసినందుకు వారికి మా నియోజక వర్గ ప్రజల మంతా చాలా ఋణపడి వున్నాము. అందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అలాగే మా నియోజక వర్గంలో 113 మైనర్ ఇరిగేషన్ చెరువులు వున్నాయి. ఆ చెరువులకు నీరు బురద కాలువ ద్వారా వస్తుంది. అయితే ఆ ప్రాంతం అంతా ఆక్రమణలకు గురి కావడంతో ఛానల్స్ అన్నీ మూసుకు పోయాయని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఆ ఛానల్స్‌ను విడదీసి మా చెరువులకు నీరు అందించ వలసిందిగా కోరుతున్నాను. ఇక ఆర్ అండ్ బి రోడ్ల విషయంలో చూసినట్లయితే మా రోడ్స్ బాగాలేవు. వాటిని రిపేర్ చేయించాలని తమ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను. అలాగే తురగట్టు పంపింగ్ స్కీముకోసం రూ. 8 కోట్లు ముఖ్యమంత్రి గారు యిచ్చారు. అది ఈ సంవత్సరం జనవరిలో పనిచేస్తుందని మేము అనుకుంటున్నాము. ఈ స్కీము వస్తే మాకు రెండు పంటలు పండించుకునే అవకాశం వుంది. మా నియోజక వర్గం సుభిక్షం అవుతుంది. ఈ మధ్య వచ్చిన వరదలకు కొంతవరకు మేము నష్టపోయిన మాట వాస్తవం . బురద కాలువ నీటిని మేము సరైన టైములో ఉపయోగించుకున్నట్లయితే మాకు పంటలు ఎప్పుడూ బాగుంటాయని తెలియజేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఆర్ అండ్ బి మంత్రిగారికి, రెవిన్యూ మంత్రిగారికి ఆ విషయాలు తెలియజేసి పరిశీలించేలా చేస్తానని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్.పి. భాంజ్ దేవ్ :- అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి మినిస్టరుగారికి సంబంధించిన విషయం . జాతీయ రహదారులలో మా నియోజక వర్గం వుంది. విశాఖపట్నం, రాయపూర్ వెళ్లే వెహికల్స్ అన్నీ సాలూరు మీదుగా పోతాయి. ఈ రోడ్డు ద్వారా ఒరిస్సా, మధ్య ప్రదేశ్ పోయే అనేక వాహనాల వల్ల కూడా సాలూరులో ట్రాఫిక్ సమస్య తీవ్రతరమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 1992లో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసి సుమారు రూ. 18 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసింది.

దాని ఆధారంగా ఒక ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఇంతవరకూ దానిమీద ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. రానున్న నాబార్డు నిధులతో దీనిని మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని ఆర్ అండ్ బి మినిష్టరు గారి దృష్టికి తెస్తాను.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి :- అధ్యక్షా, వెంకటగిరి టౌనులో రెసిడెన్షియల్ పాఠశాల స్థాపించి ఇప్పటికి 10 సంవత్సరాలు దాటింది. అలాగే ఆ తరువాత ఒక కళాశాలను కూడా మంజూరు చేశారు. ఇప్పటికి కూడా ఇక్కడ పాఠశాల భవనాల కొరత, అధ్యాపకుల కొరత, లేబొరేటరీ కొరత వుంది. పరీక్షా ఫలితాలు మాత్రం చాలా బాగా వస్తున్నాయి. ఇక్కడ వున్న ఉపాధ్యాయుల శ్రద్ధతో ఈ విధంగా మంచి ఫలితాలు వస్తున్నాయని తమ దృష్టికి తెస్తున్నాను. హాస్టలు కొరత కూడా చాలా ఎక్కువగా వుంది. ప్రస్తుతం వున్న హాస్టలు కళాశాలకు చాలా దూరంలో వుంది. అందువల్ల ప్రతి రోజూ విద్యార్థులు కళాశాలకు వెళ్లి రావడానికి చాలా యిబ్బందులు పడవలసి వస్తున్నది. కనుక వారికి సరైన భవన నిర్మాణానికి గ్రాంటు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. వెంకటగిరిలో విశ్వోదయ గవర్నమెంట్ కాలేజ్ వుంది. దానికి సరైన భవనాలు లేవు కళాశాలకు చెందిన భవనాలు అన్నీ వేరు వేరు ప్రదేశాలలో వుండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కనుక, అన్నింటినీ ఒకే ప్రదేశంలోకి తీసుకు వచ్చినట్లయితే బాగుంటుందన్న ఆలోచనతో , దానికి ఫౌండేషన్ స్టోన్ వేసి దాదాపు 10 సంవత్సరాలు గడిచింది. అక్కడ వున్న ఫారెస్టు ల్యాండుకు పర్మిషను కూడా తెచ్చారు. కానీ ఎందుకు దానిని పూర్తి చేయలేదో తెలియడంలేదు. కనుక ప్రభుత్వం ఈ విషయమై స్పందించి దీనిని కార్యరూపంలోకి తీసుకు రావలసిందిగా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఇప్పటికే ఈ విషయాన్ని గూర్చి డి.డి.ఆర్.సి.లో ప్రస్తావించడం జరిగింది, కలెక్టరుగారి దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగింది. కనుక ఈ విషయమై సమాధానం కావాలని తమ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం .ఎ. వేమ : – అధ్యక్షా, మా ప్రాంతంలో 1997 లో ముఖ్యమంత్రి గారు కాపు విద్యార్థులకు బి.సి . వారికి యిచ్చే రాయితీలను యిచ్చారు. అయితే మా ప్రాంతంలో అధిక సంఖ్యలో వున్న కాపులంతా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల వారే వున్నారు. వారు చదువుకునేందుకుగాను ప్రభుత్వం యిచ్చే ఉచిత పుస్తకాలు , స్కాలర్‌షిప్స్ అన్నీ కూడా విద్యార్థులు ఎంతమంది వున్నారో అంతమందికీ సదుపాయం కల్పించే విధంగా లేవు. చాలా తక్కువ శాతం యిస్తున్నారు. అందువలన చాలా యిబ్బందిగా వుంది. కనుక ఈ ప్రాంతంలో వున్నటువంటి ఎలిమెంటరీ స్కూల్స్, హైస్కూల్స్‌లో విద్యార్థులకు ప్రభుత్వపరంగా యిచ్చే ఉచిత పుస్తకాలు యివ్వడం లేదు. కనుక ఈ విషయాలపై తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.
ఉ.10.30

SRI SYED SAJJAD; I request the Government to construct some more stadiums in the Old City and organise the ensuing National Games there also. This will not only develop the Old City, but also contribute to national integration.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఫుడ్‌వరల్డు నిర్వహిస్తున్న పెన్సర్ అనే బహుళజాతికి సంబంధించిన జి.ఒ. నెం .44/99 ద్వారా షాపు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టాన్ని నిర్వీర్యం చేసేటటువంటి ఉత్తర్వు ఇచ్చారు. కనీస పని గంటలు , సెలవులు, గ్యారెంటీ లేకుండా పోతున్నాయి. ఇవి అన్నీ పరిశీలించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. వరలక్ష్మి: అధ్యక్షా, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వేళ్లే విద్యార్దులకు ఎన్నడూ లేనటువంటి కొత్త సమస్య ఈ సంవత్సరం ఎదురైంది. ఒక స్కూలు నుంచి 60 మంది విద్యార్దులు మాత్రమే పరిక్ష హాజరు కావాలని అంటున్నారు. ఒక్క

స్కూల్‌లో 3 సెక్షన్సు ఉంటున్నాయి . అంటే దాదాపు 300 మంది విద్యార్థులు ఉంటున్నారు. 60 మంది విద్యార్థులు రెగ్యులరగా పరీక్షలకు హాజరైతే మిగతా విద్యార్థులు ప్రయివేటుగా పరీక్షకు హాజరు కావాలని అంటున్నారు. 100 మంది విద్యార్థులు ఉన్న చోట 60 మంది వెళితే ఇంకా 40 మంది విద్యార్థులు మిగిలిపోతున్నారు ఇంకొక స్కూల్లో ఏమైనా ఖాళీలు ఉంటే వారి ద్వారా వెళ్లాలని నిబంధనలు ఉన్నాయి. ప్రభుత్వం గుర్తించిన పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులు చదువుతున్నారు. వాళ్ల అందరికి కూడా పరీక్షకు వెళ్లే అవకాశం లేదు. ఈ నిబంధనలు ఏమైనా సడలిస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. పాఠశాల విద్యా ప్రాంతీయ సంయుక్త సంచాలకుల కార్యాలయం ఈ ప్రకటన చేసింది. ప్రయివేటుగా వెళ్లే విద్యార్థుల అప్లికేషన్ మీద పుట్టిన తేదీ దృవీకరిస్తూ ఎం .ఆర్.ఒ. సర్టిఫై చేయాల్సివుంది. దానికి ఎంక్వైరీ చేసి సర్టిఫై చేయాల్సి ఉన్నది. ఇంటి ఇంటికి వెళ్లి పుట్టుపూర్వోత్తరాలు కనుక్కోవాలంటే అది సాధ్యం అయ్యేది కాదు ఎం ఆర్ ఒల మీద భారం పడుతుంది. విశాఖపట్టణం జిల్లాలో 15 వేల మంది విద్యార్థులు వుంటే కేవలం 8వేల మంది మాత్రమే పరీక్షకు హాజరు కావాడానికి అవకాశం దొరుకుతుంది. ఈ ప్రభుత్వం లిట్రసీని పెంచడానికి కంకణం కట్టుకుంది కనుక ఈ నిబంధనలను కొంచెము సడలించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి: అధ్యక్షా, నర్సాపూర్ నియోజకవర్గం, జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో ఆదినారాయణస్వామి దేవాలయం ఉన్నది. కంచి తరువాత కంచి అని పేరు ప్రఖ్యాతులు గాంచిన దేవాలయం . ప్రతి సంవత్సరం భీష్మఏకాదశి రోజున 10 రోజుల పాటు జాతర కూడా జరుగుతోంది. ఆ దేవాలయానికి వచ్చే ఆదాయం చాలా ఉన్నప్పటికి ఇప్పుడు అది దయనీయస్థితిలో ఉన్నది. గత 2 మాసాలుగా చైర్మన్‌కి ట్రస్టుకు ఉన్న వ్యక్తిగత విషయాలవల్ల పూజారిని బయటకు పంపించి ఆ దేవాలయాన్ని మూసివేయడం జరిగింది. దీపార్చన లేకుండా పవిత్రమైన గుడిలో పూజలు మానివేయడంవలన తమ గ్రామానికి ఎంతో అపశకునంగా ప్రజలు భావిస్తున్నారు. ఈ విషయం కమీషనర్‌గారి దృష్టికి తీసుకొని వెళ్లినా ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. ఆ గుడిని వెంటనే తెరిపించాలని పూజా కార్యక్రమాలు జరిపించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి జి. మరియాకుమారి: అధ్యక్షా, కృష్ణా జిల్లాలో నిడుమోలు నియోకవర్గంలో కృష్ణానదీ ప్రవహిస్తున్నది. కృష్ణా జిల్లా నుంచి గుంటూరు జిల్లాకు అనేక మంది విద్యార్థులు , ఉపాధ్యాయులు, ప్రయాణీకులు , చిన్న,చిన్న వ్యాపారస్థులు కొన్ని వేల మంది ప్రయాణిస్తువుంటారు. కృష్ణానదిపై శ్రీకాకుళం గ్రామం నుంచి గాజు లంక వరకు కాజ్‌వే నిర్మాణం చేపట్టవలసిందిగా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్: మంత్రివర్యులు నోటు చేసుకొని తరువాత సభ్యులకు సమాధానం పంపించండి.

శ్రీమతి జి. మరియాకుమారి: అధ్యక్షా, ప్రతిరోజు కృష్ణా జిల్లా నుంచి గుంటూరు జిల్లాకు పోవాలంటే 5,6 గంటలు ప్రయాణం చేస్తే సమయం, ఖర్చు, శ్రమ వృధా అవుతుంది. ఈ కాజ్‌వే నిర్మించడంవలన అర గంటలోపే ప్రయాణం చేయవచ్చు. మా నిడుమోలు నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలు గుంటూరు జిల్లాలో ఉన్నాయి. గ్రామ సభ నిర్వహించాలంటే వెళ్లడం 5 గంటలు, రావడం 5 గంటలు ప్రయాణం చేయాలి. ఒకే గ్రామ సభ ఆ రోజు జరుగుతోంది. కావున మంత్రిగారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కాజ్‌వే నిర్మాణం చేపట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి జి. అరుణకుమారి: అధ్యక్షా, మా చంద్రగిరిలో 1993లో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయడం అయినది. మొన్న ఎన్నికల ముందర 100 పడకల గల ఆసుపత్రిగా చేస్తామని 8 మంది మంత్రులు అటహాసంగా శంకుస్థాపన చేయడం కూడా జరిగింది. అక్కడ ఉన్న బిల్డింగ్స్ అన్నీ కొట్టివేయడం జరిగింది. కాని ఇంతవరకు ఏ చర్య చేపట్టలేదు. ఎప్పటిలోగా

ఆసుపత్రి కట్టడం మొదలు పెడతారో చెప్పాలని నేను అడుగుతున్నాను. ఆసుపత్రి గురించి గెస్టుహౌస్ కొట్టివేయడం జరిగింది. 1993లో ఆర్.టి.సి .బస్ స్టాండ్ కోసం స్థల సేకరణ చేయడం జరిగింది. చాలా మంది మంత్రులు వచ్చి శంకుస్థాపన చేశారు. ఇంతవరకు ఏమి చేయలేదు.

ఉ.10.40

శ్రీ కె. హరిబాబు: అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం విశాఖపట్నంలోని చేపలు, మత్స్యకార్మికుల గృహ నిర్మాణ సమస్య. విశాఖపట్నం సముద్ర తీరాన ఉంది. కనుక ఇది తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతం. మత్స్యకారులు పూరిపాకల్లో నివాసం ఉంటున్నారు. గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు విశాఖపట్నంలోని బీచ్‌రోడ్డులో పర్యటన చేసినప్పుడు జాలర్లకు, మత్స్యకారులకు ప్రత్యేకంగా గృహ నిర్మాణ పథకం మంజూరుచేస్తానని ప్రకటించారు. మత్స్యకారులకు గృహ నిర్మాణ పథకం ఒకటి ఉంది. వారందరికీ ఈ పథకం క్రింద గృహ నిర్మాణం ఏర్పాటుచేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ వై. రాజా రామ్‌చందర్(కైకలూరు): అధ్యక్షా, కైకలూరు మండలంలో కొల్లేరు ప్రాంతం ఉంది. అక్కడ సర్కార్ కెనాల్ మంజూరై 10 సంవత్సరాలైనది. బ్రిడ్జ్ మొదలుపెట్టారు. అయితే అక్కడ పిల్లర్స్ దిగిపోతాయనే ఉద్దేశ్యంతో ఆపేశారు. ఈమధ్యనే ఫైనాన్స్ మినిష్టర్ యనమల రామకృష్ణుడుగారు వచ్చి చూశారు. ఆ బ్రిడ్జ్‌కు మిగిలిన డబ్బు శాంక్షన్‌చేసి పూరిచేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వర్లు(బూర్గంపాడు): అధ్యక్షా, మన రాష్ట్రంలో విద్యాపరంగా ప్రభుత్వం ఎన్నో సేవలు చేస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాలు ఇంకా వెనుకబడే ఉన్నాయి. నా నియోజకవర్గమైన బూర్గంపహాడ్ పూర్తిగా ఏజన్సీ ప్రాంతంలో ఉంది. మాకు ఆశ్రమ పాఠశాలలు, ఎ.పి.ఆర్.జె.సి. మంజూరు చేయాలని కోరుతున్నాను. బూర్గంపహాడ్‌లో మాత్రమే ఒక్క ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. డిపో ఉన్నది. అందులో కూడా చాలా తక్కువ బస్సులు ఉన్నాయి. ఉన్న బస్సులు కూడా చాలావరకు చెడిపోయి ప్రయాణీకులు ఇబ్బందులుపడుతున్నారు. మాకు క్రొత్త బస్సులు శాంక్షన్ చేయాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కె. సురేఖ: అధ్యక్షా, దీర్ఘకాలంగా జీవిత శిక్ష అనుభవిస్తున్న ఖైదీలలో రెమిషన్‌తో 10 సంవత్సరాలు పూర్తిచేసిన వారిని అక్టోబర్ 2, గాంధీ జయంతి సందర్భంగా మరియు ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా క్షమాభిక్ష ప్రసాదిస్తారు. ఈనాడు జైళ్లలో ఉన్న ఖైదీలు పుట్టుకతో నేరస్థులు కారు. పరిస్థితుల ప్రభావంవల్ల, క్షణికావేశంలో చేసిన తప్పులకు వారికి శిక్ష పడటం జరుగుతోంది. వారు ప్రత్యక్షంగా శిక్ష అనుభవిస్తుంటే, వారి కుటుంబ సభ్యులు పరోక్షంగా సమాజంలో శిక్షను అనుభవించటం జరుగుతోంది. రాఖీ పౌర్ణమి రోజు నేను సెంట్రల్ జైలుకు వెళ్లినప్పుడు అక్కడి ఖైదీలు నాకు ఒక రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. రాష్ట్రంలోని జైళ్లలో జీవిత ఖైదును అనుభవిస్తున్న ఖైదీల దుర్భర స్థితిగతులను సంపూర్ణంగా అధ్యయనం చేసి మానవతా దృక్పథంతో కీర్తిశేషులు శ్రీ ఎన్.టి. రామారావుగారు జనవరి 14, 1995 నాడు కఠిన శిక్షతో సంబంధం లేకుండా రెమిషన్‌తో 10 సంవత్సరాలు పూర్తిచేసినవారికి క్షమాభిక్ష ప్రసాదించి వారిని విడుదలచేశారు. ఆగస్ట్ 15, 1997 నాడు కూడా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు జీవిత ఖైదీల్లో రెమిషన్‌తో 7 సంవత్సరాలు, 10 సంవత్సరాలు శిక్ష పూర్తిచేసిన వారిని సహృదయంతో విడుదలచేశారు. జీవిత శిక్ష అనుభవించే ఖైదీలకు సెక్షన్లు మినహాయించి విముక్తి ప్రసాదించటం జరుగుతుంది. నేరాలను బట్టి న్యాయమూర్తి శిక్షను విధించిన అనంతరం శిక్షా కాలంలో ఖైదీలలో పరివర్తన వస్తే సహృదయంతో ఆలోచించి సత్ప్రవర్తన ఉన్నవారికి శిక్షను తగ్గిస్తూ ఒక జి.ఓ. కూడా ఇవ్వటం జరిగింది. జీవిత ఖైదీలకు ఎటువంటి శిక్ష మినహాయించకుండా 7 సంవత్సరాలు కఠిన శిక్ష, రెమిషన్‌తో 10 సంవత్సరాలు పూర్తిచేసిన వారిలో నిజమైన పరివర్తన వచ్చిందని భావించినప్పుడు వారిని విడుదలచేయాలని జి.ఓ.ఎమ్.ఎస్.నం.18 ద్వారా 25-1-2000 నాడు ప్రభుత్వం జైళ్ల శాఖకు తగు ఆదేశాలు జారీచేసింది. క్షమాభిక్ష ప్రసాదిస్తున్నట్లు చెప్పటం కూడా జరిగింది. జీవిత శిక్ష అనుభవించే ఖైదీలకు కొన్ని

అనుమతులు మినహాయించటంవల్ల 8 సంవత్సరాల కఠిన శిక్ష, 12 సంవత్సరాలు రెమిషన్‌తో పూర్తిచేసినవారు కూడా విడుదలకు నోచుకోకపోవటం జరుగుతుంది. 7 సంవత్సరాల కఠిన శిక్షకుగాను ఒక రోజు నుండి నెల రోజుల వరకు తక్కువ శిక్ష అనుభవించినవారు కూడా చాలామంది విడుదలకు నోచుకోలేకపోయారు.

డా. కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం 10 రోజుల క్రితం 304 నిబంధన క్రింద టేకప్ చేయాలని మీ దృష్టికి తీసుకువస్తే సమయం లేదు కాబట్టి స్పెషల్ మెన్షన్‌కు అవకాశం ఇస్తామన్నారు. ఇది ఆర్ అండ్ బి మినిష్టర్‌గారికి సంబంధించినది. నార్కట్‌పల్లినుండి మేదరమెట్ల వరకు వేస్తున్న రోడ్డుకు సంబంధించిన అంశం ఇది. రూ.180 కోట్లతో పనులు జరుపుకుంటున్న ఈ రోడ్డు మా ప్రాంతానికి ఎంతో ఆశ కలిగించింది. స్టేట్ హైవే అయినప్పటికీ కూడా నేషనల్ హైవే స్టాండర్డ్స్‌తో 4 లైన్ రోడ్డును కిలోమీటరుకు ఒక కోటి రూపాయలు దీనికి కేటాయించటం జరిగింది. వెనుకబడిన జిల్లా అయిన నల్గొండ జిల్లాకు మరియు పల్నాడు ప్రాంతానికి ఇది ఉపయోగపడుతుంది. దీనివల్ల వ్యవసాయానికి, పరిశ్రమలకు, పర్యాటక కేంద్రాలకు ఉపయోగపడుతుందని మేము ఆశపడ్డప్పటికీ అక్కడ వేస్తున్న రోడ్డు లోపభూయిష్టంగా ఉండటంవల్ల అనవసరంగా డబ్బు ఖర్చవుతుంది తప్ప ఉపయోగం ఏమీ ఉండటంలేదు. ఈ 4 లైన్స్ రోడ్డుకు ఆర్ అండ్ బి వారి స్టాండర్డ్స్ ప్రకారం చూస్తే కిలోమీటర్‌కు రూ.30 లక్షలు, పంచాయితీరాజ్ వారి స్టాండర్డ్స్ ప్రకారం కిలోమీటర్‌కు రూ.10 లక్షలు ఖర్చవుతాయి. కాని ఈరోజు కిలోమీటర్‌కు ఒక కోటి రూపాయలు కేటాయించటం జరిగింది. ఉన్నటువంటి మూడు లేయర్స్, సబ్‌లేయర్స్, బేస్, సీలింగ్, గ్రావెల్, బిటుమెన్, మెటల్, చిప్స్ మొదలైనవన్నీ సబ్‌స్టాండర్డ్ ఐటమ్స్ వాడుతున్నారు. రోడ్డు ఒక ప్రక్కనుండి వేయటం, దాని వెనుక నుండే ప్యాచ్ వర్క్ మొదలుపెట్టడం జరుగుతోంది. వేసిన ఆరు నెలల లోపే ప్యాచ్ వర్క్ మొదలుపెట్టే విధంగా ఈ రోడ్డు ఉందంటే వర్క్స్ ఎట్లా జరిగాయో అర్థంచేసుకోవచ్చు. ఎంత లోపభూయిష్టంగా ఉందో తెలియచేసే ఫోటోగ్రాఫ్స్ అన్నీ నేను పంపిస్తాను. దీనిపై ఆలోచించి వెంటనే చర్య తీసుకోవాలి. దీంట్లో ఆస్ట్రేలియన్ కన్‌సల్టెంట్స్, బ్రిటీష్ ఇంజనీర్ ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇంజనీర్ – ఇన్ – ఛీఫ్ ఎంప్లాయర్; కె.ఎం.సి. కాంట్రాక్టర్. అందరూ కలసి చేసేదాంట్లో ఎవరిపై చర్య తీసుకుంటారు? ఇది 4 లైన్స్ రోడ్డు అయినప్పటికీ కొన్ని చోట్ల 3 లైన్స్ రోడ్డుగా, మరికొన్ని చోట్ల 4 లైన్స్ రోడ్డుగా ఉంది. అంతేకాక దీనిని సబ్‌కాంట్రాక్ట్ ఇస్తున్నారు. సబ్‌కాంట్రాక్టర్‌వద్ద యంత్ర సామగ్రి లేదు, అదికాక అనుభవం కూడా లేదు. వారి ద్వారా ఈ పనులు జరిగితే ఆ ప్రాంతానికి జరగబోయే నష్టం తీవ్రంగా ఉంటుంది. ఇదే కాంట్రాక్టర్‌కు రూ.130 కోట్లు ఖరీదుచేసే పేరేచర్ల నుండి తోకపల్లి వరకు వెళ్ళే రోడ్డును మరలా కాంట్రాక్ట్‌కు ఇచ్చారు. అంటే రూ.310 కోట్లు విలువచేసే పనుల్లో నాసిరకం పనులు జరిగితే ఆ ప్రాంతం అభివృద్ధి జరగకుండా పోవటమే కాకుండా డబ్బు దుర్వినియోగం అవుతుంది. ప్రభుత్వం యొక్క ఆశయానికి తీవ్ర విఘాతం కలుగుతుంది. మంత్రిగారు సమాధానం చెప్పి, దోషులను శిక్షించటం ద్వారా న్యాయంచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ధర్మారావు: నేను ప్రస్తావించబోయే అంశం పంచాయితీరాజ్ మంత్రిగారికి సంబంధించినది. అధ్యక్షా, హనుమకొండ నియోజకవర్గంలోని అసన్‌పర్తి, పెంబర్తి, గంటూరిపల్లి గ్రామాలు ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్న గ్రామాలు. అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ఆ గ్రామాల ప్రక్కనే 10 కిలోమీటర్ల దూరంలో కాకతీయ కాలువద్వారా నీరు ప్రవహిస్తుంది. అక్కడి ప్రజలు అనేక సంవత్సరాలుగా అన్యాయానికి గురవుతున్నారు. మూడు గ్రామాలలో సుమారు 35,000 జనాభా ఉంటుంది. ఆ గ్రామాల్లో ఆడపిల్లలను ఇవ్వటానికి కూడా ఎవరూ ముందుకురావటంలేదు. ఇది మూడు గ్రామాలకు సంబంధించిన సమస్య కాబట్టి ఈ సమస్యను తీర్చటానికి ఒక మంచినీటి పథకాన్ని, డీఫ్లోరైడ్ స్కీమ్స్‌ను మంజూరుచేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుంది. వెంటనే ఈ స్కీమ్‌లు శాంక్షన్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డాక్టర్ జి. కుతూహలమ్మ: అధ్యక్షా, ఇది రెవెన్యూశాఖా మంత్రిగారికి సంబంధించిన విషయం. చిత్తూరు జిల్లాలో 20 సంవత్సరాలకు పూర్వం ఎస్.సి., ఎస్.టి., బి.సి.లలో 100 నుండి 150 మంది నిరుద్యోగ యువకులను అర్హులుగా గుర్తించి వారికి

భూమి పట్టాలు ఇచ్చారు. వారంతా బ్యాంక్‌లనుండి, ఎస్.సి. కార్పొరేషన్, బి.సి. కార్పొరేషన్‌లనుండి ఋణాలను తీసుకువచ్చి ఆ భూములను అభివృద్ధిచేసుకుని అందులో మామిడితోటలను పండించుకుంటున్నారు. వారి అదృష్టం కొద్దీ స్పెషల్ డ్రైవ్ క్రింద భర్తీచేయబడిన ఎస్.సి., ఎస్.టి. కోటాలో వారికి ఉద్యోగాలు వచ్చాయి. వారికి ఉద్యోగం వచ్చింది కాబట్టి 10, 15 సంవత్సరాలు సాగుచేసుకున్న ఆ భూమిని వెనక్కు తీసుకుంటామని రెవెన్యూ శాఖకు చెందిన ఎమ్.ఆర్.ఓ. వారికి నోటీసులు ఇస్తున్నారు.

ఉ.10.50

కొంతమంది ఉన్నవాళ్లు కోర్టుకెళ్లి స్టేలు తెచ్చుకున్నారు. రెవెన్యూ వాళ్లు చేసింది చాలా అన్యాయం . తెచ్చుకున్న రుణాలు తీర్చుకోవాలి, అంతేగాకుండా పది, పదిహేను సంవత్సరాలు కష్టపడి చేసుకున్న అభివృద్ధి, శ్రమ అంతా నిరుపయోగం అవుతుంది. బాధలకు గురవుతున్నారు. ఇటువంటివి జరగకుండా ఉండేందుకు రెవెన్యూ శాఖకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు పోవాలని కోరుతున్నాను.

డా.పి.సుభద్ర:- అధ్యక్షా, మా అసీఫాబాదు మండలంలో 1996 లో వట్టివాగు ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఎప్పుడో ప్రపోజ్ చేసినది 20 సంవత్సరాలకు కూడా నిర్మాణానికి నోచుకోలేదు. 1998 లో నిర్మాణం పూర్తి చేసుకుని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిగారి చేతుల మీదుగా నీటిని విడుదల చేయడం జరిగింది. అది రూ.85 కోట్లతో నిర్మించబడిన ప్రాజెక్టు . దాని కింద 24వేల ఎకరాలు భూమి సాగు కిందకు వస్తుంది. అంతటి ప్రాజెక్టుకు చెందిన కుడి, ఎడమ కాలువల నిర్మాణంలో అవకతవకలు జరిగి చాలా వరకు నిధులు దుర్వినియోగం అయ్యాయి. మొన్న కురిసిన భారీ వర్షాల వల్ల ఎడమ కాలువకు రెండు, మూడు చోట్ల గండ్లు పడడం వల్ల మొదటి తడవగా వేసిన పంటలకు కూడా నీరు అందలేదు. ఎడమ కాలువ నిర్మాణం సరిగా లేకపోవడం వల్ల ఆవిధంగా జరిగింది, కావున సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు ఎవరైతే వున్నారో వారి మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా కుడి, ఎడమ కాలువల నిర్మాణం జరిగినప్పటికీ సకాలంలో ఫీడర్ కాలువలు నిర్మించక పోవడం వల్ల రైతులు పంట నష్టపోయారు.

డా.ఎం .తిప్పేస్వామి:- అధ్యక్షా, ఇది అనేక మంది నిరుద్యోగులకు సంబంధించిన సమస్య . ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గత పదేళ్లుగా ఖాళీలను భర్తీ చేయకుండా వుండడం వల్ల ఎంతోమంది నిరుద్యోగులు వయోపరిమితిని దాటిపోయారు. సర్వీస్ కమీషన్ రూల్స్ ప్రకారం, జీ.ఓ.ఎంస్ నెం .103 ప్రకారం ప్రతి సంవత్సరం గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 లకు సంబంధించిన పోస్టులను భర్తీ చేయాలి. ఒక వేళ ఆలస్యం అయితే వయసు మీరిన నిరుద్యోగులకు వయోపరిమితి సడలింపు ఇచ్చి, మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీలను భర్తీ చేయాలి. చాలా కాలంగా ఖాళీలను భర్తీ చేయకుండా నిరుద్యోగులకు అన్యాయం చేస్తోంది సర్వీస్ కమీషన్. ఉదాహరణకు గ్రూప్-4 పోస్టులను చూస్తే 1989లో నోటిఫికేషన్ ఇచ్చారు, ఆ తర్వాత 1996లో నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహించిన తర్వాత పేపర్ లీక్ అయిందని ఆ రిక్రూట్‌మెంటును రద్దు చేశారు. మళ్లీ 1998లో పరీక్ష పెట్టారు, కాని ఇంతవరకు వాటి ఫలితాలు వెల్లడి కాలేదు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లేకుండా పోయాయి. చాలామందికి సర్వీస్ కమీషన్ అన్యాయం చేస్తోంది, నిరుద్యోగులను పర్మనెంట్‌గా నిరుద్యోగులను చేస్తోంది. కావున ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సరిగా పని చేసేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.మూలారెడ్డి:- అధ్యక్షా, నేను చెబుతున్న విషయం ఆరోగ్య శాఖామంత్రిగారికి సంబంధించినది. అనపర్తిలో 1994వ సంవత్సరంలో అప్పటికి ప్రైమరీ హెల్త్ సెంటర్‌గా వున్న దానిని 30 పడకల ఆసుపత్రిగా ప్రమోట్ చేస్తూ ఒక జీ.ఓ . జారీ చేశారు. రూ.40లక్షలతో మినిమమ్ నీడ్స్ ప్రోగ్రాము కింద బిల్డింగులను మంజూరు చేసి నిర్మించడం జరిగింది. అయితే

మూడు, నాలుగు సంవత్సరాల నుంచి ఆ బిల్డింగులు ఖాళీగా వున్నాయి, స్టాఫ్ ను ఇంతవరకు ఇవ్వలేదు. కావున స్టాఫ్‌ను ఇచిచ ఆ ఆసుపత్రిని ప్రారంభించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.వెంకట్‌రెడ్డి :- మేడమ్ స్పీకర్, ఇది పంచాయితీరాజ్ శాఖా మంత్రికి సంబంధించిన విషయం . ఎపిపిఎస్‌సి ద్వారా రాజ్యాంగబద్దంగా ప్రభుత్వం కోరితేనే ఎంపికకాబడిన 241 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇష్యూ చేసే విషయం విషయం గురించి చెబుతున్నాను. 9నెలల క్రితం అంటే 12.1.2000 నాడు 241 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సంబంధించి సెలెక్షన్ లిస్ట్‌ను తయారుచేయడం జరిగింది. అయితే వారికి ఇంతకవరకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వలేదు. ఆనాటి నుంచి కూడా వారంతా శాంతియుతంగా, ప్రజాస్వామికంగా పోరాటం చేస్తున్నారు. వారికి ఇంతకుముందు దివంగత పంచాయితీ రాజ్ శాఖా మంత్రి కీర్తిశేషులు మాధవరెడ్డిగారు కూడా పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు కూడా వెంటనే పోస్టింగ్ ఆర్డర్స్ ఇష్యూ చేయడం జరుగుతుందని చెప్పారు. హైకోర్టు ఈ విషయంలో జోక్యం చేసుకుని వెంటనే సెలెక్ట్ అయిన 241 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని ప్రభుత్వానికి క్లియర్ డైరెక్షన్స్ ఇవ్వడం జరిగింది. కావున ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని ఎంపికైన 241 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోర్:- అధ్యక్షా, ఇది ఆరోగ్య శాఖా మంత్రిగారికి సంబంధించిన విషయం . నా నియోజవర్గంలో అత్యంత ప్రతిష్ఠాకరమైన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ వుంది. ఇందులో 1999 వరకు చేసిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్స్ అన్నీ కూడా విజయవంతం అయ్యాయి. అయితే రాజకీయ కారణాల వల్ల అక్కడ వున్న స్పెషలిస్ట్ ఈశ్వర్‌గౌడును ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఆ తర్వాత నాలుగు నెలల వరకు ఒక్క ఆపరేషన్ కూడా జరుగలేదు. ఏప్రిల్,2000 లో 9 ఆపరేషన్లు జరిగితే ఏడుమంది అక్కడికక్కడే మరణించారు, మరో ఇద్దరు హాస్పిటల్‌లోనే వున్నారు. అక్కడ రూ.45 లక్షల విలువ చేసే మిషనరీని ఏవిధంగా ఆపరేట్ చేయాలో డాక్టర్లకు తెలియక పోవడం వల్ల అవి ఐడిల్‌గా పడివున్నాయి. అదేవిధంగా ఈ ఆపరేషన్లు చేస్తే ప్రభుత్వం నుంచి రూ.10లక్షల గ్రాంటు వస్తుంది, అది కూడా ఐడిల్‌గా పడివుంది. అలాగే హాస్పిటల్‌కు రూ.1.5కోట్లతో సి.టి.స్కాన్ మిషన్‌ను శాంక్షన్ చేస్తే, అక్కడ వున్నటువంటి సూపరింటెండెంట్ టెండర్స్‌ను కాల్ ఫర్ చేయడం లేదు. దీనిగురించి ప్రతిసారీ చెబుతుంటే త్వరలోనే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. మరొక విషయం ఏమంటే ఆ హాస్పిటల్‌కు ఒక దారి వుంది. దాన్ని ఇప్పుడు మూసివేయడం వల్ల పేషంట్స్ న్యూ సిటీ నుంచి రావాలంటే ఒక కిలోమీటర్ చుట్టూ తిరిగి రావలసి వస్తుంది, సమయం వృధా అవుతోంది, దీనివల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున నేను చెప్పిన విషయాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి.శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, ఇది ఎక్సైజ్ మినిష్టర్‌గారికి, టూరిజం మినిష్టర్‌గారికి సంబంధించిన విషయం . సికింద్రాబాద్ ఆనంద్ థియేటర్ ప్రాంతంలో యాత్రీ నివాస్ చాలా సంవత్సరాల నుంచి వుంది. యాత్రీ నివాస్ పర్పస్ ఏమిటో నాకు అర్థం కాలేదు. యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన యాత్రీ నివాస్‌ను టూరిజం వాళ్లు, ఎక్సైజ్ వాళ్లు ఏవిధంగా పర్మిషన్ ఇచ్చారో గాని అక్కడ బార్ అండ్ రెస్టారెంట్ నడుస్తోంది. సంబంధిత మంత్రులు పట్టించుకుని ఇమ్మీడియేట్‌గా యాక్షన్ తీసుకోవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

ఉ.11.00

అదే విధంగా పారడైజ్ ప్రాంతంలో ఎక్సైజ్ మంత్రిగారికి సంబంధించింది సిల్వర్ ప్లేట్ అనే రెస్టారెంట్ ఉంటే దాని ప్రక్కన అంబా హోటల్ అని ఉంది. దానికి, దీనికి లింక్ ఉండడం వల్ల ఎక్సైజ్ పర్మిషన్ ఇచ్చిన సంఘటన గురించి మీకు తెలియచేస్తున్నాను. దీని మీద సంబంధిత మంత్రిగారు యాక్షన్ తీసుకుంటారా? అని అడుగుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించడం జరిగింది)

శ్రీ ఎమ్.శిఖామణిః అధ్యక్షా, రెవిన్యూ శాఖామత్యులకు సంబంధించింది. డిఎన్‌డిడి పబ్లిష్ కాలేదు. జిఓ అప్రూవ్ కాలేదు. రైతులకు డబ్బులు ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారు వస్తారని, గురు రాఘవేంద్ర ఫౌండేషన్ వేయాలని, అప్పటికప్పుడు పట్టాలు తయారు చేసి ప్రజల వద్ద నుండి ఎమ్ ఆర్ఓ డబ్బులు వసూలు చేసుకొని సుమారు రెండు సంవత్సరాల నుంచి ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదు. ఇంత ఘోరంగా ఎమ్ఆర్ఓ, తెలుగుదేశం కార్యకర్తలు ఏకమై ప్రతి ఒక్క బెనిఫిషియరీ వద్ద నుండి డబ్బులు వసూలు చేసుకొని ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదు. నా నియోజక వర్గంహెడ్‌క్వార్టర్స్‌లో ఇంతవరకు ఏమి ఇవ్వలేదు. దీని మీద రెవిన్యూ మినిస్టరుగారు యాక్షన్ తీసుకొని ఏమైనా స్పందిస్తారని అడుగుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించడం జరిగింది)

శ్రీ కె. మీనాక్షి నాయుడుః అధ్యక్షా, విద్యాశాఖామంత్రిగారికి సంబంధించిన విషయం . కర్నూలు జిల్లాలో కన్నడకు సంబంధించి 47 టీచర్ పోస్టుల కోసం నోటిఫికేషన్ వేశారు. అందులో ఎస్‌సి, ఎస్‌టి,లకు 21 పోస్టులు కేటాయించడం జరిగింది. గత పది సంవత్సరాల నుంచి ఎస్‌సి, ఎస్‌టి ల వారు కన్నడ టీచర్ పోస్టులకు ధరఖాస్తు చేసుకోవడం కాని, డిఎస్‌సి పరీక్షలకు హాజరు కావడం జరుగలేదు. అందువల్ల చాలా ఇబ్బంది అవుతుంది. నా నియోజక వర్గం కర్నాటక బోర్డర్‌లో ఉంది. ఉర్దూ టీచర్స్‌ను ఏ విధంగా ఫిలప్ చేశారో అదేమాదిరిగా, కన్నడ టీచర్స్‌ను కూడా ఫిలప్ చేస్తే బాగుంటుంది. ఆధోని పట్టణంలో గట్టువీరయ్య గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ ఉంది. ఆ స్కూల్‌కు గట్టువీరయ్య అనే వ్యక్తి చాలా వాల్యుబుల్ స్థలాన్ని దానం ఇచ్చాడు. 40, 50 సంవత్సరాల నుంచి ఒక ఎకరం స్థలంలో 40 మంది గుడిసెలు వేసుకొని ఉన్నారు. 508 జిఓ ప్రభుత్వం అమలు చేసినప్పటి నుంచి మంత్రివర్యులతో, మా జిల్లా మంత్రివర్యులతో , అధికారులతో పట్టాలు ఇవ్వడానికి ప్రయత్నాలు చేశాను. 50 సంవత్సరాల నుంచి పేద వారు ఒక ఎకరంలో 140 మంది ఉంటున్నారు. వారికి పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వానికి డబ్బు ఖర్చు లేదు. 508 జిఓ క్రింద ఇవ్వటానికి, ఫస్టు టర్మ్‌లో ప్రయత్నం చేశాను. రెండవ టర్మ్‌లో కూడా ఒక సంవత్సరం అయిపోయింది. దీని గురించి మంత్రులతో, అధికారులతో చాలాసార్లు మాట్లాడాను. కనీసం ఇప్పటికైనా పట్టాలు ఇప్పించాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించడం జరిగింది)

శ్రీ బి. నారాయణ రెడ్డిః – మేడమ్, మూడు సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలి. దయచేసి అవకాశం ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. మా జిల్లాలో వేరుశెనగ పంట మొత్తం నాశనం అయింది. రైతులకు పండించుకోవడానికి వేరే అవకాశం లేదు. ఉన్నటువంటి పిఏబిఆర్ కెనాల్ క్రింద పర్క్యులేషన్ 18 ట్యాంకులకు నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంది. దానికి 57 కి.మీ. వరకు నీళ్లు వెళ్లడానికి రెడీగా ఉంది. నాలుగు స్లూయిస్‌ల కోసం రు.50లక్షల గ్రాంట్ ఇచ్చి మొత్తం 18 ట్యాంకులు ఫిలప్ చేయడానికి అవకాశం ఉంది. మూడు లేక నాలుగు టిఎమ్‌సిల నీటిని పిఏబిఆర్ కెనాల్‌కు డైవర్షన్ ఆఫ్ ట్యాంక్సు కోసం ఇవ్వాలి. అనంతపురంలో

డ్రింకింగ్ వాటర్ కోసం పిఏపిఆర్ నుంచి గ్రావిటీ ఫోర్సుతో దాదాపు 46 కి.మీ.ల నుంచి వచ్చే అవకాశం ఉంది. ఎలాంటి ఖర్చు లేకుండా కేవలం రు.53కోట్లు హడ్కో వారు శాంక్షన్ చేయడానికి రెడీగా ఉన్నారు. దీనిని క్యాబినెట్ మీటింగులో పెట్టారు. శాంక్షన్ అయితే ఇమ్మీడియెట్‌గా రిలీజ్ చేసుకోవడానికి అవకాశం ఉంది. అలాగే అనంతపురంలో దాదాపు రు. 7కోట్లు శాంక్షన్ చేసి రు.5.29 కోట్లు రిలీజ్ అయిన తరువాత ప్రతి నెల రు.4,69,000 ఇంట్రస్టు క్రింద రికవరీ జరుగుతుంది. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రెవిన్యూ రాకుండా ఇంకా రు.2కోట్లు కంప్లీట్ కాకుండా నిధులు వచ్చే పరిస్థితి ఉంది. అవి రిలీజ్ అయితే కాని రు.8లక్షలు రెవిన్యూ వచ్చే అవకాశం ఉంది. అలా కాకుండా పోతే ప్రతి నెల రు.5లక్షలు ఇంట్రస్టు కట్టే పరిస్థితి ఉంది. అప్పుడే రు.46లక్షలు ఇంట్రస్టు ఇన్‌వెస్ట్‌మెంట్‌లోనే రికవరీ చేసి రిలీజ్ చేసే అవకాశం కలిగింది. అందువల్ల అప్లికేషన్సు వినియోగించుకోవాలంటే ఇంకా అడిషనల్‌గా రు.2కోట్లు గ్రాంటు ఇస్తే తప్ప రెవిన్యూ వచ్చే అవకాశం లేదు. ఇప్పటికే అనంతపురం మున్సిపాలిటీ రు.13కోట్లు అప్పులలో ఉంది. ఇంకా ఈ ఇంట్రస్టు వల్ల సంవత్సరానికి రు.60లక్షలు భారం పడే పరిస్థితి ఉంది. కాబట్టి రు.2కోట్లు రిలీజ్ చేసి కంప్లీట్ చేయాలని, డ్రింకింగ్ వాటర్ కోసం, పిఏపిఆర్‌కు 3,4 టిఎమ్‌సి ల నీరు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించడం జరిగింది)

శ్రీ కె.సత్యనారాయణః అధ్యక్షా, చాలా చోట్ల ఆగస్టులో ఫ్లడ్సు వస్తే, మెదక్ జిల్లాలోని సంగారెడ్డి అసెంబ్లీ నియోజక వర్గంలో మాత్రం జూన్ 30 వ తేదిన అనేక చెరువులు, కుంటలు తెగిపోవడం, ఇళ్లు పడిపోవడం అనేక దుర్ఘటనలు జరిగాయి. ఇప్పటివరకు పది మంది వరకు చనిపోయారు. ఈ ప్రభుత్వం తరపున వారికి నష్టపరిహారం ఎక్కువగా లభించలేదు. అలాగే అనేక గ్రామాలు దిగ్బంధంలో ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చిన సహాయం బ్రీచెస్ కంప్లీట్ చేయడానికి కూడా సరిపోలేదు. ఇరిగేషన్ మంత్రిగారు, పంచాయితీ శాఖా మంత్రిగారు దీని కోసం ఎక్కువ నిధులు కేటాయించి ప్రజలను ఆదుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించడం జరిగింది)

డా. జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం సాంఘిక సంక్షేమ శాఖకు సంబందించిన అంశం . ప్రకాశం జిల్లాలో మూడు రెవిన్యూ డివిజన్లకు సంబంధించి వివిధ వర్గాలకు సంబంధించి 77 గ్రామలకు సంబందిచిన బలహీన వర్గాల వారికి ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయాలని రెవిన్యూ యంత్రాంగానికి అర్జీలు పెట్టుకోవడం జరిగింది. దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగం 416 ఎకరాలు రైతుల నుంచి భూసేకరణ చేసి వారికి పట్టాలు ఇవ్వటానికి ప్రతిపాదనలు తయారు చేసి ఉంచడం జరిగింది. అయితే ఈ భూమి మొత్తం అర్జీలు పెట్టుకున్న పేద ప్రజలకు పట్టాలు ఇవ్వాలంటే దాదాపు రు.2.57కోట్లు అవసరం ఉంది. ఈ రోజు ప్రకాశం జిల్లాకలెక్టర్‌గారి వద్ద దీనికి సంబంధించి రు.57లక్షల నిధులున్నాయి. రైతులకు నష్ట పరిహారం చెల్లించి, ఈ పేద ప్రజలకు పట్టాలు తయారు చేసి ఇవ్వాలంటే రు.2కోట్లు నిధులు అవసరం అవుతాయి. ప్రకాశం జిల్లా కలెక్టరు దీనికి సంబంధించి గవర్నమెంటుకు లెటర్ వ్రాశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రు.2కోట్లు రిలీజ్ చేసి, అట్టడుగు వర్గాల వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించడం జరిగింది)

శ్రీ పి.సాంబశివ రాజు: అధ్యక్షా, ఈ అంశం రెవిన్యూ మినిస్టరుగారికి సంబంధించిన అంశం . నా నియోజక వర్గంలో గుర్ల మండలంలో నాలుగువేల హెక్టార్లకు గాను, 265 హెక్టార్లకు, నెల్లిమర్ల మండలంలో 5200 హెక్టార్లకుగాను 656 హెక్టార్లలో మాత్రమే ట్రాన్స్‌ప్లాంటింగ్ చేయడం జరిగింది. ఇది కూడా సగం మాత్రమే చేయడం జరిగింది.

ఉ.11.10

అందుచేత అక్కడ వున్న వ్యవసాయ కూలీలకు కరువు పనులు ( ప్రారంభించాలని మంత్రిగారిని కోరుచున్నానను . కరెంటు సప్లయి చేయాలని కూడా రెవిన్యూ మంత్రిగారిని , గౌరవ విద్యుచ్ఛక్తి శాఖమంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ సయ్యద్ యూసుఫ్ అలి :- అధ్యక్షా, మీద్వారా పంచాయతి శాఖామాత్యులుగారికి కోరుతున్నాను – ముఖ్యంగా నిజామాబాదు జిల్లాలో 36 మండలాలులో 3 మండలాలు గత 10 సంవత్సరాల క్రితం భూగర్భ జలాలు తక్కువగా వున్నాయని – భూమిలో నీటిమట్టం తక్కువ వుందని ప్రభుత్వం 13 మండలాలలో, 133 గ్రామాలను డార్క్ ఏరియగా ప్రకటించారు . భూమిలో ఏదో నీటిమట్టం పెంచే కార్యక్రమం చేపట్టినా అక్కడ వుండె కోపరేటివ్ బ్యాంకులు, కమ్మర్షియల్ బ్యాంకులు రైతాంగం బోర్లు వేయడాటనికి, మోటార్లు పెట్టుకోవడానికి లోన్సు మంజూరు చేయడం లేదు . రైతులు ఇబ్బంధి పడుతున్నారు . నేను మంత్రిగారితో కోరడం జరుగుతుంది . ఏది అయితే డార్క్ ఏరియాగా ప్రకటించారో అక్కడ వాటర్ షెడ్ ప్రొగ్రామ్ టేకప్ చేయలేదు . పర్కులేషన్ ట్యాంక్సుగాని, అదేవిధంగా సిల్టు రిమూవ్ కార్యక్రమం, చెరువులకు ప్రత్యేక మరమ్మత్తులు చేయవలసిందిగా కోరుచున్నాను . ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు తక్కువగా వున్నాయి . కాబట్టి ఇక్కడ చెట్లు పెంచే కార్యక్రమం చేపట్టి భూగర్భ జలాలు పెంపొంధించాలి అని కోరుచున్నాను .

శ్రీ వి . వేణుగోపాల్‌రెడ్డి :- అధ్యక్షా, ఇది యావత్ ఆంధ్రప్రదేశ్‌లో వున్న ప్రతి రైతు సమస్య . గత 50 సంవత్సరాలుగా ఎప్పుడు కూడా రైతుకు ముఖ్యంగా వర్షాకాలంలో , వరి వేసుకున్న సమయంలో కరెంటు పూర్తిగా ఇచ్చేవారు . కాని ప్రస్తుతం వర్షాకాలంలో కూడా కేవలం 9 గంటలు మాత్రమే ఇస్తున్నారు . పలు ప్రాంతాలలో రెతులు చాలా దీనంగా బొంగురు పోయిన గొంతులతో ఫోన్లు చేస్తున్నారు . అధికారులను సంప్రదించడం జరిగింది . వ్యవసాయానికి కేవలం 9 గంటలు మాత్రమే ఇస్తున్నామని చెపుతున్నారు . చరిత్రలో ఎప్పుడూ కూడా జరగలేదు ఇలా . ఇంతకు ముందు రాయలసీమలో వెనుకబాటు తనాన్ని గురించి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినప్పుడు ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది . కాని, ఇంతవరకు ఎటువంటి సమాధానం రాలేదు . దయచేసి రైతులను ఆదుకోవడానికి – వర్షాకాలంలో కరెంటు ఫుల్‌గా ఇవ్వాలి . సమ్మర్‌లో అయితే అది వేరే విషయం . దీని గురించి ఆలోచించండి? ఇక్కడ కూర్చున్న 290 మంది ఆలోచించవలసిన విషయం . సమ్మర్‌లో కటింగు వుందని, ఇప్పుడు వర్షాకాలంలో ఆదుర్దాతో పంటలు పెట్టుకున్నారు . కరెంటు కోతవల్ల సర్వనాశనం అయిపోతున్నారు . 9 గంటలు ఇస్తే కాదు . దయచేసి, ఇంతకు ముందు వర్షాకాలంలో సప్లయిచేసినట్లుగా కరెంటు సప్లయి చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని డిమాండుచేస్తున్నాను . ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని 24 గంటలు కరెంటు ఇచ్చే విధంగా స్పంధించి ఒక స్టేటుమెంటు ఇవ్వాలని కోరుచున్నాను .

శ్రీ ఎం . అనంతవర్మ :- అధ్యక్షా, గుంటూరు జిల్లా బాపట్ల నియోజకవర్గంలో కొంతప్రాంతం టూరిజం డెవలప్‌మెంటు కావడానికి సదుపాయాలు ఉన్న పరిస్థితి వుంది . కార్తీక మాసంలో లక్షలాది మంది సముద్రంలో , నదీ స్నానాలు చేయడానికి వస్తుంటారు . అదేవిధంగా సాటర్‌డే, సండేలలో - పబ్లిక్ హాలిడేస్‌లో గుంటూరు జిల్లాలోని సూర్యలంకకు ప్రక్క జిల్లాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు ఈ తీర ప్రాంతానికి వస్తుంటారు . సూర్యలంక ప్రాంతంలో ఏర్‌పోర్టు స్టేషన్ కూడా వుందని మీకు మనవచేస్తున్నాను . ఈ బాపట్ల సూర్యలంక కు సంబంధించిన ఆర్ అండ్ బి . రోడుఎపై హెవి ట్రాఫిక్ తిరగడం వల్ల రోడ్డు డామేజి అవుతున్నది . 70 లక్షల రూపాయలతో ఎస్టిమేటు ప్రపోజల్స్‌ను పంపించారు . ఆ రోడ్డును ఇమ్మిడియేట్‌గా శాంక్షన్ చేయాల్సిందిగా కోరుచున్నాను .

శ్రీ ఎన్ . వరదరాజులు రెడ్డి :- పిల్లకాయలకు మిఠాయిలు పంచినట్లు వుంది . ఎందుకమ్మా - ఈ స్పెషల్ మెన్షన్ - మంత్రులు లేరు ....

(అంతరాయం )

శ్రీ ఎం . అనంతవర్మ (బాపట్ల) :- ఈ సూర్యలంక ప్రాంతాన్ని గుర్తించి ప్రత్యేకంగా నిధులు కేటాయించి టూరిజం డెవలప్‌మెంటు చేయాల్సిన అవసరం వుంది కాబట్టి, టూరిజం మరియు ఆర్ అండ్ బి . శాఖ మంత్రులకు మనవిచేస్తున్నాను . ఇమ్మిడియేట్‌గా 70 లక్షల నిధులు కేటాయించి రోడ్డును మరమ్మత్తు చేయాలని కోరుతున్నాను . అన్ని విధాలుగా ప్రాముఖ్యతను సంతరించుకున్నది కనుక అభివృద్ధి చేయాల్సిందిగా పర్యాటక శాఖామాత్యులను కోరుతున్నాను .

శ్రీ ఎన్ . వరదరాజులు రెడ్డి :- అధ్యక్షా, మంత్రులు ఎవ్వరూ లేరు . వరదలు వచ్చి చాలా రోజులు అయింది . విపరీతమైన నష్టం జరిగింది . ఎక్కడ కూడా రాకపోకల సౌకర్యాలు లేవు . కడప జిల్లాకు సంబంధించి 60 - 70 కోట్లు నష్టం జరిగిందని కలక్టరుగారు రిపోర్టు పంపించారు . ఇంతవరకు రు . 6 కోట్లు మాత్రమే ఇచ్చారు . ఇంకా చాలా వరకు గ్రామాలలో బియ్యం ఇవ్వలేదు - కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు . ఇప్పుడు, ఈ వరదల వల్ల రోడ్లమీద బస్సులు తిరిగే పరిస్థితి లేదు .కరెంటు పోల్సు వేయాలి - ట్రాన్సుఫార్మర్లు వేయాలి . నష్టపరిహారం చెల్లించాలి . ఈ మాత్రం పనులకు గవర్నమెంటు నిధులను రిలీజ్ చేయాలి . ఎప్పుడు రిలీజ్ చేస్తుంది . తొందరగా రిలీజ్ చేసి రైతులను ఆదుకోవాలి . చెడిపోయిన రోడ్లు బాగు చేయకపోతే, ట్రాన్సుఫార్మర్లను పెట్టకపోతే, రైతులకు చాలా ఇబ్బంది కలుగుతుంది . అన్నిటికి డబ్బుకావాలి . వెంటనే డబ్బు రిలిజ్‌చేయాలని కోరుచున్నాను .

శ్రీ సిహెచ్ . కృష్ణమూర్తి:- తిరుపతి నియోజకవర్గంలో , తిరుపతి పట్టణంలో విపరీతంగా పెరుగుతున్న జనాభాగాని, యావత్‌ప్రపంచం నుంచి వస్తున్న యాత్రికుల సంక్షేమం గురించి హోంశాఖ మాత్యులకు మీద్వారా తెలుపుతున్నా ను . తిరుపతి పట్టణంలో పోలీసు వ్యవస్థను అప్‌టు డేట్ చేసి, కమిషనరేట్ చేయాల్సిందిగా హోంమంత్రిగారిని కోరుచున్నాను . మునిసిపాలిటీలను కార్పొరేషన్‌లో మెర్జు చేసి, కార్పొరేషన్‌గా ఏర్పాటుచేసి, ఎన్నికలు వెంటనే జరిపించాల్సిందిగా మునిసిపల్‌శాఖమంత్రిగారిని కోరుచున్నాను .

ఉ.11.20

శ్రీ బి. సారయ్య: అధ్యక్షా, హౌజింగ్ విషయంలో అడుగుతున్నాను. మా నియోజక వర్గం మొత్తం అర్బన్‌లో ఉంది. అర్బన్ హౌజింగ్ స్కీము విషయంలో ప్రభుత్వం ఇంత వరకూ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా వరంగల్‌లో బీడీ కార్మికులు

ఎక్కువగా ఉన్నారు. ఇళ్లు లేని వారు చాలామంది వరంగల్‌లో ఉన్నారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు తీసుకుని, గృహాలు నిర్మించే కార్యక్రమం ఉంది. అర్బన్ హౌజింగ్ విషయంలో ఇంత వరకూ పాలసీ మేటర్ ఏదీ తీసుకోలేదు. హైదరాబాదు, వరంగల్ వంటి చోట్ల చాలా సమస్య ఉంది. అర్బన్ హౌజింగ్ స్కీము విషయంలో రాష్ట్ర మంత్రిగారు చెప్పాలని మనవి చేస్తున్నాను.

శ్రీ డి..వి. బాలవర్ధన రావు: మేడమ్, గన్నవరం నియోజక వర్గంలో సగం గ్రామాలు మెట్ట ప్రాంతంలోను, సగం గ్రామాలు డెల్టా ప్రాంతంలోను ఉన్నాయి. మెట్ట ప్రాంతాలలోని 23 గ్రామాలకు తారకరామా ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు, త్రాగు నీరు ఇచ్చే కార్యక్రమ తీసుకోవడం జరిగింది. ఇంకా 6 గ్రామాలకు బ్రహ్మలింగం చెరువు ద్వారా సాగు నీరు ఇవ్వడం జరుగుతోంది. 12 ఎకరాలకు నీరు అందించే ఈ చెరువు, ఆక్రమణలకు గురి అయి, ప్రస్తుతం విస్తీర్ణం తగ్గిపోయింది. ఈ చెరువును అభివృద్ధి చేసి, అక్కడ గల దాదాపు 2,300 ఎకరాలకు సాగు నీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సాగర్ నీరు ఆ చెరువుకు ఇచ్చి, దానిని రిజర్వాయరుగా చేస్తే, సాగునీరు ఇవ్వడమే కాకుండా, పర్యాటక కేంద్రంగా కూడా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. దీనిని డెవలప్ చెయ్యడానికి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. వీరయ్య: అసెంబ్లీ నడుస్తున్న సమయంలోనే జిల్లాలలో గల అభివృద్ధి సమీక్షా సమావేశాలను పెట్టడం ఎంత వరకూ సమంజసం? అంతేకాకుండా మొన్ననే ఈ సభలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. అధికార పక్షంలో ఉన్న సభ్యులు కానీ ప్రతిపక్షాల వారు కానీ ఎవరయినా సరే నియోజక వర్గ ఇన్‌ఛార్జిలుగా ఉన్నారని అన్నారు. అయితే ఆ రోజున చెప్పారు. మా పార్టీ సభ్యులు మాత్రం అధికార దాహానికి ఆశపడి, డయాస్‌ల మీదకు ఎక్కిన సందర్భాలు లేవు. పార్టీని డెవలప్ చెయ్యాలని మాత్రమే ఉన్నాము. అధికార పార్టీకి చెందిన వారు మాత్రం, వాస్తవంగా వారికి అధికారం లేకపోయినా, అధికారిక కార్యక్రమాలలో పాల్గొని, అధికార దుర్వినియోగం చేస్తున్నారు. తప్పకుండా వారి మీద చర్య తీసుకోవలసిన బాధ్యత ఉంది. దీనిపై మీకు పిటిషన్ పంపాము. చందూలాల్ గారు గతంల్పో శాసన సభ్యునిగా చేశారు. రెండు సార్లు ఎం .పిగా చేశారు. ప్రస్తుతం వారికి అధికారం లేకపోయినా డయాస్ మీద ఎక్కి, అధికారిక కార్యక్రమాలలో పాల్గొనరాదని వారికి తెలిసినా, ఆ రకంగా కూర్చుని, పాల్గొనడం అంటే, గెలిచిన శాసన సభ్యులను కించపరచడమే అవుతుంది. అక్కడ గల మా పార్టీ కార్యకర్తలు కానీ, మా పార్టీ శ్రేయోభిలాషులు కానీ అందరినీ కించపరచినట్లు అవుతుంది. దీని మీద తప్పకుండా చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ పిటిషన్‌ను మీకు పంపుతున్నాను.

( గౌరవ సభాపతికి పిటిషన్ సమర్పించడం జరిగింది)

శ్రీ టి. వెంకటరమణా రెడ్డి: మేడమ్, ఒకే సమస్య గురించి అడగమన్నారు. ముఖ్యమంత్రిగారు, ఆర్ అండ్ బి శాఖ వారు చేసిన వాగ్దానాలు, అదే విధంగా మా ప్రాంతంలో గల డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ఏ విధంగా పెండింగ్ ఉన్నాయి అనే విషయం చెప్పాలని అనుకుంటున్నాను. అదిలాబాదు-కరీంనగర్ జిల్లాల మధ్యన ఒక వంతెన గురించి ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారు. అదిలాబాదు నుండి ఒక ఎం .ఎల్.ఎ గారు ఈ వంతెన నిర్మించకపోతే, ఎలక్షన్స్‌లో వోట్లు అడగడానికి రాను అని వాగ్దానం చేశారు. ఈ వంతెన నిర్మించడం వల్ల షుగర్ ఫ్యాక్టరీకి, కేన్ గ్రోయర్స్‌కు ఉపయోగంగా ఉంటుంది. తప్పకుండా దీనిని నిర్మించాలి. కోరుట్ల-సిద్ధిపేట వరకూ రోడ్డును స్టేట్ హైవేగా డిక్లేర్ చెయ్యాలి. అంబర్‌పేట గ్రామం - కట్లాపూర్ మండలంలో వంతెన కట్టాలి. గతంలో ప్రభుత్వం రు. 20 లక్షలు శాంక్షన్ చేసి, దానిని క్యాన్సిల్ చేస్తోంది. మేడిపల్లి నుంచి చందుర్తి వరకు రోడ్డును డెవలప్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ సి.సి. వెంకట రాముడు: అధ్యక్షా, హిందూపూర్ నియోజక వర్గంలో, చినమత్తూరు మండలంలో, టేక్యాడ గ్రామంలో వెనుకబడిన బాలికల కోసం ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకూ పిల్లలకు

పరీక్షలు పెట్టారు. అయితే, స్థలాభావం వల్ల ఇంత వరకూ ఈ సారి అడిషన్స్ జరగలేదు. ఇప్పుడయినా సరే, మించిపోయింది లేదు, త్వరగా అడ్మిషన్స్ చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. రత్నాకర రావు: అధ్యక్షా, బుగ్గారం నియోజక వర్గంలో సమస్య. హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినది. మంత్రిగారు సభలో లేనట్లున్నారు. అక్కడ పి.హెచ్.సి సెంటర్ ఇప్పటి వరకూ లేదు. పెట్టాలని కోరుతున్నాను. అక్కడ మునిసిపాలిటీ ఉంది. వెటర్నరీ సెంటర్ తప్ప హాస్పటల్ సరిగ్గా లేదు, కాంపౌండ్ వాల్ లేదు, వసతులు లేవు. వసతులు కల్పించాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో రాయపట్నం అనే లో లెవెల్ కాజ్‌వే ఉంది. అట్లాగే హనుమకొండ నుంచి రు. 250 కోట్లతో ఒక రోడ్డు వేశారు. వరదలు వచ్చినప్పుడు కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. లో లెవెల్ కాజ్‌వేను హైలెవల్ కాజ్‌వేగా మారుస్తారా? ఈ మధ్యన వరదలు వచ్చి విపరీతంగా ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు చెడిపోయాయి. వాటిని బాగు చేస్తారా?

శ్రీ గుమ్మడి నర్సయ్య: మేడమ్, ఇల్లెందు హాస్పటల్‌లో ఇప్పుడు 25 పడకలు మాత్రమే ఉన్నాయి. ఇది 6 మండలాలకు కూడలి అయిన హాస్పటల్. అక్కడ ఎక్స్‌రే లేదు, కావలసిన మెటీరియల్ లేదు. అంబులెన్స్ లేదు. కావలసిన డబ్బు కేటాయించి, సమకూర్చాలి. 50 పడకల హాస్పటల్‌గా చెయ్యాలని కూడా కోరుతున్నాను. అట్లాగే, జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజి ఒకే భవనంలో ఉన్నాయి. ఇబ్బందిగా ఉంది. డిగ్రీ కాలేజి భవనానికి కావలసిన నిధులు మంజూరు చెయ్యాలని కోరుతున్నాను.

కుమారి అరుణతార(జుక్కల్): రెండు విషయాలు మీ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. హెల్త్‌కు సంబంధించిన ఇష్యూ ఒకటి. మా నియోజక వర్గంలో మద్నూరు మండలంలో గల ఒక పి.హెచ్.సిని రెండు సంవత్సరాల క్రితం సి.హెచ్.సిగా మార్చారు. అప్పటి నుంచి మా జుక్కల్ నియోజక వర్గంలో 30 పడకల హాస్పటల్ చేస్తామని ప్రతిపాదన పంపారు. ఇంతవరకూ దానికి ఎటువంటి కన్‌స్ట్రక్షన్ ప్రారంభం కాలేదు. అక్కడ డాక్టర్స్ కూడా లేరు. మూడు నెలల క్రితం ఒక డాక్టరును నియమించారు. కానీ సిబ్బంది లేక అవస్థగా ఉంది. మాది వెనుకబడిన జిల్లా కనుక హాస్పటల్ సరిగ్గా లేకపోవడం వల్ల ప్రక్కన గల మహారాష్ట్రలోని జిల్లాకు తరలిపోతున్నారు. వెంటనే చర్యలు తీసుకుని, మిగతా సిబ్బందిని కూడా నియామకం చేసినట్లయితే, మా నియోజక వర్గ ప్రజలకు మేలు చేసినట్లు అవుతుందని కోరుతున్నాను.

ఉ.11.30

శ్రీ ఎ. వివేకానంద రెడ్డి:- అధ్యక్షా, నెల్లూరు జిల్లా, నెల్లూరు నియోజక వర్గం గురించి మీ ద్వారా హోం మినిస్టర్ గారికి మెన్షన్ చేసేది ఏమంటే కోట్లాది రూపాయలు అక్రమ మార్గంలో ఆర్జించబడుతోంది. నెల్లూరు జిల్లాలో బోగస్ ఫైనాన్స్ కంపెనీలు విచిత్రమైన ఆకర్షణీయమైన బ్రోచర్స్‌తో దే ఆర్ కమింగ్ ఔట్. ముఖ్యంగా సెల్ ఫిన్, హర్షిణి, బాలాజీ లాకర్స్ ఇవి కాక ఇంకా దాదాపు 13 ఫైనాన్స్ కంపెనీలను ఒక్క సంవత్సరంలో ఎత్తివేయడం జరిగింది. దీనిలో ముంపు వాసులైన పేద రైతాంగం బాండ్స్ తీసుకోవడం జరిగింది. దీనిలో కొన్ని కోట్ల రూపాయలు ఎగకొట్టడం జరిగింది. పేద రైతాంగాం, డాక్టర్లు ఉన్నారు. ముఖ్యంగా నిన్న హోం మినిస్టర్ గారు తమ డిమాండ్‌లో అవినీతి పరులను, అధికారులను నిలేస్తామని చెప్పిన దాని మీద పూర్తి విశ్వాసం ఉంచి అడుగుతున్నాను. ఒక్క సెల్ఫిన్ కంపెనీలోనే కోట్ల రూపాయలు అటు అధికారులు, ఇటు పోలీసు అధికారులు పంచుకోవడం జరిగింది. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. లేకపోతే అసెంబ్లీలో మీ ద్వారా మెన్షన్ చేసిన దానికి రేపు ఇంకో 10 లక్షల రూపాయలు పట్టే అవకాశం ఉంది. కాబట్టి ఖచ్చితంగా దీని మీద చర్య తీసుకోవాలని హోం మినిస్టరు గారిని కోరుతున్నాను. హోం మినిస్టరు గారికి ఆ బ్రోచర్స్‌ను, బాంగ్ పేపర్సును పంపిస్తున్నాను.

(పేపర్లు గౌరవ సభాపతి గారికి అందజేయడమైనది)

శ్రీ కె.అచ్చన్నాయుడు:- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా మిలియాపుట్టి మండలం, దర్బలాపురం గ్రామంలో మహేంద్రతనయ నదిపై ఒక ఆనకట్ట కట్టడానికి ప్రభుత్వం హైడ్రాలిక్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. దాని వల్ల 4 వేల ఎకరాలకు మనం ఇరిగేషన్ సౌకర్యం కల్పించబడుతుంది. మంత్రి గారు జోక్యం చేసుకుని దీనికి డీటెయిల్డ్ ఎస్టిమేషన్ వేసి దీనికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, మీ ద్వారా హోం శాఖా మంత్రి గారికి ఒక విన్నపం చేస్తున్నాను. ట్విన్ సిటీస్, ఆర్ ఆర్ డిస్ట్రిక్ట్‌కు సంబంధించి రిక్రియేషన్ క్లబ్ పేరుతో కొందరు ఇల్లీగల్ యాక్టివిటీస్, అన్ లాఫుల్ యాక్టివిటీస్ గ్యాంబ్లింగ్ జరుగుతున్నది. వాటిలొ కొన్నిటి పేర్లు చెబుతున్నాను. ఎలైట్ క్లబ్, జూబ్లీ హిల్స్, బంజారా క్లబ్, బంజారా హిల్స్, చిరాన్ పోర్ట్, బేగంపేట్, కంట్రీ క్లబ్, క్రిస్టల్ క్లబ్, దాబాస్, హోటల్స్ అన్నీ ఇవి పర్టిక్యులర్‌గా హోం మినిస్టరు గారి కాన్‌స్టిట్యుయన్సీలో ఉన్నాయి. హోం మినిస్టర్ గారు చాలా మంచి వారు అని మంచి పేరు ఉంది. మంచితనం కంటే కఠినత్వం కావాలి. కఠినమైన నిర్ణయాలు కావాలి. రిక్రియేషన్ క్లబ్స్ పేరుతో అనాథరైజ్డ్‌గా ఇల్లీగల్‌గా ఎలాంటి పర్మిషన్స్ లేకుండా లిక్కర్ సేల్ అవుతున్నది. మూడు ముక్కల ఆట ఆడుతున్నారు. నానా గ్యాంబ్లింగ్ యాక్టివిటీస్ చేస్తున్నారు. కాబట్టి హోం మినిస్టర్ గారిని మీ ద్వారా కోరేది ఇది మన రాజధాని పట్టణం. హైదరాబాదుకు కానీ ఎవరికి కానీ మంచి పేరు తేవడం లేదు. ప్రొహిబిషన్ యాక్ట్ అమలులో ఉందా, లేదా? లేకపోతే పోలీసులు తగు చర్య తీసుకుంటున్నారా, లేదా? పోలీసు వారు, ప్రైవేటు యాజమాన్యం వారు కుమ్మక్కు అయ్యారు. కనుక దయచేసి చట్ట రీత్యా చర్య తీసుకోవాలని ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారు, హోం మినిస్టరు గారు, మీరు, మేము అందరమూ ఉండే రాజధానికి చెడ్డపేరు వస్తుంది కాబట్టి వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి శోభాహైమవతి దేవి:- మేడమ్ స్పీకర్, వైజాగ్ నుంచి అరకు వెళ్లే రోడ్ ఘాట్ రోడ్. టూరిజం ప్లేస్. నిత్యం వచ్చే సందర్శకులతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ఆ రోడ్ చాలా వెడల్పు తక్కువగా ఉంటుంది. తరచుగా యాక్సిడెంట్స్ జరగడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఘాట్ రోడ్‌ను వెడల్పు చేయించవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే అనంతగిరి మండలంలో నిమ్మలపాడు ఘాట్ రోడ్. అది కూడా ఆర్ అండ్ బి కి సంబంధించినదే. కనుక దానిని కూడా ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారు హేండోవర్ చేసుకోవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జె. కృష్ణారావు:- అధ్యక్షా, మొట్టమొదటి సారిగా నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియ జేసుకుంటున్నాను. ముఖ్యమంత్రి గారు దత్తత తీసుకున్న మహబూబ్ నగర్ జిల్లా లో రైతుల పరిస్థితి దీనాతి దీనంగా ఉంది. ఇది విద్యుత్ శాఖా మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. 15 రోజులు, నెల రోజులు గడచినా కూడా రిపేర్స్ చేయడం కానీ, రీప్లేస్ చేయడం కానీ జరగడం లేదు. ఒక్క గ్రామం అని కాకుండా అన్ని చోట్లా పరిస్థితి అలాగే ఉంది. ముఖ్యంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో చాలా చోట్ల ట్రాన్స్‌ఫార్మర్స్ లేక రంతుల పంటలు ఎండిపోయి రైతుల పరిస్థితి భయంకరంగా ఉంది. అంతే కాకుండా లో వోల్టేజీ కారణంగా గతంలో ఏదైతే రెగ్యులరైజేషన్ చేసిన తరువాత కూడా వాటికి అవసరమైన సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వకపోవడం మూలాన చాలామంది రైతులు కొన్ని వేల రూపాయల పంట నష్ట పోతున్నారు. గతంలో మీరు రైతులకు నష్టపరిహారం క్రింద రు.100, 200, 500, 1000 లు చెల్లించడం జరిగింది. ప్రభుత్వం ఆ విధంగా నష్ట పరిహారం చెల్లించకపోయినా ఫర్వాలేదు. రైతులు వారి బ్రతుకు వారు బ్రతకడానికి సరయిన నిష్పత్తిలో అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్స్, లో వోల్టేజీ లేకుండా ఇస్తే బాగుంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి రైతుల దయనీయమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అనవసరమైన పథకాలకు బదులు అవసరమైనవి ఇచ్చి ముఖ్యంగా పవర్ సప్లయ్, ట్రాన్స్‌ఫార్మర్స్ కానీ అవసరమైన నిష్పత్తిలో ఇస్తే బాగుంటుంది అని ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను. గత నాలుగు సంవత్సరాల క్రితం 130 కెవి సబ్‌స్టేషన్‌కు ఫౌండేషన్ వేయడం జరిగింది. ఆ సబ్‌స్టేషన్ పూర్తి చేస్తారా? లేకపోతే వేసిన స్టోన్ తీసి వేస్తారా? ముఖ్యమంత్రి గారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా. కె. రేవతీ పతి:-మేడమ్, నా నియోజక వర్గంలో మద్ది వలస రిజర్వాయర్‌కు 1975 లో ఫౌండేషన్ వేయడం జరిగింది. 1998 వరకు 23 సంవత్సరాలు రైతులు ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందా, పూర్తి కాదా అనే పరిస్థితిలో అక్కడ పర్మనెంట్‌గా ఉండడం, ఖాళీ చేయలేని పరిస్థితిలో 23 సంవత్సరాలు గడచింది. దాని తరువాత 1998 లో దానికి పూర్తి నిధులు ఇచ్చి ప్రాజెక్టు పూర్తి కావాలనే సంకల్పంతో నిధులు రిలేజ్ చేయడం జరిగింది. కాని ఇప్పటికి కూడా సబ్‌మర్జ్‌డ్ విలేజెస్‌లోని రైతులకు సంబంధించి ల్యాండ్స్ కానీ ఊళ్లు కానీ మునిగిపోతున్నాయి. హౌసెస్‌కు సంబంధించి నిధులు కానీ, ఇంతవరకు కాంపెన్సేషన్ కానీ చెల్లించడం జరగలేదు. ప్రాజెక్టు చూస్తే పూర్తి కావచ్చింది. రెండు, మూడు నెలల్లో ఊళ్లు ఖాళీ చేసి పోవాలి అని అధికారులు అక్కడ దండోరా వేయడం జరుగుతోంది. వారికి సంబంధించి తక్షణమే కాంపన్సేషన్ చెల్లించవలసినదిగా రెవిన్యూ మినిస్టర్ గారిని, ముఖ్యమంత్రి గారిని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసినదిగా తమరి ద్వారా కోరుకుంటున్నాను. అలాగే ఉత్తరాంధ్ర జిల్లాలకు విశాఖపట్నంలో ఆంధ్ర మెడికల్ కాలేజీ ఉంది. కె.జి.హెచ్ ఉంది. అక్కడ రెండు యూనిట్లు ఉండేవి. 1985 లోనో 1987 లోనో థర్డ్ యూనిట్ శాంక్షన్ చేయడం జరిగింది. ఆ థర్డ్ యూనిట్‌ను ఉస్మానియా హాస్పిటల్‌కు తరలిస్తున్నారని అక్కడ తెలియజేస్తున్నారు. అలాంటి తరలింపు లేకుండా మూడు యూనిట్స్ ఆంధ్ర మెడికల్ కాలేజీలో కె.జి.హెచ్‌లో కంటిన్యూ చేయవలసిందిగా తమరి ద్వారా హెల్త్ మినిస్టర్ గారికి తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఉ.11-40

శ్రీ కె. ప్రభాకరరెడ్డి:- అధ్యక్షా, చిత్తూరు జిల్లా పడమటి ప్రాంతాలలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని వున్నాయి. వేరుశనగ పంట పైన పూర్తిగా రైతులు ఆధారపడి వున్న తరుణంలో మొవ్వ తెగులు (బూడిదరోగం తెగులు అంటారు) వచ్చి పంట పూర్తిగా రైతు చేతికి వచ్చే పరిస్థితే లేకుండా పోయింది ఒక నెల రోజుల నుంచీ వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఏదో కొంచెము లైట్ సాయిల్‌లో అయినా పంట వస్తుందనుకుంటే దానికి తెగులు వచ్చి పూర్తిగా నాశనం అయిపోయే పరిస్థితి వచ్చింది. మొన్న ముఖ్యమంత్రిగారి దృష్టికి అనంతపురం, కర్నూలు జిల్లా పరిస్థితులు సభ్యులు తీసుకురావడంతో వారు స్పందించి అ జిల్లాలను సందర్శించి వచ్చారు. చిత్తూరు జిల్లా వారి స్వంత జిల్లా అయినప్పటికి కూడా ఇంతవరకు మేము వారి దృ ష్టికి తీసుకురాలేకపోయాము. అనంతపురం, కర్నూలు జిల్లాల కంటే కుడా చిత్తూరు జిల్లా పడమటి ప్రాంతాలు వంద శాతం వరస్ట్ కండిషన్‌లో వున్నాయి. పూర్తిగా ఎడారి ప్రాంతం అయ్యే పరిస్థితి వున్నది. పంటలు పోయాయని రైతులు వలసపోవడానికి ప్రారంభించారు. అందుచేత రైతులకు ఏదైనా కరువు పనులు కొద్ది రోజులైనా కల్పించి వలస పోకుండా చేయాలనేది నా కోరిక. రెండవది ఈ పంటల మీద రిపోర్ట్స్ తెప్పించుకుని రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఆ ప్రాంత రైతులు పూర్తిగా లిఫ్ట్ ఇరిగేషన్ మీద ఆధారపడి వున్నారు. విద్యుత్ విషయంలో కేవలం లాస్ట్ పాయింట్ అయినందువలన లో ఓల్టేజ్ ప్రాబ్లం చాలా ఎక్కువగా వున్నది. రైతులు కేవలం లిఫ్ట్ మీదనే ఆధారపడుతున్నారు కాబట్టి కందుకూరు, కురకాయలకోట మొదలగు ఏరియాలలో శాంక్షన్ అయిన సబ్ స్టేషన్స్‌ను త్వరగా పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. నిన్న కూడా ముఖ్యమంత్రిగారు కర్నూలు, అనంతపురం వెళ్లినప్పుడు హెలిపాడ్‌లో వుండి రిపోర్టు తెప్పించుకుందామని చెప్పారు కానీ చిత్తూరు జిల్లా ప్రసక్తే ఆయన తీసుకురాలేదు, కాబట్టి నేను తమ ద్వారా చెప్పేది ఏమిటంటే చిత్తూరు జిల్లాకు సంబంధించిన రిప్పోర్టు కూడా తెప్పించుకొని అక్కడి రైతులను కుడా ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రాజశేఖరరెడ్డి:-అధ్యక్షా ,అవకాశము ఇచ్చినందుకు ధన్యవాదాలు. పుత్తూరు పట్టణంలో హాస్పటల్ చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నది. ప్రతి నియోజక వర్గంలోని హాస్పటల్‌ను అప్‌గ్రేడ్ చేశారు. పుత్తూరు పట్టణంలో కూడా 50 పడకల హాస్పటల్ అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం దగ్గర వున్నదా? లేకపోతే అలాంటి ప్రతిపాదన చేయవలసినదిగా

ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. రెండవది డిగ్రీ కాలేజీలలో కంప్యూటర్ సైన్స్ చాలా కాలం నుంచీ వున్నది కానీ కంప్యూటర్స్ లేవు. దానికి తగిన వసతులు, బిల్డింగ్స్ కూడా లేవు. వాటిని కూడా ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ ఎం. హనుమంతరావు:- గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో ఆగస్టు నెలలో 15 రోజులుగా కురిసిన భారీ వర్షాల వలన మంగళగిరి, రేపల్లె, బట్టిప్రోలు, ఐలవరం గ్రామాలలోని చేనేత పారిశ్రామికులు చాలా నష్టాలకు గురి అయ్యారు. వాళ్లందరికి 10 కిలోల బియ్యం నష్టపరిహారం క్రింద ఇస్తామని చెప్పడం జరిగిందే తప్ప ఈ రోజు వరకు ఇవ్వలేదు. లోగడ ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు ప్రతి ఒక్క కార్మికుడికి బియ్యం పంపిణీ చేశారు. అలాగే నష్ట పరిహారం క్రింద ఎంతో కొంత ఇవ్వడం జరిగింది. మంగళగిరిలో ఎన్యూమరేషన్ అధికారులు వచ్చి కొద్దిగా ఎన్యూమరేషన్ చేసి 1200 మందికి ఇవ్వడం జరిగింది. మంగళగిరిలో నాలుగువేల మగ్గాలు వున్నాయి. అందుచేత నష్టపోయిన ప్రతి కార్మికుడికి సహాయం అందజేయాలని కోరుతున్నాను.

డా. డి. శివరాం:-మేడమ్ స్పీకర్ నేను ప్రస్తావించదలచుకున్న విషయం వ్యవసాయ శాఖామాత్యులకు సంబంధించినది. గత సంవత్సరంగా పొగాకు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారి చొరవతో వారి ప్రొడ్యూజ్‌కు సరైన ధర రావడం జరిగింది. అయితే వ్యాపారస్థుల కుట్రతో, వ్యాపారస్థుల దోపిడీ విధానంతో రైతులను దెబ్బతీయడం కోసం ఈ సంవత్సరం రైతుల దగ్గర 40 మిలియన్ల పొగాకు కొనకుండా మిగిలిపోయి వున్నది. ఈ పరిస్థితిని దృష్టిలో వుంచుకుని క్రాప్ హాలిడే కోసం రైతులందరు కోరారు. టొబాకో బోర్డు వారు కాపాడలేమని నిర్ణయం చేశారు. దీని మీద ప్రభుత్వం దగ్గర నుంచి సరైన స్టేట్‌మెంట్ రావాలి. సరైన విధానముగా చెప్పకపోతే వ్యాపారస్థులు రైతాంగాన్ని చాలా కన్‌ఫ్యూజ్ చేసే అవకాశం వున్నది. ఇప్పటికే వ్యాపారస్థులు చాలా రకాలుగా రైతులను ప్రలోభపెట్టడాలు జరుగుతున్నవి. అలాగే అక్క..డికక్కడ ఒక్కొక్క రైతును తీసుకువెళ్లి వాళ్ల చేత దొంగ పంట వేయించడం, నారు పోయించడం ఇలాంటివి జరుగుతున్నది. ఈ విషయం మీద ఇక్కడైనా కానీ, లేదా పేపర్స్ ద్వారా కానీ, ప్రభుత్వం ముఖ్యంగా వ్యవసాయశాఖా మాత్యులు నిర్ద్వందంగా ప్రకటించాలి. ఎక్కడైనా సరే దీనికి వ్యతిరేకంగా జరిగితే వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది, వ్యాపారస్థులు ఎవ్వరైనా సరే దీనికి అన్యాయం చేయడం జరిగితే వారి మీద కూడా పూర్తి స్థాయిలో శిక్ష వేయడం జరుగుతుందనే విషయం వ్యవసాయ శాఖా మాత్యులు చెప్పాలని, వారు ఖచ్చితంగా ఈ విషయంలో స్పదించరాలని కోరుకుంటున్నాను. ఇది యావత్తు ఎక్కడెక్కడి జిల్లాల రైతులకు సంబంధించిన విషయం . వ్యవసాయ శాఖా మాత్యులు ఇక్కడే వున్నారు గనుక వెంటనే స్పందించి దీని మీద క్లియర్ స్టేట్‌మెంట్ ఇవ్వవలసినదిగా కోరుకుంటున్నాను.

డా. జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, మేము ప్రస్తావించే విషయం సాంకేతిక విద్యా శాఖా మాత్యులకు సంబంధించినది. రాష్ట్రంలో సాంకేతిక విద్య అందరికి అందుబాటులో వుండాలనే ఉద్దేశ్యంతో ప్రతి రెవిన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లో ఒక ఇంజనీరింగ్ కళాశాల ను మంజూరు చేయడం జరిగింది. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు 9 ఇంజనీరింగ్ కళాశాలలు మంజూరైతే ఆ ఇంజనీరింగ్ కళాశాలలు సంబంధిత రెవిన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్స్‌కు 5 కిలోమీటర్ల పరిధిలో ఎస్టాబ్లిష్ చేయాలనే నిబంధన వున్నా కూడా ఈ నాడు అన్ని ఇంజనీరింగ్ కళాశాలలు కూడా జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోనే నడుస్తున్నాయి. అలాంటి ఇంజనీరింగ్ కళాశాలలను నిబంధన ప్రకారంగా రెవిన్యూ డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వ్యవసాయ శాఖా మాత్యులకు ఒక చిన్న మనవి. ఈనాడు మూడవపంట అయిన కత్తెర పంటకు (వరికి) గిట్టుబాటు ధర లేదు. ఒక క్వింటాల్ రు. 400 ల చొప్పున కొనడానికి కూడా వారు ముందుకు రావడం లేదు. అందుచేత దయచేసి రైస్‌కు గిట్టుబాటు ధర పెంచవలసినదిగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. గోపాలరావు:- అధ్యక్షా, ఇది రోడ్డు భవనాల శాఖకు సంబంధించిన సమస్య. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతమైన మా కొత్తూరు నియోజక వర్గంలో 1996వ సంవత్సరంలో నాబార్డు స్కీము క్రింద కొత్తూరు నుంచి బదిరి వరకు సుమారు రు. 80 లక్షల విలువగల తారు రోడ్డు మంజూరైంది. రోడ్డు పని చేసే కాంట్రాక్టరు సకాలంలో పని చేయనందువలన ఆయనకు ఒక లక్ష రూపాయలు ఫైన్ కూడా వేశారు. అయినప్పటికి ఆ కాంట్రాక్టర్ ఆ రోడ్డు పని చేయడానికి శ్రద్ధ చూపడం లేదు. ఇకా ఆ కాంట్రాక్టర్‌నే కొనసాగిస్తున్నారు. కాబట్టి ఆ కాంట్రాక్టర్‌ను తొలగించి మరల రీ టెండర్ పిలిచి తొందరగా రోడ్డు పని కాడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా రోడ్డు భవనాల శాఖా మాత్యుల దృష్టికి ఈ సమస్యను తీసుకువస్తాను.
ఉ.11.50

శ్రీ యన్. గోపాలరావు: అధ్యక్షా, సూర్యాపేట మునిసిపాలిటీ పరిధిలో వ్యవసాయ మార్కెట్ వుంది. గత రెండు రోజులుగా ప్రజలు బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మార్కెటింగ్ యార్డ్‌లో అవకతవకలు జరిగాయని మార్కెటింగ్ శాఖ మంత్రిగారికి దరఖాస్తు యిచ్చాము. మేము, మా పార్లమెంట్ సభ్యులు,వర్తకులు, రైతులు అందరం కలిసి పి టిషన్ యిచ్చాము. దానిపై ఎంక్వయిరీ చేయకుండా అడిషనల్ మార్కెట్‌ను ఖరీదు చేశారు. గత మూడు రోజులుగా సూర్యాపేట పట్టణం మొత్తం బంద్ జరుగుతోంది. చర్య తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం . వెంకటసుబ్బయ్య: అధ్యక్షా, మా నియోజకవర్గంలో రు. 50 లక్షల శ్కాం జరిగింది. సంవత్సరం క్రితం జాయింట్ రిజిస్ట్రార్ హైదరాబాదునుండి వచ్చి ఎంక్వయిరీ చేశారు. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ వారు రికార్డ్సు తీసుకువెళ్లారు. రు. 35 లక్షలు ప్రభుత్వపు సొమ్ము, రు. 15 లక్షలు సొసైటీ సొమ్ము, సభ్యులకు చెందినది, అధికారులు, సొసైటీ వారు కలిసి స్వాహాచేయడం జరిగింది. ఇందులో పెద్ద కుంభకోణం జరిగింది. ఇది పేపర్‌లో కూడా ప్రముఖంగా రావడం జరిగింది. దీనికి సంబంధించి ఎంక్వయిరీ చేసి దుర్వినియోగం చేసిన వారిని శిక్షించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, ఇది మెడికల్ అండ్ హెల్త్ మినిష్టర్ గారికి సంబంధించిన యిస్యూ. కలిగిరిలోని అప్‌గ్రేడెడ్ పిహెచ్‌సికి ప్రభుత్వం రు. 44 లక్షలుశాంక్షన్ చేసింది. ఎలక్షన్స్‌కు ముందు ఐదుగురు మంత్రులు వచ్చి అట్టహాసంగా ఓపెన్ చేశారు. కానీ దానికి ఇంతవరకు ఎక్విప్‌మెంట్ యివ్వలేదు. ముగ్గురు డాక్టర్లను యివ్వవలసి వుండగా యింతవరకు పోస్ట్ చేయలేదు. తరిగొండ విలేజ్‌లో '' యస్‌యల్‌ఆర్ గోపాల్‌చంద్ ట్రస్ట్ ''కు రు. 30 లక్షలు డొనేట్ చేసి హాస్పిటల్ కట్టి ఒక్క సంవత్సరం అయింది. అక్కడ పిహెచ్‌సి యిమీడియేట్‌గా శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. దయచేసి రిప్లయ్ యివ్వవలసిందిగా ఆరోగ్యశాఖ మంత్రిని కోరుతున్నాను.

శ్రీ జె. బాబాజీరావు: అధ్యక్షా, నాది పశ్చిమగోదావరి జిల్లాలోని గోపాలపురం నియోజకవర్గం . మాది మెట్ట ప్రాంతం . అక్కడ ప్రధానపంట పొగాకు. ఇటీవల కొన్ని కారణాల వల్ల క్రాప్ హాలిడే డిక్లేర్ చేయడం జరిగింది. ఇందువల్ల చిన్న సన్నకారు రైతులు, రైతు కూలీలు చాలా యిబ్బందులు పడుతున్నారు. అందువల్ల క్రాప్ హాలిడేను క్యాన్సిల్ చేయవలసిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా అక్కడ కరువు పనులు చేపట్టవలసిందిగా తమద్వారా కోరుతున్నాను. రైతు కూలీలు చాలా కష్టాలు పడుతున్నారు. తినడానికి తిండిలేక యిబ్బందిపడే పరిస్థితులు వున్నాయి. నా నియోజకవర్గంలో అతి ప్రధానమైన
రెండు కాల్వలు వున్నాయి. ఒకటి కొవ్వాడ కాల్వ, రెండవది ఎర్రకాల్వ . వీటికి మరమ్మత్తులు చేయడానికి యుద్ధప్రాతిపదిక మీద ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఇది సివిల్ సప్లయ్స్ మంత్రిగారికి సంబంధించిన యిస్యూ. రాష్ట్రంలో వేలాదిగా వున్న రైస్ మిల్స్‌లో బియ్యం నిల్వలు పేరుకుపోయాయి. రైతుల నుండి ధాన్యం కొనుగోలు లేక, రైతులకుగిట్టుబాటు ధర లేక యిబ్బందులు పడుతున్నారు. గతంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి ఎపి సివిల్ సప్లయ్స్ వారు రు. 15 అధికంగా చెల్లించి కొనుగోలు చేసేవారు. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువచ్చాము. ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ వారు మిల్లర్లనుండి రు. 15 అధికంగా చెల్లించి బియ్యం కొనుగోలు చేయవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల ధాన్యానికి గిట్టుబాటు ధర లభిస్తుంది. అందువల్ల పై యిస్యూ పరిశీలించవలసిందిగా సివిల్ సప్లయ్స్ మంత్రిగారిని కోరుతున్నాను.

**SMT.R.SHOBHA:** Madam Speaker, in Madanapalle constituency thirteen years ago a foundation stone has been laid for the establishment of "Autonagar". But so far no action has been taken on it. In regard to body building industry the Madanapalle is supposed to be the first and foremost in Rayalaseema region itself.

Through you, I request the Government to take necessary action on it so that around two thousand people will be benefitted by it. Thank you madam for giving me this opportunity.

శ్రీ బి. సత్యారావు: అధ్యక్షా, ఇది పరిశ్రమలకు సంబంధించిన యిస్యూ. భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు 1999-2000 సంవత్సరానికి సుమారు రు. 3,577 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. తద్వారా 70,218 మందికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. అనేక మందిగా ఉద్యోగావకాశాలు కల్పిస్తారనే ఆలోచన బాగానే వుంది. ఒకసారి చూసినట్లయితే అనేక పరిశ్రమలు మూతపడుతున్న విషయం మనందరికీ తెలుసు. ప్రభుత్వం నుండి రాయితీలు పొందుతూ కూడా పరిశ్రమలు మూతపడుతూ వుంటే మన ఆలోచన ఎంతవరకు సఫలీకృతం అవుతుందనేది ఆలోచించాలి. ఉదాహరణకు విజయనగరం జిల్లా, కొత్తవలసలో గోల్డ్ స్టార్ కంపెనీ వుంది. కంపెనీ పెట్టిన ఏడాది కాలంలో దాన్ని మూతపెట్టే స్థితికి తెచ్చారు. అక్కడున్న రెండు, మూడు గ్రామాల రైతులు తమకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో తమ భూములను నామమాత్రపు ధరకే వారికి యిచ్చారు. వారికి అటు భూములు లేక, ఇటు ఉద్యోగాలు లేక రెంటికి చెడ్డ రేవడిలాగా తయారయినారు. పరిశ్రమలు మూతపడడంవల్ల ఈ రాష్ట్రంలో ఎంతమంది నిరుద్యోగులుగా మారుతున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను. ప్రగతి పథంలో పరిశ్రమలను ముందుకు తీసుకుపోతామని అంటున్నారు. మూతపడ్డ పరిశ్రమలను పునరుద్ధరించే విషయం తెలియజేయవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. ముఖ్యంగా షుగర్ యిండస్ట్రీకి సంబంధించి ఒక విషయం మనవి చేస్తాను. పారిశ్రామిక వేత్తలకు డబ్బు యిచ్చి , సబ్సిడీలు యిచ్చి , పన్నులకు రాయితీలు కూడా యిస్తామని చెబుతున్నారు. కానీ షుగర్ ఫ్యాక్టరీస్ వషియంలో ఈవిధంగా ఎందుకు చేయడంలేదు? 1994 వరకు షుగర్ ఫ్యాక్టరీస్‌కు సంబంధించి కొనుగోలు పన్ను రు. 20 వుండేది. 95లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాన్ని రు. 90కి పెంచారు. ఈ రకంగా ఫ్యాక్టరీస్ నుండి కొనుగోలు పన్ను వసూలు చేయడంవల్ల ఫ్యాక్టరీస్ మూతపడుతున్నాయి. ప్రస్తుతం రు. 60 కొనుగోలు పన్నుగా వసూలు చేస్తూ అందులో రు. 20 రైతులకు రాయితీగా ప్రకటించారు.

మ.12.00

దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు ఒక్క పైస కూడ నష్టం లేదని మంత్రిగారు చెపుతున్నారు.

శ్రీ వి. వేణుగోపాల్‌రెడ్డి : మేడమ్ స్పీకర్‌గారు, నా అంశం మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌కు సంబంధించినది. మా కావలి పట్టణంలో దాదాపు లక్ష మంది జనాభా ఉంది అక్కడ ఉన్న 30 పడకల ఆసుపత్రి స్థాయిని 100 పడకల ఆసుపత్రిగా మారుస్తూ, దాదాపు 2 కోట్ల 75 లక్షల రూ .ల వ్యయంతో ఆసుపత్రిని నిర్మించడం జరిగింది. అయితే బిల్డింగ్ రెడీ అయి రెండు నెలలు

గడుస్తున్నా, , డాక్టర్సను గాని, పరికరాలను గాని ఈ రోజువరకు అందచేయలేదు. దయచేసి వెంటనే ముగ్గురు సివిల్ సర్జన్సను అక్కడ అపాయింట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. పాపారావు: నా నియోజకవర్గం అయిన సిరిసిల్ల హెడ్‌క్వార్టర్స్‌లో దాదాపు 75 శాతం మంది పవర్‌లూమ్స్ మీద మరియు హ్యాండ్‌లూమ్స్ మీద ఆధారపడి జీవించే కార్మికులే. నెలకు ఇద్దరు, ముగ్గురు కార్మికులు ఆత్మహత్యలు చేసుకొంటూ ఉంటారు. వారు తయారుచేసే బట్టలకు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల ఈ పరిస్థితి దాపురిస్తున్నది. ఇక్కడకు సంబంధిత మంత్రిగారు వచ్చి స్వయంగా ఈ పరిస్థితిని అధ్యయనం చేయవలసిందిగా గతంలో కోరడం జరిగింది. అదే విధంగా దక్షిణ కాశీగా రూపొందిన వేములవాడలో ఒక ఫైర్ స్టేషన్ లేకపోవడం వల్ల అక్కడ ఇళ్లు కాలిపోతున్నాయి. సిరిసిల్ల నుండి ఫైర్ ఇంజన్ వచ్చేసరికి అక్కడ ఇళ్లు కాలిపోతున్నాయి. కాబట్టి ఈ విషయంలో హోంమినిస్టర్‌గారు వెంటనే వేములవాడడలో ఒక ఫైర్ స్టేషన్ శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, మా పెదపల్లి పటణంలో బస్ డిపోను ఏర్పాటు చేయవలసిందిగా గతంలో ట్రాన్స్‌పోర్టు మినస్టర్‌గారిని అనేకసార్లు కోరడం జరిగింది. అక్కడ డిపోలేక దాదాపు 35 కి.మీ దూరం నుండి బస్సులు ఇక్కడకు వచ్చి వెళ్లవలసి వస్తున్నది ఇక్కడ డిపోను ఏర్పాటు చేసినట్లయితే దాదాపు 10 మండల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, వెంటనే ఒక బస్సు డిపోను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.చంద్రశేఖర్: అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఎపెక్స్ కంపెనీ ఉంది. ఆ కంపెనీ వాళ్లు ఇల్లీగల్‌గా క్వారీయింగ్ చేస్తున్నారు. దాని చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలకు చెందిన రైతులకు చాల ఇబ్బంది గా ఉంది. గతంలో మంత్రిగారు కూడ ఆ కంపెనీని విజిట్ చేయడం జరిగింది. క్వారీయింగ్ కొరకు డెనమైట్లు పేల్చడం వల్ల దాని చుట్టుప్రక్కల ఉండే ఇళ్లు అన్నీ క్రాక్స్ ఇస్తున్నాయి. వెంటనే ఆ కంపెనీ మీద యాక్షన్ తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

**MS.DELLA GODFRAY:** Madam Speaker, I would request the Hon'ble Minister for Minorities Welfare, Municipal Administration and Urban Development to ensure that required number of Graveyards for christian community since they are very short in the city of Hyderabad. The existing Graveyards have become overcrowded and posing a very big problem for the christian community. I request the Hon'ble Minister to provide for adequate place for Graveyards in the city as well as in the areas where christians stay predominantly.

Secondly, due to the recent heavy rain fall in the city the compound walls of the Narayanaguda Graveyard have collapsed. I would request the Hon'ble Minister to kindly look into this matter and walls may be raised in place of damaged ones.

When I last visited Vijayawada I found the problem of Graveyards for the christians who were staying there. I represented the matter to the Collector, Krishna but so far the same has not been taken into consideration. I request that the required place may be provided for Graveyard in Vijayawada and Hyderabad too. Also there are no facilities for drinking water in the Graveyards. I would also appreciate if drinking water is provided.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, మొన్న వచ్చిన వరద బీభత్సం వల్ల కరీంనగర్ జిల్లాలో ముఖ్యంగా నా నియోజకవర్గం అయిన మంథని నియోజకవర్గంలో చాల పెద్దఎత్తున నష్టం వాటిల్లింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఫ్లడ్ రిలీఫ్ కింద 4 కోట్ల రూ.లు గ్రాంట్ శాంక్షన్ చేశారు. అయితే అక్కడ యాక్చ్యువల్‌గా 30 కోట్ల రూ.ల వరకు నష్టం జరిగింది. కాబట్టి ఈ 4 కోట్ల రూ.లు ఏ

మాత్రం సరిపోవు. నేను గౌ.ముఖ్యమంత్రిగారిని, రెవెన్యూ మినస్టర్‌గారిని కోరేదీ, ఆ ప్రాంతాలన్నింటిని విజిట్ చేసి, ఆ ప్రాంత వాసులకు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వవలసిందగా కోరుకొంటున్నాను. అదే విధంగా ముంపుకు గురైన ప్రాంతాల్లో అక్కడి వారిని రిహాబిలిటేట్ చేసేందుకు రెవెన్యూ సిబ్బంది ఇప్పటివరకు ఏ చర్య చేపట్టలేదు. అయితే, మంత్రివర్యులు పెద్దిరెడ్డిగారు ఈ ప్రాంతాలన్నింటిని సందర్శించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేసుకొంటున్నాను. మాది మారుమూల ప్రాంతం . ఈ ప్రాంతాన్ని గౌ.ముఖ్యమంత్రిగాని, సంబంధిత మంత్రులు గాని స్వయంగా విజిట్ చేయాలని కోరుకొంటూ, కనీసం 30 కోట్ల రూ .లు అయినా నష్టపరిహారం రిలీజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం .వి.వి.సత్యనారాయణ: అధ్యక్షా, చింతపల్లి వద్ద 200 గంధం చెట్లు మాయమయ్యాయి. ఈ 200 చెట్లుకూడ ఎం .పి.డి.ఓ, ఎం .ఆర్.ఓ ఆఫీసు, సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసు ల ముందే ఉన్నాయి. ఫారెస్టు డిపార్టుమెంట్ వాళ్లు ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు . దీని మీద వెంటనే సంబంధిత డిపార్టుమెంట్ వాళ్ల మీద, అట్లాగే ఈ గంధం చెట్లను మాయం చేసిన స్మగ్లర్ మీద యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, ఇది లక్షలాది మంది బీడీ కార్మికులకు సంబంధంచిన అంశం . ఇ ది కార్మిక శాఖ కు సంబంధంచినది. అధ్యక్షా, రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణా జిల్లాలు అయిన ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో లక్షలాది మంది మహిళలు బీడీ పరిశ్రమ పై ఆధారపడి జీవిస్తున్నారు. ఈనాడు ప్రభుత్వం మినీ సిగరెట్లను ప్రోత్సహించడంతో బీడి పరిశ్రమకు విఘాతం కల్గుతున్నది. ఇంకొక వైపు ఈ బీడి పరిశ్రమకు చెందినటువంటి యాజమాన్యం బీడీ తయారీకి ఉపయోగించేటటువంటి తునికాకును సరిపోయేంత స్థాయిలో సప్లయ్ చేయకపోవడం వల్ల కూడ బీడీ పరిశ్రమకు విఘాతం కల్గుతున్నది. అధ్యక్షా, గతంలో ఒక్కొక్క కార్మికురాలు రోజుకి వేయి నుండి రెండు వేల వరకు బీడీలను తయారుచేస్తూ ఉండేవాళ్లు . అయితే ఈనాడు పూర్తి స్థాయిలో ఆకును సప్లయ్ చేయకపోవడం వల్ల మహిళల ఉద్యోగావకాశాలు తగ్గిపోతున్నాయి. అదే విధంగా యాజమాన్యం కార్మికులకు చెల్లించే ప్రావిడెంట్ ఫండ్ గాని ఇతర సదుపాయాలు గాని కల్గించడం లేదు పూర్తిస్థాయిలో తునికాకును సప్లయ్ చేయకపోవడం వల్ల బీడి కార్మికులు కూడ ఈ రోజు నిరుద్యోగులుగా మారి ప్రక్కదారులు పట్టే ప్రమాదం ఉంది.

మ.12.10

మీకు తెలియంది కాదు. ఈ బీడీ ఆకు అటవీ చట్టం ద్వారా నియంత్రించబడ్డ కమోడిటీ. ఇది బజారులో దొరికే వస్తువు కాదు. దానిని యాజమాన్యం అవసరమైనంత మేరకు సరఫరా చేసే విధంగా కార్మిక శాఖ మంత్రి గారు చర్యలు తీసుకుని వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. శారదాంబ ః- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ రోజు మా ప్రాంతంలో ప్రతి ఒక్కరికీ విద్య విషయంలో మంచి స్పందన ఉంది. అందరూ తమ పిల్లలను బాగా చదివించుకోవాలనే కోరిక వారిలో బాగా ఉంది. పిల్లలు 5వ తరగతి వరకూ స్థానికంగా చదువుకుని, తర్వాత టి.సి. తీసుకుని పట్టణ ప్రాంతాలకు వస్తే, అక్కడ తదుపరి చదువులకు సీట్లు లేవనే పరిస్థితులు వస్తున్నాయి. ఇప్పటికే పాఠశాలలు తెరిచి 3 నెలలు కావస్తోంది. అయినా వారికి కనీస భోజన వసతి కల్పించబడలేదు. పిల్లలు సుమారుగా 30 కిలో మీటర్ల దూరం నుంచి బడికి వచ్చిపోతున్నారు. అటువంటి పిల్లల ఇబ్బందులు చూస్తే చాలా కష్టంగా ఉంది. అనంతపురంలో 4 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని అంటున్నారు. ఆ రెసిడెన్షియల్ పాఠశాలను కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేస్తే చుట్టుప్రక్కల ప్రాంతాల వారి ఇబ్బందులను తొలగించినట్లవుతుంది. కనుక కళ్యాణదుర్గంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను నెలకొల్పాల్సిందిగా కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు వందనాలు తెలుపుతున్నాను.

శ్రీ జి.ఎస్. రావు ః- అధ్యక్షా, నేను ప్రస్తావించే విషయం గోదావరి జిల్లాల ప్రజలకు సంబంధించింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు సభలో ఉండగా ప్రస్తావించవలసిన విషయం ఇది. 1999 మే నెలలో ప్రధానమంత్రి వాజ్‌పేయి గారు రాజమండ్రి వచ్చినపుడు అక్కడ పాత రైల్వే బ్రిడ్జి 100 సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. దేశంలోనే ఒక మాన్యుమెంటుగా నిలిచిపోవాలనే ఉద్దేశ్యంతో దానిని 'పెడెస్టల్ బ్రిడ్జి' గా మార్చి శంకుస్థాపన చేయాలన్న కార్యక్రమాన్ని ఎందుచేతనో రద్దు చేయడం జరిగింది. తరువాత రాష్ట్రప్రభుత్వం దానిని పట్టించుకోకపోవడం వల్ల, వదలివేయడం వల్ల గోదావరి జిల్లాల ప్రజలలో ఆందోళన వచ్చింది. ఈ విషయాన్ని ఇలాగే వదిలివేస్తారా? కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తారా? దయచేసి, ముఖ్యమంత్రి గారు, రవాణా శాఖ మంత్రి గారు దీనిమీద స్పందించి, ఈ బ్రిడ్జిని పెడెస్టల్ బ్రిడ్జిగా మార్చడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు ః- అధ్యక్షా, దాదాపు 53 సంవత్సరాలైంది స్వాతంత్ర్యం వచ్చి. తుంగతుర్తి నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు గారి మీద ఎంతో నమ్మకంతో తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నుకున్నారు. ఈ నియోజకవర్గం వెనుకబడి ఉంది. 1996లో ఇక్కడ 30 పడకల ఆసుపత్రిని సివిల్ ఆసుపత్రిగా మార్చడానికి ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాని ఏర్పాటు కాలేదు. ఇదే కాకుండా 6 పిహెచ్‌సి సెంటర్సు ఉంటే నలుగురు డాక్టర్ల వేకెన్సీలున్నాయి. 4 సంవత్సరాలుగా సస్పెండ్ అయి ఖాళీగా ఉన్న ఈ వేకెన్సీలను చూపించకుండా ఉండటం వల్ల దాదాపు 5 కౌన్సిలింగ్స్ జరిగినా పోస్టింగ్సు ఇవ్వలేదు. దీనిని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

అదే విధంగా 1996లో మా నియోజవర్గంలో ఒక ఫైర్ స్టేషనును ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాబట్టి వీటి విషయంలో తగు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకిరణ్‌రెడ్డి ః- అధ్యక్షా, డి.ఎం. అండ్ హెచ్.ఓ. డిపార్టుమెంటులో దాదాపు 8 జిల్లాలలో ఎ.సి.బి. రైడ్ జరిగిన విషయంలోను, ఆదిలాబాదు జిల్లాలలోనే దాదాపు ఒక కోటి రూపాయల కుంభకోణం జరిగిన విషయంపై సమగ్ర దర్యాప్తు జరిపించే విషయంలోను, ప్రభుత్వం జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టి మందులను కొనవద్దని ఆదేశాలిచ్చినప్పటికీ 5వ తేదీ వరకూ కూడ డబ్బు లేకపోయినప్పటికీ 3 వతేదీన మెడికల్ కంపెనీస్‌కు ఇండెంట్ చేసి, కమిటీ ఆదేశాలు సమగ్రంగా తీసుకోకుండా చేసినందు వల్ల ఆదిలాబాదు జిల్లాలో నష్టం జరిగిన విషయంలోనూ తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మాతంగి నర్సయ్య ః- అధ్యక్షా, నిజాం కాలం నుంచి ఉన్న మా నియోజక వర్గాన్ని ఒక మంచి నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే ఆలోచన ఉండేది. ఆ ఆలోచనలో భాగంగానే ఇది ఒక ఇండ్రస్ట్రియల్ బెల్ట్‌గా ఏర్పడింది. అయితే మాకు 20 కిలోమీటర్ల దూరంలో పెద్దపల్లిలో రెండు కోర్టులున్నాయి. ఒకటి సబ్‌కోర్టు, రెండవది, మున్సిఫ్ కోర్టు. అట్లాగే మంథనిలో ఉన్నాయి. సుల్తానాబాద్‌కి పెద్దపల్లి 12 కిలోమీటర్ల దూరం కూడా ఉండదు. అయినా సుల్తానాబాద్‌లో కోర్టులున్నాయి. కాని మాది రిజర్వుడు కానిస్టిట్యుయెన్సీ అయినందున, పెద్దపల్లికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ కూడా మాకు కోర్టులు లేవు. చాలాసార్లు లా మినిస్టరు గారిని కోరుతున్నాను. ఆయన చెప్పారు గానీ, హైకోర్టుకు, గవర్నమెంటుకు ఉద్యోగస్థులను ఇచ్చే విషయంలో ఏదో చిన్నపాటి తగాదా ఉన్నందున ఇది కావడం లేదని. కాబట్టి ఈ సమస్యని పరిష్కరించి, మాకు తప్పకుండా ఒక కోర్టును మంజూరు చేయాలని మనవి చేస్తున్నాను.

కరీంనగరు జిల్లా, మైడారం నియోజకవర్గం, దొంగతుర్తి గ్రామవాసి అయిన మల్లేశం అనే పోలీసు కానిస్టేబుల్ మలహర్ మండలంలో పోలీసులకు, నక్సల్స్‌కు జరిగిన పోరాటంలో చనిపోయాడు. అతని అన్నలు చదువుకోని కారణంగా వారికి ఆ ఉద్యోగం

ఇవ్వం అని , తమ్మునికి ఉద్యోగం ఇస్తామని అంటున్నారు. కాబట్టి దయచేసి రూల్సు రిలాక్సు చేసి, అన్నకు ఉద్యోగం ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. బుద్ధప్రసాద్ః- అధ్యక్షా, ఇది ఇరిగేషనుకు సంబంధించిన విషయం. మా అవనిగడ్డ నియోజకవర్గం తరచు తుపానులకు, ఉప్పెనలకు, వరదలకు నిలయం . మా దివిసీమ తీరగ్రామాలకు సముద్రపు గట్టు ఉంది. దీనిని కె.ఇ.టి. బ్యాంక్ అంటారు. అయితే ఈ గట్టు చాలా దయనీయమైన స్థితిలో ఉంది. మొన్నటి భారీ వర్షాలకు అది శిధిలమైపోయింది. నవంబరు నెల తుఫానుల నెల. నవంబరు వస్తోందంటేనే భయంగా ఉంటోంది. నవంబరులో మళ్లీ తుఫాను వస్తే భారీ నష్టం కలుగుతుంది. కాబట్టి ఈ కె.ఇ.టి. బ్యాంకును పునర్నిర్మాణం చేసి రక్షణ కల్పించవలసిందిగా ఇరిగేషను శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి ః- అధ్యక్షా, ఆసిఫాబాదు సిర్పూరు రోడ్డు విషయం ఇది. ఆర్అండ్బి శాఖకు సంబంధించింది. తేది 28-8-2000 నాటి వరద తాకిడికి ఆసిఫాబాదు సిర్పూరు రోడ్డుపై ఉన్న బ్రిడ్జికి ఉన్న అప్రోచ్ ఆసిఫాబాద్ వైపు కొట్టుకుపోయింది. స్థానిక అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తూ ఉంటే, యుద్ధ ప్రాతిపదికన సిర్పూర్ పేపర్స్ యాజమాన్యంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం జరిగింది. దీని విషయంలో అధికారులు ఏమాత్రం చొరవ తీసుకోకపోవడం విచారకరం.

అలాగే మరొక విషయం . ప్రతి సంవత్సరం బ్రిడ్జిపై వర్షాకాలంలో అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోతోంది. దానిపై తాత్కాలిక మరమ్మతులు చేపడుతూ అక్కడున్న అధికారులు రాష్ట్రప్రభుత్వానికి లక్షలాది రూపాయలు నష్టం తెస్తున్నారు.
మ.12 .20

దీనిపై శాశ్వత మరమ్మతులు చేపట్టేదానికి చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ **పి . జగన్మోహన రావు** ః అధ్యక్షా, ఇది చక్కెర శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం . గత 25 సంవత్సరాలుగా సీజనల్ వర్కర్లుగా పనిచేస్తున్న 140 మంది కార్మికులు ఫ్యాక్టరీ ఆధునీకరణ వలన ఉపాధిని కోల్పోయారు . వీరిని మెట్పల్లి యూనిట్లో సర్దుబాటు చేద్దామని పంపారు . కోరుకుంటే బొబ్బిలిలో సర్దుబాటు చేస్తామని తీరా వెళ్లినవారిని తీసివేయడం జరిగింది . ఇందులో 96 మందికి వీఆర్ఎస్ వర్తింపజేసి ఉపాధి కల్పించడం జరిగింది . ఇంకా 44 మందికి ఇవ్వవలసి ఉంది . ఇందులో 33 మంది అప్లయి చేశారు . మిగతా 11 మంది కూడా అప్లయి చేస్తున్నారు . ఇంతకు పూర్వం 97 మందికి ఏవిధంగా అయితే బెనిఫిట్ ఇచ్చారో వీరికి కూడా అనేవిధంగా ఇవ్వాలని కోరుతున్నాను .

Dr, K. REVATHIPATHIః Madam Speaker, the issue which I am going to raise assumes public importance. I pray the attention of both the Chief Minister as also the Health Minister. శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలలోని 80 లక్షల జనాభాకు కలిపి కింగ్ జార్జి హాస్పిటల్ ఒకటే టీచింగ్ హాస్పిటల్గా ఉంది . దీంట్లో మూడు ప్రధాన సమస్యలు వున్నాయి . దాదాపు 45 శాతం మంది జనాభాకు ఉపయోగపడే పీడియాట్రిక్ వార్డును ఈరోజు హైదరాబాద్కు తరలించడానికి రంగం సిద్ధమయిందని రిలయబుల్ సోర్స్ద్వారా తెలిసింది . ఇప్పటికే హైదరాబాదులో 15 పీడియాట్రిక్ యూనిట్లు వున్నాయి . దయచేసి ఈ యూనిట్ను ఎత్తివేయవద్దని కోరుతున్నాను . మూడు సంవత్సరాలుగా సిక్ యూనిట్గా వున్న క్యాన్సర్ పేషెంట్స్కు అవసరమయిన కోబాల్ట్ థెరపీ ని రీ ఎస్టాబ్లిష్ చేయాలి . క్యాథ్ ల్యాబ్కు సంబంధించిన ఎక్విప్మెంటు వచ్చి మూడు సంవత్సరాలయింది. దీనిని ఇన్స్టాల్ చేయలేదు కాబట్టి వెంటనే చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

**శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ :** అధ్యక్షా, ఇది గౌరవ రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం. మహబూబాబాద్ పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి మంజూరుచేసి పనులు వెంటనే ప్రారంభించవలసి ఉన్నది . రైల్వే గేటు వేసి ఉంచడం వలన వేలాదివాహనాలు గంటల కొద్ద వేచి వుండి ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావలసి వస్తున్నది. ఇది ప్రభుత్వదృష్టిలో వుంది . వెంటనే మంజూరుచేసి పనులు ప్రారంభించి ఆ ప్రాంతప్రజలను ఆదుకోవలసిందిగా మీద్వారా ఆర్ అండ్ బి మంత్రిగారిని కోరుతున్నాను .

**శ్రీ బి . జనార్ధన్ :** అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రిగారికి సంబంధించిన ప్రశ్న . ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లా సింగరేణి కార్మికులు దాదాపు 5 వేల మంది ని తొలగించండం జరిగింది . వారిని తీసుకోవాలని యూనియన్ మేనేజ్మెంట్ను కోరినా ఇంతవరకు తీసుకోలేదు . వారంతా జిఎం గారి ఆఫీసు వద్ద టెంట్లు వేసుకొని నిరాహారదీక్షకు కూర్చొనడం జరిగింది . దయచేసి ఆ 5000 మందిని మెడికల్ ఫిట్కు పంపి డ్యూటీకి తీసుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను .

**శ్రీ మహమ్మద్ జలీల్ఖాన్** : అధ్యక్షా, చైతన్యం కలిగిన విజయవాడ నగరంలో ప్రభుత్వం హాస్పిటల్ చాలా దయనీయమైన స్థితిలో, సరైన వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు . మూడు నెలల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఆరోగ్య శాఖ మంత్రిగారికి ఈ జనరల్ హాస్పిటల్ను యూనివర్సిటీ నుండి వేరు చేసేదానికి ప్రత్యేకమయిన శ్రద్ధ తీసుకోవాలనీ, అక్కడ సరైన వసతులు కల్పించాలని కోరడం జరిగింది . ఆ అవకాశం కల్పిస్తారా అని మీద్వారా ఆరోగ్య శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను . దయచేసి సమాధానం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను .

SRI K. KOTESWARA RAO: This concerns the Minister for Medical and Health. My Constituency Madhira was the Headquarters of erstwhile Madhira Taluk. Presently there is only 30 beded hospital in Madhira. Almost all the hospitals in all the Headquarters of erstwhile Taluks in Khammam district have been converted into 100 beded hospitals. I request to issue necessary orders to immediately convert 30 beded hospital in Madhira into 100 beded hospital for the convenience of patients.

డా. వి. మహేందర్ **రెడ్డి :** అధ్యక్షా, తాండూరు నియోజకవర్గంలో ఉన్నా కార్నా నది పైన ప్రాజెక్టు ఉంది . అది మొన్న 10 రోజులక్రితం బీటలువారడం జరిగింది . ఇది రెండు జాతీయ రహదారులు కలిపే మహబూబ్నగర్, కొడంగల్, తాండూరు, చించోలి, మన్నయకేలి ప్రాంతాలలో తొమ్మిదవ జాతీయ రహదారిని కలిపే ఈ రోడ్డు చాలా ముఖ్యమైనది . ఇది ఏమన్నా జరిగితే 200 కిలోమీటర్లు చుట్టు తిరిగి పోవలసిన అవసరం ఉంది . అక్కడ నిముషానికి ఒక ట్రక్కు వెళుతుంది . కనుక ఆర్ అండ్ బి మంత్రిగారు త్వరగా చర్య తీసుకొని ఈరోడ్డు రిపేరు మాత్రమే కాకుండా బ్రిడ్జివర్కు త్వరగా చేపట్టాలని కోరుతున్నాను .

**శ్రీమతి శోభా హైమవతీ దేవి** : అధ్యక్షా, రెండవసారి జీరో అవర్లో నాకు సమయం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను . నా నియోజకవర్గంలో రోడ్లు సరిగా లేవు . బాగా పాడయినాయి . పోయిన మే నెలలో మంత్రిగారు అక్కడకు వచ్చినపుడు ఆ సమయంలో అక్కడ బస్సు తిరగబడింది . విద్యార్థులు చాలామంది ఆ దారిని వెళుతూ వుంటారు . వ్యాపారస్థులు కూడా ఉంటారు . గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను మా గుమ్ములూరు –చేవలాపురం రోడ్డు వెంటనే మరమ్మతులు చేయంచవలసిందిగా కోరుతున్నాను .

SRI YOUNIS SULTAN:This relates to Khammam Municipality. There has been a lot of irregularities in the purchase of electrical items which the Municipal Commissioner is trying to play politics and divert the issue by instigating Councillors. This has been extensively reported in news papers and for which the Khammam Chair-person has constituted Sabha for going into the facts. But unfortunately the Collector is trying to stop this Sabha and interfering unnecessarily. I request the Minister for Municipal Administration to conduct impartial enquiry against the Commissioner. I also request the Revenue Minister to direct the Collector not to interfere with the conduct of fair Sabha for conducting enquiry about the purchases made by the Commissioner. I am sending this representation to you Madam.

**శ్రీ టి . జి . వెంకటేష్ :** అధ్యక్షా, కర్నూలు పట్టణం తుంగభద్ర హంద్రి నదుల మధ్యన ఉన్నది . మహారాష్ట్రలో వానలు పడ్డాయంటే కర్నూలు వరదల మయం అవుతుంది . కర్నూలు పట్టణం ఎక్స్ క్యాపిటల్ . క్యాపిటల్ నగరమయిన హైదరాబాదును ఎంతో అభివృద్ధి చేస్తున్నారు డబ్బులు పెడుతున్నారు . మేము మా క్యాపటల్‌ను శ్యాక్రిఫైస్ చేశాము . కనీసం అక్కడ ఫ్లడ్‌వాల్ అయినా కట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

**శ్రీ ఎస్ ఉదయభాను :** అధ్యక్షా, రాష్ట్రంలో లోపభూయిష్టమైన మైనింగ్ విధానాల వలన ప్రభుత్వం కోట్ల రూపాయలు నష్టపోతూ, తద్వారా స్థానిక సంస్థలకు రావలసిన ఆదాయం కోల్పోతున్నారు . రాష్ట్రంలో చాలాచోట్ల క్వారీలు ప్రైవేటువ్యక్తులు జులుం ఉపయోగించి వినియోగదారుల నుండి అక్రమపన్నులు అనధికారికంగా వసూలుచేసి జేబులు నింపుకుంటున్నారు . జగ్గయ్యపేట ప్రాంతంలో ధనంబోడు దగ్గర 300 ఎకరాల భూమి ఉంది .

మ.12.30

40 సంవత్సరాల క్రింద ల్యాండ్ సీలింగ్‌లో ఎక్సెస్ లాండ్ క్రింద ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. తిరిగి కొంతమంది వ్యక్తులు ఇల్లీగల్ మైనింగ్ చేస్తూ, సేఫ్టీ మెథడ్స్ కూడా పాటించకుండా అనేక గోతులను త్రవ్వి అక్కడ నుంచి ప్రభుత్వానికి, సంవత్సరానికి రావలసిన కోట్లాది రూపాయల ఆదాయానికి గండి కొడుతున్నారు. మునిసిపాలిటీకు, పంచాయతీలకు రావలసిన సీనరేజ్ అమౌంట్ కూడా రావడంలేదు. అందుచేత వెంటనే ఇల్లీగల్ మైనింగ్‌ను ఆపి, ప్రభుత్వానికి రావలసిన ఆదాయం వచ్చే విధంగా చేయవలసిందిగా మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ పి.నారాయణ స్వామి నాయుడు :** మేడమ్ స్పీకర్, విజయనగరం జిల్లాలోని భోగాపురం నియోజకవర్గంలోని భోగాపురం మండలంలో ఆదరణ పథకం అమలులో జరిగిన అవకతవకల గురించి ప్రస్తావన చేస్తున్నాను. భోగాపురం మండలంలో, డెప్యూటీ డైరక్టర్, ఇండస్ట్రియల్ మేనేజర్ అయిన విశ్వనాథం గారు నోడల్ ఆఫీసర్‌గా వుంటూ జిల్లా మొత్తం మీద జరిగే ఈ కార్యక్రమానికి, పనిముట్ల సరఫరాకు, ఆయన అన్నయ్య పేరిట కాంట్రాక్ట్ తీసుకున్నారు. ఆ కాంట్రాక్ట్‌లో చాలా అవకతవకలు జరిగిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

'యాత' వారికి ఇచ్చే కిట్స్ విషయంలో ప్రభుత్వం రు.700.00 విలువగల కిట్స్‌ను ఇవ్వమని ఆదేశిస్తే, రు.475/- ప్రభుత్వం దగ్గర వసూలు చేసి, రు.200/-, రు.150/- విలువైన కిట్స్ కొని ఇవ్వడం జరిగింది. వాటిని వారు ఇంటి దగ్గరే వుంచుకున్నారు తప్ప, అవి పనికి రాకపోవడంవల్ల ఉపయోగించడంలేదు. అలాగే, మా విజయనగరంలో సముద్ర తీర ప్రాంతంలో వుండే వారికి బి.సి.కార్పొరేషన్ వారు తక్కువ ఖరీదు గల వలలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పరంగా ...........

**(మైక్ కనెక్షన్ తొలగించబడింది)**

శ్రీ **ఎం .మారెప్ప :** అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని ఆలూరు నియోజక వర్గం ప్రతి దినం కరువు కాటకాలు తాండవించే ప్రాంతం . ఆలూరు నియోజకవర్గం కర్నూలు జిల్లాకు అతి దూరంలోను, కర్ణాటక రాష్ట్రానికి అతి దగ్గరలోనూ వుంది. అందులో 15 మండలాలున్నాయి. అందులో ఒరగుండ మండలం కూడా ఒకటి. అక్కడ వున్న రైతులు 2000 ఎకరాల భూమిని సాగు చేసుకునేందుకు అగ్నివాగు అనే వాగుపై 5 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లను ప్రతిపాదించారు. రు.3.5 కోట్ల అంచనా వ్యయంతో ఆ 5 స్కీమ్‌లను ప్రతిపాదించి పంపించారు. వాటిపై ఇంతవరకు మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు కాని, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు కాని ఎటువంటి చర్యా తీసుకోలేదు. ........

**(మైకు కనెక్షన్ తొలగించబడింది)**

శ్రీ **పి. జి.వెంకటరెడ్డి నాయుడు :** పెందుర్తి నియోజకవర్గంలోని పారిశ్రామిక ప్రాంతానికి సంబంధించిన 3 గ్రామాల యొక్క సమస్య ఇది. హిందూస్థాన్ జింక్ లిమిటెడ్ నుంచి వెలువడుతున్న కాలుష్యానికి సంబంధించి, ములగాడ, ఈదురువాని పాలెం, చుక్కవాని పాలెం గ్రామవాసులను తరలించేందుకు ఒక ప్రతిపాదన రూపొందించగా ప్రభుత్వం 1999లో ఒక జి.ఒ.ను విడుదల చేయడం జరిగింది. ఆ గ్రామాలను కాలుష్యం బారినుండి తప్పిస్తూ, వారిని రిహాబిలిటేట్ చేయడానికి తగిన చర్య తీసుకోవాలని సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ........

**(మైకు కనెక్షన్ తొలగించబడింది)**

శ్రీ **పిన్నమనేని వెంకటేశ్వర రావు :** అధ్యక్షా, మీద్వారా ఆర్ అండ్ బి శాఖా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కృష్ణా జిల్లా గుడివాడ, మచిలీపట్నం మధ్యలో గుడ్లవల్లేరు దగ్గర ఇరిగేషన్ బ్రిడ్జి, లాకులూ వున్నాయి. ఎప్పుడో బ్రిటిష్ వారి కాలంలో నిర్మించబడినది కావడంవల్ల అది ఇప్పుడు శిధిలావస్థలో వుంది. రెగ్యులర్‌గా పెద్ద వెహికిల్స్ ఈ బ్రిడ్జ్ మీదనుంచి వెళ్లవలసిందే. ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడ బైపాస్ రోడ్డు వేయాలనే ప్రపోజల్ వుంది. నిధులు లేకపోవడంవల్ల ఆ బ్రిడ్జ్‌ను కట్టలేకపోతున్నారు. మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా వున్న ఆర్ అండ్ బి మంత్రిగారికి నా మనవి ఏమిటంటే, వచ్చే డి.డి.ఆర్.సి. మీటింగ్‌కు వచ్చినపుడు గుడ్లవల్లేరులో వున్న బ్రిడ్జ్ పరిస్థితి చూసి బైపాస్ రోడ్ వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ **పి.బ్రహ్మయ్య :** అధ్యక్షా, మీద్వారా కడపజిల్లాలోని నోరు లేని మూగ జీవాల గురించి మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. 1999లో కడపజిల్లాలోని ఓబులవారిపల్లి మండలంలోని లేబాకలో 2 పశువుల ఆసుపత్రులను మంజూరు చేస్తూ, జి.ఒ.ఎంఎస్.నెం .75ను విడుదల చేయడం జరిగింది. దానిని ఇంతవరకు ఇంప్లిమెంట్ చేయలేదు. మూగజీవాలు బస్సు ఎక్కి వేరే చోటకు వెళ్లి వైద్యం చేయించుకోలేవు కాబట్టి ఖచ్చితంగా ఆ ప్రాంతంలో పశువుల ఆసుపత్రిని ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. 1998-99 లో ఒక పోలీసు అధికారి, కడప పరిసర ప్రాంతాలలో రు.28.00 లక్షల దోపిడీని ప్రోత్సహించిన ఇష్యూకి సంబంధించి ప్రభుత్వం ఒక జి.ఒ.ను ఇష్యూ చేసింది. ఆ జి.ఒ.ను ఇంప్లిమెంట్ చేయలేదు కాబట్టి .................

**(మైకు కనెక్షన్ తొలగించబడింది)**

శ్రీ **ధర్మాన ప్రసాదరావు :** అధ్యక్షా, నాది మైనర్ ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించిన ఇష్యూ. మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు లేరు, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారూ లేరు, ముఖ్యమంత్రిగారూ లేరు, ఎవరికి చెప్పాలో తెలియదు. దయచేసి నోట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో వున్న 19 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు డిఫంక్ట్ అయిపోయాయి. వాటి మెయిన్‌టెనెన్స్ గతంలో రాష్ట్ర ప్రభుత్వం చేసేది. కాని ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం రైతులనే మెయిన్‌టెనెన్స్ చేసుకోమని ఆదేశించింది. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు 3 నెలల కంటె ఎక్కువ పనిచేయవు. ఎందుకంటె, కెనాల్స్‌లో 3 నెలల కంటె ఎక్కువ కాలం నీరు వుండదు. కాని వారు 12 నెలలకు ఎలక్ట్రిసిటీ బిల్లు చెల్లించవలసి రావడంవల్ల, వారు చెల్లించలేక అవి మూతపడిపోతున్నాయి. అందుచేత నేను కోరేది ఏమిటంటే, వారి దగ్గర మినిమమ్ అమౌంట్ కాని, లేక వారు ఆ స్కీమ్‌లను ఉపయోగించిన కాలానికి మాత్రమే విద్యుత్‌కు సంబంధించిన బిల్స్ వసూలు చేసుకునేటట్లుగా, మిగతా కాలానికి వారికి ఎగ్జెంప్షన్స్ ఇచ్చేటట్లుగా మీరు ట్రాన్స్‌కోను ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి వుంది.

డా. **పి.వి.రత్నయ్య :** అధ్యక్షా, నెల్లూరు జిల్లా సూళ్ళూరు పేట నియోజకవర్గంలో పులికాట్ సరస్సు వుంది. అక్కడ దాదాపు 50,000 మంది ఆంధ్ర, తమిళ జాలర్లు చేపలు పట్టుకుని జీవిస్తున్నారు. అయితే ఈ చేపలు పట్టుకునే విషయంలో తమిళ బోర్డరు, ఆంధ్ర బోర్డరు అని, మా ఏరియాకు మీరు వచ్చారంటే, మా ఏరియాకు మీరు వచ్చారని కొట్లాడుకుంటూ, మర్డర్ చేసుకునే వరకు పరిస్థితులు వస్తున్నాయి.

నేను మత్స్య శాఖామంత్రిగారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రభుత్వంతో చర్చలు జరిపి పులికాట్ సరస్సు ప్రాంతాన్ని 'ఫ్రీ జోన్' గా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే సందర్భంగా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి మనవి చేసేది, సూళ్ళూరు పేట ప్రాంతంలో ఇప్పటి వరకు వర్షాలు లేక మంచినీటికి కటకటలాడుతున్నారు. తెలుగు గంగ వాటర్‌ను కాళంగి రివర్‌కు పంపినట్లయితే, అక్కడ వున్న బావులు, బోర్లు లోకి నీరు వచ్చి, వారికి త్రాగునీటి సమస్య తీరే అవకాశం వుంది కాబట్టి మేజర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారు ఆ విధంగా చేయాలని మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.40

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, ఇది వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారికి సంబంధించిన విషయం. మా నియోజక వర్గంలోని పెదకూరపాడులో 1994వ సంవత్సరములో 30 పడకల ఆసుపత్రి మంజూరై, మూడు సంవత్సరాల క్రితమే పనులు పూర్తి చేసి కాంట్రాక్టర్లు డిపార్టుమెంట్‌కి ఇవ్వడం జరిగింది. పెదకూరపాడు పి.హెచ్.సి.ని ఈ బిల్డింగ్‌లోకి మార్చారు. 30 పడకల ఆసుపత్రికి సంబంధించిన సిబ్బందిని, ఇక్విప్‌మెంట్‌ని, ఫర్నీచర్‌ని మాత్రం ఇవ్వకపోవడం వల్ల ఆ బిల్డింగ్‌లో పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. బిల్డింగ్ పాడైపోయే పరిస్థితుల్లో ఉంది. కాబట్టి దీనికి కావాల్సిన సిబ్బందిని, ఇక్విప్‌మెంట్‌ని, ఫర్నీచర్‌ని వెంటనే ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. విశ్వనాథమ్ :- అధ్యక్షా, తాడేపల్లిగూడెం – ఏలూరు మధ్యలో ఏలూరు మెయిన్ కెనాల్‌పై సుమారు 9 బ్రిడ్జీలు ఉన్నాయి. అవన్నీ 1920 – 30 మధ్య కాలంలో కట్టారు. అవి పాడైపోయాయి. వాటి స్థానములో క్రొత్త బ్రిడ్జెస్‌ని నిర్మాణం చేయాలని ఆర్ అండ్ బి మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు :- గత శాసనసభా సమావేశాలు జరుగుతున్నప్పుడు సుమారు 38 మంది ఎమ్.ఎల్.ఏ.లము కలిసి సంతకాలు చేసిన ఒక లెటర్‌ని ముఖ్యమంత్రి గారికి ఇచ్చాము. ఇంతవరకు దానికి రిప్లయి రాలేదు. ఇప్పుడు కూడా ఆయనను కలవడానికి ప్రయత్నిస్తున్నాము. కాపు, బలిజ, వడ్డర్ల కులాలకు సంబంధించి బి.సి. మంత్రిగారు గతంలో ఒక జి.ఓ.ని జారీ చేశారు. 1994లో రెండు కోట్ల రూపాయలు, విద్యార్థుల వెల్ఫేర్ యాక్టివిటీల కోసం, పేదవర్గాలకు మార్జిన్ మనీ గా రిలీజ్ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం రేషియో పెంచుతారని అనుకొంటే, ఇప్పుడు 20 లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చి ముఖ్యమంత్రి గారు ఇంతమంది ఎం.ఎల్.ఏ.లను ఒక కమ్యూనిటీ పరంగా, పేదవర్గాల వారి గురించి చేసే ఆందోళనను ప్రక్కన పెట్టాలనే చులకన భావముతో చేస్తున్నట్లు కనిపిస్తున్నది. దయచేసి ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వారిని పిలిపించి మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ బి. పార్థసారధి రెడ్డి :- అధ్యక్షా, పాణ్యం నియోజకవర్గంలోని బనగానపల్లి మండల హెడ్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఉంది. అందులో సరైన ఫర్నీచరు, లెక్చరర్లు లేరు. ఇంటర్మీడియట్ వారు ఉదయం చదువుకొంటుండగా, మధ్యాహ్న సమయంలో డిగ్రీ వారు చదువుకొంటుంటారు. ఈ కాలేజీకి స్టాఫ్‌ని, ఫర్నీచర్‌ని ఇవ్వాలని సంబంధిత శాఖల మంత్రులను కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, ఐ.డి.పి.ఎల్. ఫ్యాక్టరీ 1996 లో మూసివేయబడినది. అందులో 3200మంది ఉద్యోగులు ఉన్నారు. వీరు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ హౌజ్‌లో రిజొల్యూషన్ పాస్ చేసి రివైవ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని మడకశిర, అమరాపురంలలోని జూనియర్ కళాశాలలో, లెక్చరర్లు లేరు. మడకశిర డిగ్రీ కాలేజీలో కూడా లెక్చరర్లు లేరు. వెంటనే ఈ ఖాళీలను భర్తీ చేయాలని కోరుతున్నాను. మెంబర్స్ ఇచ్చిన వాటన్నిటికీ15 రోజులలో రిప్లయి ఇవ్వాల్సినదిగా మీరు మంత్రులకు ఆదేశాలివ్వాలని
కోరుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి :- అధ్యక్షా , ఇది సివిల్ సప్లయిస్ మంత్రి గార్కి సంబంధించిన విషయం. ఈ సంవత్సరం నవంబరు నెల నుండి వంట నూనెలను ప్యాకింగ్ ద్వారా అమ్మాలని చట్టము తీసుకు వచ్చారు. దాదాపు రెండు లక్షల మంది వ్యాపారస్థులు ఎవరైతే దీనిపై ఆధారపడి ఉన్నారో వారు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. దాదాపు వంద కోట్ల ప్యాకెట్స్ కావాల్సి వస్తుంది. దీనికి గాను మూడు వందల నుండి నాలుగు వందల కోట్ల రూపాయలు అవసరం ఉంటుంది. 50 ఎమ్.ఎల్. విడిగా రూపాయికి అమ్మే నూనె, ప్యాకెట్‌లో వేసి అమ్మితే మూడు రూపాయల ధర పడుతుంది. కాబట్టి ఈ విషయమై మీరు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా , ఎ.ఆర్. కానిస్టేబుల్‌గా 5 సంవత్సరాల సర్వీసు పూర్తైతే సివిల్ కానిస్టేబుల్‌గా తీసుకొనే పద్ధతి ఉంది. ఎ.పి.ఎస్.పి. వారికి 10 సంవత్సరాల సర్వీసు పూర్తి అయితే, వారికి ఎ.ఆర్. గా తీసుకొనే అవకాశం ఉంది. 1984వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఈ కోటాని పూర్తి చేయడం లేదు. వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాను.

శాసనసభ్యులకు రక్షణగా ఆర్మ్‌డ్ కానిస్టేబుల్స్ ఉన్నారు. 8 మాసాల నుండి వీరికి టి.ఎ. బిల్స్ చెల్లించకపోతే వీరెట్లా బ్రతుకుతారని అడుగుతున్నాను. వీరి పిల్లలు ఎట్లా బ్రతుకుతారు ? వెంటనే టి.ఎ. ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. హోం శాఖ మంత్రి గారు శ్రద్ధగా వింటూ, తల ఊపుతున్నారు. మీరు లేచి ఏదో ఒక విషయం చెపితే బయట ఉన్న కానిస్టేబుళ్లు కూడా వింటారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, దివాకరరెడ్డి గారు మా శాఖకి సంబంధించిన కానిస్టేబుల్స్ విషయం చెప్పారు. వారు చెప్పిన విషయం నా నోటీస్‌లో ఉంది. మేము ఆ మ్యాటర్‌ని సెటిల్ చేస్తున్నాము. టి.ఎ. ఇస్తాము లేండి. కాస్త ఇబ్బంది ఉంది. ఇకపేరిని ఫీడర్ ఛానల్ క్రింద పెట్టాము. 10 సంవత్సరాలు కంప్లీటైన వారిని మేము అలా చేస్తున్నాము. వారిని అప్లయి చేసుకోమనండి. మేము అలా చేస్తాము.

శ్రీ బి. గోవర్ధన్ :- అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రి గారికి సంబంధించిన విషయం. నా ఆర్మూరు నియోజకవర్గంలోని, 15 గిరిజన గ్రామాలకు సబంధించిన విషయం. గౌరవ ముఖ్యమంత్రి గార్ని 'నాబార్డ్' నిధుల క్రింద రెండు రోడ్లకి నిధులు ఇవ్వాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది. ఆ విషయమై ఇంతవరకు చర్య తీసుకోలేదు. మెండోరా – రుద్రంగి రోడ్డు, ఆర్ అండ్ బి వారు టేకోవర్ చేయడం జరిగింది. పంచాయితీరాజ్‌కి సంబంధించిన రోడ్డు కన సముద్రం – కోనాపూర్ ఈ రెండు రోడ్ల ను వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## హైదరాబాద్ నగరపాలక సంస్థలో ఫైళ్లు గల్లంతగుటను గురించి

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, మునిసిపల్ కార్పోరేషన్ లో మిస్సయిన ఫైల్స్ విషయంలోనూ, అవినీతి విషయంలోనూ ఎన్నోసార్లు మనం చర్చ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం దృష్టికి మేము తెచ్చిన సమాచారం ద్వారా మంత్రి గారు గానీ, ముఖ్యమంత్రి గారు గానీ ఏదైనా యాక్షన్ తీసుకొంటే మేము ఈ చర్చల్లో పాల్గొన్నందుకు అర్థం ఉంటుందని భావిస్తున్నాను. ప్రభుత్వం దృష్టికి ఎన్నో సమస్యలు తీసుకువచ్చాము. రాష్ట్రములో జరుగుతున్న అవినీతి విషయమై మొన్న చర్చించాము.

**మ.12.50**

శ్రీ డి. నాగేందర్ః- మేడమ్ స్పీకర్, మంత్రిగారికి ఈ రోజు నేను మునిసిపల్ కార్పొరేషనులో జరుగుతున్నటువంటి అవినీతికి సంబంధించిన సమాచారాన్ని గూర్చి తెలియజేస్తున్నాను. ఇలాంటి వాతావరణం అక్కడ ఎన్నో సంవత్సరాలుగా నడుస్తున్నది.. అందులోని పలువురు అధికారులు అవినీతిపరులు. అందరు అధికారులూ అవినీతిపరులని అనను కాని నేను కొన్ని పేర్లను మెన్షన్ చేస్తాను. ఆ పేర్లకు సంబంధించిన వారి గురించి గతంలో కూడా ఎన్నో సందర్భాలలో మంత్రిగారికి సమాచారాన్ని అందివ్వడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తూ వారిపై యింతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. నేను తమ ద్వారా మంత్రి గారిని అడిగేదేమంటే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు డైరెక్టుగా మునిసిపల్ కార్పొరేషనులో అవినితి జరుగుతున్న చోట్ల రైడ్ చేశారు. యాంటీ కరప్షన్ బ్యూరో వారు కూడా రైడ్ చేశారు. అది 1996లో రైడ్ చేశారు. రైడ్ చేసిన ఫైల్స్‌కు సంబంధించి వాళ్లు యిచ్చిన సమాచారం మీద ఆయా సంబంధిత అధికారులను ఎంతమందిని నిందితులుగా నిర్ణయించారు? వారి మీద యాక్షను తీసుకున్నారా? నేను మునిసిపల్ కార్పొరేషనులో జరుగుతున్న అవినీతిని గురించి గ్రాస్ రూట్ నుంచి చెపుతాను. ఇంద్రసేనా రెడ్డిగారు తెలిపినట్లుగా పైనుంచి క్రిందకు రాను. రూట్ లెవల్ నుంచి ఎక్కడెక్కడ అవినీతి వుందో చెప్పక తప్పదు. అధ్యక్షా, అక్కడ సెక్షనాఫీసరు నుంచి మొదలై టాప్ ర్యాంకర్ అయిన సిటీ చీఫ్ ప్లానర్ వరకూ ఈ విధంగా కార్పొరేషను అవినీతిలో కూరుకు పోయింది .

(అంతరాయం)

SRI D. NAGENDER: I am talking about the Corruption in the MCH , Mr. Babu Rao.It has been taking place in the Municipal Corporation of Hyderabad for a long time. కార్పొరేషన్ సర్కిల్ మూడును సర్కిల్ నాలుగు , ఆబిడ్స్ లోకి షిఫ్ట్ చేసే సమయంలో కొన్ని వందల ఫైల్స్ గల్లంతయినాయి మరి ఆ షిఫ్టింగ్ సమయంలో ఆ కార్పొరేషనులో వున్న అధికారులు ఎవరు? వారిని ఈ విధమైన సమాచారం అందిన వెంటనే ఎందుకు సస్పెండు చేయలేదని నేను అడుగుతున్నాను. వారిపై ఏమి యాక్షను తీసుకున్నారు? No action has been taken so far. This is very unfortunate అని చెపుతున్నాను. ఒక ప్రక్క మంత్రి గారు అవినీతిపరులను టాలరేట్ చేయమంటున్నారు. ఇక్కడ యిలాంటి కార్యక్రమాలు మాత్రం జరుగుతున్నాయి. ఈ సమాచారం అంతా హిందూ, క్రానికల్, వార్త, ఈనాడు, ఆంధ్ర భూమి, జ్యోతి తదితర అన్ని వార్తా పత్రికలలో వచ్చింది. మీరు ఇంటర్‌నెట్ ద్వారా సమాచారం తీసుకుంటున్నారు. ఫేస్ టు ఫేస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కృష్ణయాదవ్ గారు, ఆర్. అండ్ బి మినిష్టరుగారు ఫేస్ టు ఫేస్ నిర్వహిస్తున్నపుడు ఒక సమాచారం వచ్చింది. ఆబిడ్స్ ప్రాంతంలో ఫర్నిచర్ షాప్ హోల్డర్స్ రోడ్ల మీద వారి వస్తువులను పెడుతున్నారనీ దాని మూలంగా పెడెస్ట్రియన్స్ చాలా యిబ్బందులను ఎదుర్కొన వలసి వస్తున్నదనీను. అయితే వెంటనే ఈ విషయంలో కృష్ణయాదవ్ గారు స్పందించారు. ఆ రోజు మాత్రం మునిసిపల్ కార్పొరేషన్ వారు మొత్తం అక్కడకు వచ్చి వెంటనే వారిచేత ఆ సామాన్లను తీసి వేయించారు. ఓవర్ నైట్ యిది జరిగింది . అయితే ఆ తరువాతి రోజు ఏమైందో తెలియదు మళ్లీ యథాప్రకారంగా ఆ ప్రాంతం తయారయింది. There is no doubt about that. అధికారులకు వారు ముడుపులు చెల్లించారేమో తెలియదు. ఫేస్ టు ఫేస్ కార్యక్రమంలో సమస్య పరిష్కారం అవుతుందన్న విశ్వాసం, నమ్మకంతో ప్రజలు తమ సమస్యను చెప్పుకుంటే పాపం కృష్ణయాదవ్‌గారు స్పందించి చర్యలు తీసుకున్నప్పటికి ఆ మరునాడే తిరిగి ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, ఆ గురుతర బాధ్యత ప్రభుత్వానిదే, అధికారులు ప్రభుత్వాన్ని తప్పు త్రోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారు. This is the responsibility of the Government. రోజుకు 10 సార్లు కృష్ణయాదవ్‌గారు ఆ రోడ్డు మీద వెళుతూ వుంటారు. అక్కడ పరిస్థితిలను చూడవలసిన బాధ్యత మీ మీద వుంది. It totally reflects on the developmental programmes. కనుక మన సమాజం ఎక్కడికి పోతున్నదని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఈ మధ్య కాలంలో నేను మునిసిపల్ మంత్రి గారికి సుమారు నలుగురు అవినీతిపరులైన అధికారుల గూర్చి రిటెన్‌గా కంప్లైంట్ యిచ్చాను. అవినీతి పరులైన అధికారులపై చర్య తీసుకోవడానికి మంత్రి గారు ఎందుకు భయపడుతున్నారో మాకు అర్థం కావడం లేదు. ఈ విధంగా కార్పొరేషన్‌లో అవినీతిపరులైన అధికారులు వుంటే, దాని ఎఫెక్ట్ ప్రభుత్వం మీద వుంటుంది. దానిని మరచిపోవద్దని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. మునిసిపల్ కార్పొరేషన్ సిటీ చీఫ్ ప్లానర్ దేవేందర్ రెడ్డి , ఆయన అవినీతి పనులు అంతా యింతా కాదు. I want to go from grass-roots to the top. ఇంద్రసేనా రెడ్డిగారు పై నుంచి క్రిందకు వచ్చారు. నేను క్రింది నుంచి పైకి వస్తాను. బి.ఆర్.ఎస్. స్కీములో బిల్డింగ్స్ ఎవరైనా కట్టుకోవడం జరిగితే, ఆయనకు చెల్లించవలసిన ముడుపులు చెల్లించినట్లయితే ఆ ప్లాను శాంక్షను ఓ.కె. అవుతుంది. లేకపోతే బి.ఆర్.ఎస్. స్కీములో వున్నా దానిని ప్రక్కన పెట్టడం జరుగుతోంది. ఓల్డ్ డేట్‌లో డి.డి.లు కట్టించుకున్న ఘనత ఈ డిపార్ట్‌మెంట్‌కు కలిగిందని తెలియజేస్తున్నాను. కొంత మంది అధికారులు బ్యాంకర్స్‌తో కొల్యూడ్ అయి ఓల్డ్ డేట్‌తో డిడి లను కలెక్టు చేశారు. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం . ముఖ్యమంత్రిగారు ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ ఏవైనా వుంటే వాటిని ఈ బి.ఆర్.ఎస్. స్కీమ్స్ క్రింద రెగ్యులరైజ్ చేయించుకోవలసిందిగా అనుమతి యిచ్చారు. ఆ సమాచారం రాగానే వార్‌ఫుట్ మీద చర్యలు తీసుకోవడం జరిగింది. ఆ సందర్భంలో ఈ భవనాల రెగ్యులరైజేషన్ కొరకు పాత తేదీలలో డి.డి .లను కలెక్టు చేశారు. ఆ సమాచారం మీ దగ్గర వుందా? మమ్ములను పంపించమంటారా ?

అధ్యక్షా, ఈ రోజు మునిసిపల్ కార్పొరేషన్‌లో ఫైల్స్‌కు సంబంధించి పెద్ద పెద్ద అక్షరాలతో న్యూస్ పేపర్స్‌లో వార్త వచ్చింది. ఆ ఇష్యూపై మంత్రి గారు చర్య తీసుకోవలసివుండగా, ఆయన ఎటువంటి చర్యా తీసుకోలేదు. 'నగర పాలక సంస్థలో ఫైల్స్

మాయం ' 'బల్దియాలో రికార్డ్స్ గల్లంతు ' అంటూ దీనిని గూర్చి వార్తా పత్రికలలో పెద్ద పెద్ద అక్షరాలతో వచ్చాయి. ఆంధ్ర భూమి, ఈనాడు తదితర పత్రికలలో వార్తలు ప్రచురించబడ్డాయి. ఈనాడు మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందినటువంటి ఎస్టేట్ ఫైల్స్ ఒక్కటి కూడా వాళ్ల వద్దలేవని తెలియజేస్తున్నాను. హైదరాబాదులోని మునిసిపల్ ప్రాపర్టీస్ అన్నీ గత 30,40 సంవత్సరాలుగా లీజుకు యివ్వబడ్డాయి. చాలా మంది అవినీతిపరులైన అధికారులు వాటినివి తమ బంధువుల సొత్తు చేసుకున్నారు. ఇప్పుడు వాటిని రైగ్యులరైజ్ చేసి నడుపుతున్నారు. తమ ద్వారా మంత్రిగారికి ఈ సమాచారం మేము అందిస్తున్నాము. దానితోబాటు , ఎక్కడయితే కార్పొరేషనులో ముడుపులు చెల్లించబడుతున్నాయో అక్కడ ఇటువంటి వాటిని ఇగ్నోర్ చేస్తున్నారు. పెట్టీ వెండర్స్‌ను మునిసిపల్ కార్పొరేషను వారు రోజుకు వంద సార్లు ట్రాఫిక్ పోలీసులు ఏదో రకంగా హెరాస్ చేస్తారు. ఇదేమంటే ఫుట్ పాత్‌లపై వ్యాపారం చేయడం నేరం అంటారు. మరి ఫుట్ పాత్‌లపై పెద్ద పెద్ద బిజినెస్‌లు చేయడం వారికి కనపడటం లేదా? మునిసిపల్ కార్పొరేషన్ మంత్రిగారికి సంబంధించిన వారివి 'నెక్లస్ రోడ్డు 'లో రెండు క్యాంటీన్స్ నడుస్తున్నాయి. మరి వాటికి మంత్రి గారు పర్మిషను యిచ్చారా?

మ.1-00

ఈ క్యాంటిన్‌కు మంత్రిగారు పర్మిషన్ ఎందుకు ఇచ్చారో చెప్పమనండి. ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో జరిగే ప్రతి సమాచారాన్ని ప్రజలకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో మీకోసం అనే కార్యక్రమాన్ని అక్కడ పెట్టడం జరిగింది. రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలతోబాటు మొత్తం సమాచారం అక్కడ దొరుకుతుంది. మీ కోసం కార్యక్రమం ప్రక్కనే ఈ స్టాల్‌సు పెట్టుకున్నారు. జంటనగరాలను ఒన్ ఆఫ్ ద మేజర్ సిటీ చేయడానికి మేము ముందుకు పోతున్నామని ప్రభుత్వం వారు చెబుతున్నారు. అది ఎట్లా సాధ్యమవుతుందో చెప్పమని అడుగుతున్నాను. కొంచెము సమయం దొరికితే కుటుంబ సభ్యులతో సహా ప్రశాంతత కోసం నెక్లెస్ రోడ్డుకు వెళదామని అనుకొంటే అక్కడ కూడా ప్రశాంతత లేని వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. మంత్రిగారికి ఏమైన ముడుపులు చెల్లిస్తే మాకు అభ్యంతరం లేదు లేకపోతే వారి మీద ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు. చిన్న చిన్న కొట్లు పెట్టుకుంటే వారిని మీరు ఎందుకు హెరాస్ చేస్తున్నారు? చీఫ్ సిటీ ప్లానర్ విషయంలో ఇంద్రసేనారెడ్డిగారు 500 కోట్ల రూపాయలు అని చెప్పారు నేను క్యాటగారికల్‌గా చెబుతున్నాను నాట్ లెస్ ద్యాన్ 1,000 కోట్ల రూపాయల ప్రాపర్టీస్‌లో వీరియొక్క హస్తం ఉన్నది ఎలాంటి సందేహం లేదని గతంలో కూడా చెప్పాను ఇప్పుడు కూడా చెబుతున్నాను. బంజారాహిల్సులో పెట్రోల్‌పంపు వారు ఇల్లీగల్ గా నిర్మించారని 24 గంటల్లో ప్రభుత్వం వారు కూల్చివేశారు. పై నాట్ అదర్స్ ఈ రకంగా మిగతా వారికి ఎందుకు చేయరని అడుగుతున్నాను. ప్రభుత్వం వారు ఇల్లీగల్‌గా వుందని ఐడింటిఫై చేసి యాక్షన్ తీసుకున్నారు. ఐ టూ ఎగ్రీ, ఎందుకంటే ఇన్ ద లార్జర్ ఇంటరెస్టు ఆఫ్ పబ్లిక్ రోడ్డు వైడనింగ్ కార్యక్రమంలో నేను దగ్గర ఉండి డిపార్టుమెంటు వారితో కోపరేట్ చేశాను. దానికి సాక్షిగా హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమీషనర్ అయ్యంగార్ ఆఫీసర్సు బాక్సులో ఉన్నారు, మంత్రిగారిని అడగమనండి. జంటనగరాలలోని ప్రజలకు, బయట నుంచి వచ్చే టూరిస్టులను ఎట్రాక్టు అయ్యేటటువంటి అవకాశం ఉంటుందని ఉద్దేశ్యంతో మేము కోపరేట్ చేశాము. దానిని రాంగ్‌గా ప్రచారం చేశారు. ఏ ప్రాంతంలో డబ్బులు దొరుకుతాయో వాళ్ల మీద కాన్‌సెంట్రేషన్ చేయరు.

(అంతరాయం)

SRI P. ASHOK GAJAPATHI RAJU: If there is any specific thing let him bring it to the notice of the House.

(డా.డి.రవీంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ డి. నాగేందర్:అధ్యక్షా, నా ఉద్దేశ్యం ఏమంటే ఎక్కడ వారికి ముడుపులు వస్తాయో అక్కడ మాత్రం వారికి ఏమి కనపడదు. కొన్ని స్పెసిఫిక్‌గా వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎక్కడ డబ్బులు వస్తున్నాయో అక్కడ ఇగ్‌నోర్ చేస్తున్నారు. దయచేసి దానిని వేరే అర్ధం తీసుకోకండి. మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఫైల్సు ఏవి కనబడడంలేదో అవి సభ ముందు పెడతారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ ఫైల్సు మిసింగ్‌వలన కార్పొరేషన్‌కు కొన్ని కోట్ల రూపాయలు నష్టం వస్తున్నది ఆ అధికారుల మీద ఎందుకు చర్య తీసుకోరని నేను అడుగుతున్నాను. మున్సిపల్ కార్పొరేషన్‌లో క్రింద నుంచి పై దాకా ప్రక్షాళన చేయవలసిన సమయం ఆసన్నమైనది. ఆ వివరాలు అన్నీ వ్రాసి మంత్రిగారికి పంపించాను, మళ్ళీ ఇప్పుడు మీ ద్వారా పేర్లతో సహా వ్రాసి పంపిస్తున్నాను.

చైర్మన్: పంపించండి.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, నేను ఇంతకు ముందే చెప్పినాను దేవేందర్‌రెడ్డి , ఒక ఆఫీసర్ ,బ్రదర్ రంగారెడ్డి అనే అతను మహబుబ్‌నగర్ జిల్లాల్లో ఉంటాడు. హైద్రాబాదు సిటీలో దేవేందర్‌రెడ్డి చేసే ప్రతి అవినీతి పనికి ఈయన ఏజంటుగా ఉంటాడు. రంగారెడ్డి ఈ మధ్య కాలంలో మహబూబ్‌నగర్‌లో ఒక ప్రోగ్రాము పెట్టి జంటనగరాలలో ఉండే మొత్తం బిల్డర్సును ఇన్‌వైట్ చేశారు.They have collected huge money from them. ఇలాంటి ఆఫీసర్సువల్ల కోట్లాది రూపాయలు మున్సిపల్ కార్పొరేషన్‌యొక్క డబ్బు దుర్వినియోగం అవుతుంది. ప్రాపర్‌టీస్ ఫైల్సు అన్నీ మిసింగ్ అయినాయి ఆ ఫైల్సు వివరాలు మొత్తం సభ్యులకు సర్క్యులేట్ చేయండి. మీ ప్రభుత్వం ట్రాన్సపరెంటు ప్రభుత్వం అయితే ఈ అధికారుల మీద ఇదే సభలో యాక్షన్ తీసుకుంటామని చెప్పి యాక్షన్ తీసుకొంటే then, what I have to say? Even now, I am asksing. What action you are going to take against such Officers? మీ ట్రాన్సపరెన్సీని రుజువు చేసుకోడానికి మొత్తం సమాచారాన్ని సభ ముందు పెట్టండి. ఏ ఫైల్సు మిస్ అయినాయి? ఆ ఫైల్సు మిస్ అయిన సందర్భంలో డిపార్ట్‌మెంటులో ఏ అధికారులు ఉన్నారు? వారి మీద ఏమి యాక్షన్ తీసుకుంటారు? ఈ మొత్తం సమాచారాన్ని సభ ముందు పెట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మ.1.10

శ్రీ జి. బాబూరావు: అధ్యక్షా, మునిసిపల్ కార్పొరేషన్‌లో కొంతవరకు ఫైల్స్ మిస్సింగ్‌లో ఇబ్బంది ఉన్న మాట వాస్తవమే, దానిని కాదనటంలేదు. గౌరవసభ్యులు దేవేందర్‌రెడ్డి మరియు శ్రీరామిరెడ్డిల విషయం ఈ సభదృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. వీరి మీద ఇంతకుముందు కూడా కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. ఏదేమైనప్పటికీ ఎవరైతే చట్ట వ్యతిరేకంగా అవినీతికి పాల్పడుతున్నారో, వారి విషయం ఎప్పుడైతే సభద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురాబడిందో తప్పనిసరిగా వారిపై చర్య తీసుకోవాలని మేము అనుకుంటున్నాము. దేవేందర్‌రెడ్డిగారి గురించి పేరుతో సహా చెప్పారు. కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతి ఇచ్చే విషయం లేక వారి తమ్ముడు చేసే వ్యవహారాలు అన్నీ సమగ్రంగా విచారణ జరిపించాలి. చీఫ్ సిటి ప్లానర్ మీద కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. సిటి ప్లానర్స్‌కు విస్తృతమైన అధికారాలు ఉంటాయి. ఈ అధికారాలు సక్రమం గా ఉపయోగించాలిగాని తమ్ముడిని అడ్డంపెట్టుకుని, ఎవరినో ఏజంట్‌గా పెట్టుకుని వారి ఇష్టం వచ్చినట్లు చేయడం అనేది సమంజసం కాదు. ఒక అధికారి మన చేతులో ఉన్నాడు కదా అని టెంపుల్స్ కట్టిస్తామని బంధువుల ద్వారా బిల్డర్స్ అందరినీ పిలిపించి దీనికి డబ్బు ఇవ్వాలని అనటం సరికాదు. గౌరవసభ్యులు ఎవరి విషయం గురించైతే స్పెసిఫిక్‌గా చెప్పారో వారి తాలూకా ఫైల్స్, వారు గతంలో అప్రూవ్ చేసినవి కూడా తీసుకుని వాటిపై సమగ్రమైన విచారణ జరిపించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, రాజధాని నగరంలో ఉన్న ఎమ్.సి.హెచ్.లో ఫైల్స్ మిస్ అయ్యాయని తాటికాయంత అక్షరాల్తో పేపర్లలో వచ్చింది. ఉదాహరణకు, ‘‘రెక్కలు వచ్చి ఎగిరింది ఒక రెండు కోట్ల ఫైలు’’ అనే హెడ్డింగ్‌తో వచ్చింది. వివరాలలోకి వెళ్తే, ‘‘ అనగనగా ఒక ఫైలు ఉన్నట్లుండి మాయమైపోయింది. అయ్యో, ఆ ఫైలు ఎక్కడ? ఎస్టేట్ ఆఫీసులో ఉండి

ఉంటుంది. లేదు, కాదంటే హౌసింగ్ బోర్డ్‌లో కనుక్కోండి. ఆ బాధ్యత టౌన్ ప్లానింగ్‌దే. అక్కడే మాయమై ఉంటుంది.'' ఆవిధంగా విచారణాధికారులు సమాధానం చెబుతున్నారు. ఇవి వాస్తవాలు, కట్టుకథలు కావు. రూ.2 కోట్లు విలువచేసే ఆ భూమికి సంబంధించిన ఫైలు ఏమైనట్లు? ఎవరు బాధ్యులు? ప్రాథమికంగా ఎవరినైనా సస్పెండ్ చేశారా? కోట్ల రూపాయల ఫైల్స్ మిస్ అవుతున్నాయి. ఆస్తి మాత్రం మునిసిపాలిటీదే. ఫైలు లేదు, మేమేవి చేయాలంటున్నారు. ఆ కోట్ల రూపాయల్లో ఎవరెవరికి ఎంతెంత భాగం ఉంది? ఒకరిని కూడా సస్పెండ్ చేయకపోవటమనేది పరిశీలిస్తే ఎంత బాధ్యతారహితంగా ఉన్నారో అర్థమవుతుంది. prima faciecally it is approved. అయినప్పటికీ దీనిపై ఎటువంటి యాక్షన్ తీసుకోకపోవటం బాధాకరం. దీనిపై ఇమ్మీడియెట్ రియాక్షన్ ఉండాలి. పారదర్శకతకు మన ప్రభుత్వం పెట్టింది పేరు. అవినీతిని అంతమొందించటానికో, పొందించటానికో మనం పెట్టింది పేరు. మరి ఇక్కడ ఇదంతా ఏమైనది? ప్లాన్‌లకు సంబంధించి అనేక కోట్ల రూపాయల ఆదాయ వస్తోంది. అదంతా ఏమౌతుంది?

కాంప్లెక్స్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయి. వాటిద్వారా ఎంత ఆదాయం వస్తోంది? సుమారు రూ.350 కోట్ల ఖర్చు మనం చూపిస్తున్నాము. అందులో నిర్వహణకు రూ.40 కోట్లు ఖర్చవుతుంది. మనం ఎంతోఖర్చుపెడుతున్నాము. ఇది కూడా మిస్సింగ్ ఫైల్స్ వ్యవహారంలాగానే ఉంది. ఫుట్‌పాత్‌ల నిర్మాణం, మరలా వాటి పునర్నిర్మాణం విషయం కూడా ఒక్కసారి పరిశీలించాలి. మేము మలక్‌పేటలో ఎప్పుడూ చూస్తూనే ఉంటాము. వాటిని పడగొట్టడం, తీసివేయడం, మరలా అదే మెటీరియల్‌తో వేయడం జరుగుతోంది. ఈ విధంగా నిధుల దుర్వినియోగం జరుగుతోంది, అందరం చూస్తూనే ఉన్నాము. ప్రభుత్వ ధనం హైదరాబాదులో ఈవిధంగా పట్టపగలే దుర్వినియోగం అవుతున్నది.

అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్స్ పనితీరు వర్ణనాతీతం. వారు బిల్స్ ఇవ్వాలంటే ఇక చెప్పటానికే వీలులేని విషయం. హౌసింగ్ కమిటీకి సంబంధించిన విషయంలోకి వస్తే అక్కడ కొంతమంది కాంట్రాక్టర్స్ లేబర్‌కు జీతాలే ఇవ్వటంలేదు. ఎన్నోసార్లు వారు ధర్నాలు చేశారు. మంత్రిగారికి ఇవన్నీ ఎందుకు తెలియటంలేదో, ఏమిటో? అవన్నీ చూడాలి. ఫైల్స్ మిస్ అయినట్లు prima faciecalగా ఆధారాలు ఉన్నాయి. ఒకటి కాదు, అనేక రకాల ఫైల్స్ మిస్ అయినట్లు ఉన్నాయి. అవి ఎన్నో మీరు చెప్పండి. Chair is the supreme, House is the supreme. కనుక సభలో అటువంటివి ఎన్ని ఉన్నాయో చెప్పండి. అవి ఎన్ని కోట్ల రూపాయలకు సంబంధించినవో చెప్పండి. మనకు వ్యక్తుల పేర్లతో అవసరం లేదు. మనం వెళ్లగొట్టిన నాడు నవాబువద్ద అయిదారు కోట్లు దొరికాయి. ఆయన్ని మనం అంతకుముందు పెద్దమనషని అనుకున్నాము. కోట్లాది రూపాయలు బ్యాంక్ లాకర్స్‌నుండి వెళుతుంటే అతనేమిటో మనకు తెలిసింది. కనుక దయచేసి ఎమ్.సి.హెచ్.లో ఉన్న వివరాలు ఇవ్వండి. మనం బాధ్యతలనుండి తప్పించుకోకూడదు. ప్రజలకు మనం బాధ్యులం. ప్రజలకు మనపై విశ్వాసం కలిగేట్లు చేయాలి. ఇప్పటివరకు ఎన్నికలు పెట్టకుండా పోవటానికి ఇదే ప్రధాన కారణం. దీనిపై సభా కమిటీని వేయాలి. దోషులను వెంటనే సస్పెండ్ చేయాలి.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: స్పీకర్ మేడమ్, గౌరవనీయులు ఇంద్రసేనారెడ్డిగారు, నాగేందర్‌గారు, బాబూరావుగారు, నరసింహయ్యగారు ఈ 304లో హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో జరిగిన ఫైల్స్ మిస్సింగ్ గురించి మాట్లాడారు. ఇటీవలి సంవత్సర కాలంలో ఫైల్స్ కనపడటంలేదనే అంశమేదీ ఎమ్.సి.హెచ్. దృష్టికి రాలేదని గౌరవసభ్యులకు మీద్వారా తెలియచేస్తున్నాను. దాదాపు గత 5, 6 సంవత్సరాలనుండి ఎమ్.సి.హెచ్.లో ఫైల్స్ మిస్ అయ్యాయనే ప్రసక్తే లేదు.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: అంతకు ముందు జరిగాయా?

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: నాకు తెలిసినంతవరకు అంతకుముందు కూడా లేదు. ఎమ్.సి.హెచ్.లో ఫైల్స్ మిస్ కాలేదు. కనపడకుండాపోయిన ఫైల్ ఏదైనా ఉంటే, మీ దృష్టికి వస్తే మీరు నాకు చెప్పండి. ఫలానా ఫైల్ మిస్ అయ్యింది, దీని వెనుక కారణం ఇది అని చెప్పండి, ఏ అధికారైనా తప్పకుండా వారిపై కఠినాతి కఠినమైన చర్య తీసుకుంటాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, వేరే మంత్రిగారు ఒప్పుకున్నారు. వీరేమో ఏమీ జరగలేదంటున్నారు, షేమ్.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: 10 రోజుల క్రిందట గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు కరప్షన్ గురించి మాట్లాడినప్పుడు ఫైల్స్ మిస్ అయ్యాయని చెప్పటం జరిగింది. వారు చెప్పిన రోజునే నేను ఇక్కడి ప్రొసీడింగ్స్ తీసుకుని ప్రిన్సిపల్ సెక్రటరీగారిని విచారణ జరపవలసినదిగా ఆదేశించాను. ప్రిన్సిపల్ సెక్రటరీగారు ఇప్పుడు విచారణ చేస్తున్నారు. నాకు తెలిసినంతవరకు ఎమ్.సి.హెచ్.లో ఇటువంటి సంఘటనలు జరగలేదు. మొఘల్ దర్బార్ హోటల్‌గురించి వారు చెప్పారు. అది ప్రభుత్వ కంట్రోల్‌లోనే ఉంది, ఎమ్.సి.హెచ్. కంట్రోల్‌లోనే ఉంది. చాలా విషయాలు చెప్పారు. రోడ్స్ కటింగ్ విషయం చెప్పారు. పబ్లిక్ పార్క్స్, అపార్ట్‌మెంట్స్, ప్లేగ్రౌండ్స్, కమ్యూనిటి హాల్స్, మార్కెట్ యార్డ్స్, గ్రేవ్ యార్డ్స్, నాళాలు, ట్యాంక్స్ గురించి కూడా చెప్పారు. ప్రతిచోట అవినీతి జరుగుతుందని, ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ జరుగుతున్నాయని చెప్పారు. కొంతవరకు మాత్రమే నేను వారితో ఏకీభవిస్తాను. నాలాలగురించి వారు చెప్పారు.

హైదరాబాదులో మొన్న కురిసిన వర్షాలవల్ల లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి కాబట్టి వాటి పరిరక్షణకు ముఖ్యమంత్రిగారు ఒక కమిటీని ఏర్పాటుచేయాలని అన్నారు. వాటిని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నాళాలను ఎవరైతే ఇల్లీగల్‌గా ఆక్యుపై చేశారో వారందరినీ ఎవాక్యుయేట్ చేపించి, వారిని ఇతర ప్రదేశాలకు పంపించాలని నిర్ణయం తీసుకోవటం జరిగింది. నాగేందర్‌గారు మాట్లాడుతూ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మొత్తం కరప్షన్ అని చెప్పారు. మంచి ఆఫీసర్స్ కూడా ఉన్నారు. హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతున్నాము. ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. హుడా వారు రెండు క్యాంటీన్స్ ఇవ్వటం జరిగిందని వారు చెప్పారు. నా దృష్టికి రాలేదు. హుడావారు రిజల్యూషన్ పాస్ చేసుకుని నెక్లెస్ రోడ్డులో, ఎన్.టి.ఆర్. ట్రస్ట్ ప్రక్కన ఇవ్వటం జరిగింది. టెండర్స్ పిలిచారా, లేదా, ఏరకంగా చేశారు అనేది విచారించి వారికి నేను సమాచారం పంపిస్తాను.

మ.1.20

అదేవిధంగా శ్రీరాంరెడ్డి, దేవేందర్ రెడ్డి అనే ఇద్దరు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ గురించి, కరప్షన్ గురించి గౌరవ సభ్యులు చెప్పారు. ఆరోపణలు వచ్చిన తర్వాత ఎంక్వైరీ చేయవలసిన అవసరం వుంది. ఎంక్వైరీలో వారు తప్పు చేశారని రుజువైతే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. స్పెసిఫిక్ అలిగేషన్స్ ఏమైనా వుంటే చెప్పండి, There is no allegation. ఫలానా ఫైల్ మిస్ అయిందని చెప్పండి, తప్పకుండా ఎంక్వైరీ చేసి కఠినాతికఠినమైన చర్యలు తీసుకుంటాం .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- వాళ్ల మీద ఇంతకుముందు కూడా అలిగేషన్స్ వచ్చాయి, ప్రూవ్ అయ్యాయని చెప్పాం, ఫైల్స్ మిస్ అయ్యాయని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్:- అలాంటిదేమైనా జరిగి వుంటే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు కరప్ట్ ఆఫీసర్స్‌ను సపోర్టు చేయదలుచుకుంటే, ఈ మున్సిపల్ కార్పోరేషన్‌ను బాగు చేయదలుచుకుంటే, వారిని ఇక ఆ భగవంతుడే రక్షించాలి. ఛీఫ్ సిటీ ప్లానర్ మీద ఎసిబి వాళ్లు దాడి చేసి కేసును బుక్ చేస్తే, దాన్ని డ్రాప్ చేశారు. రీసెంట్‌గా మరొక కేసును బుక్ చేసి, అది ప్రైమాఫసీ కేసని, ప్రూవ్ అయిందని చెప్పారు. దానికి తోడు ముఖాముఖి కార్యక్రమంలో కృష్ణయాదవ్ గారు, విజయరామారావుగారిని ఈ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ మీద క్వశ్చన్స్ వేయడం జరిగింది. త్రీ మెన్ కమిటీని వేశారా? లేదా? వారు చేస్తున్నటువంటి అక్రమాలు, అన్యాయాలు రుజువు అయ్యాయా? లేదా? ప్రూవ్ అయ్యాయని మినిస్టర్ గారే చెప్పారు. మళ్లీ ఈరోజు కాలేదని అంటున్నారు.

మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వుండే పబ్లిక్ ప్లేసెస్, ఎక్సెస్ ల్యాండ్, పార్కులు, గవర్నమెంటు ల్యాండ్స్ మొదలైన వాటిని లీజ్‌కు ఇస్తే గ్రాబ్ అయ్యాయని పేపర్లలో వచ్చింది, మేము కూడా చెప్పాం, ఏమీ లేదని మంత్రిగారు చెబుతున్నారు. ఇంతకన్నా అవాస్తవం మరొకటి లేదు. కరప్ట్ ఆఫీసర్స్‌ను మీరు షీల్డ్ చేయకండి, వారిని సస్పెండ్ చేయండి, ఒక హౌస్ కమిటి వేయండి, వాస్తవాలు బయటకు వస్తాయి, ఫైల్స్ ఎన్ని వున్నాయో బయటకు వస్తాయి. మున్సిపల్ ప్రాపర్టీస్‌ను రక్షించవలసిన అవసరం వుందని మీద్వారా మంత్రిగారికి తెలయజేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్:- ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే, ఫైల్ మిస్సింగ్ గురించి ఈ మధ్య కాలంలో మాకు ఎటువంటి సమాచారం లేదని మంత్రిగారు చెబుతున్నారు, ఇంతకు ముందు ఏమైనా ఆ ఫైల్స్ మిస్సింగు గురించి సమాచారం వచ్చిందా? మేము చాలా స్పెసిఫిక్‌గా చెప్పాం, అయినా ఇంకా ఏమైనా సమాచారం వుంటే ఇవ్వండని అడుగుతున్నారు, అధికారంలో వున్నది మీరా? లేక మేమా? అధికారం చేతిలో వుంటే దుర్వినియోగం చేయడానికి వున్నారు మీరు . ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసున్న అధికారుల మీద చర్యలు తీసుకోవడానికి మాత్రం మీరు రెడీగా లేరు. అధికారులు చేస్తున్న అవినీతిని ప్రోత్సహిస్తున్నారా? దాన్ని అరికట్టడానికి ప్రయత్నం చేస్తారా?

ఇంతకుముందు సిల్ట్ గురించి చెప్పారు. ఈ మధ్య కాలంలో డీసిల్టింగ్ పేరు మీద హైదరాబాదు సిటీలో రూ.6కోట్లు ఖర్చు పెట్టారు. నాలాల గురించి చెప్పారు. పేదవాళ్లు ఎవరైతే వున్నారో వారిని ఆ నాలాల మీద నుంచి తొలగించి వారికి ఎక్కడైనా పునరావాసం కల్పించమని మేము కూడా చెప్పాం. మరి మీరు మెయిన్ రోడ్డు మీద, నాలా మీద డ్వాక్రా బిల్డింగ్ కట్టారు కదా, దానికి ఏమి చెబుతారు? నాలాలు అన్యాక్రాంతం అయిపోయాయి, చాలా మంది పేద వాళ్లు వుంటున్నారు, వాటిని క్లియర్ చేయడానికి అందరూ సహకరించాలని ముఖ్యమంత్రి కోరితే, వరదలు వచ్చినపుడు ఈ పేదవాళ్లు కూడా ఇబ్బంది పడతారనే ఉద్దేశ్యంతో మేము కూడా దానికి ఒప్పుకున్నాము.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మేడమ్ స్పీకర్, ఈ మధ్య కాలంలో ఫైల్స్ మిస్సింగ్ గురించి సమాచారం రాలేదని అంటున్నారు, ఇంతకు ముందు ఏమైనా సమాచారం వుందా? ఏ ఫైల్స్ మిస్ అయ్యాయో చెప్పండి.

శ్రీ ఎస్.ఎండి.ఫరూక్:- అధ్యక్షా, అవినీతి అధికారులను వెనకేసుక రావలసిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, కొన్ని ప్రదేశాలు అన్యాక్రాంతం అయిపోయాయని చెప్పడం జరిగింది. ఎంసిహెచ్ కు చెందిన పార్కులు, స్థలాలు, ఫూట్‌పాత్‌లు అన్యాక్రాంతం అయ్యాయి, మసీదులు, చర్చిలు, దేవాలయాలు కట్టారు. అది వాస్తవం, అవి అంతా సెన్సిటివ్ ఇష్యూలు కాబట్టి ఈ రోజుల్లో వాటిని తాకలేము. ఫైల్స్ మిస్సింగ్ లేదని చెబుతున్నాను. ఫలానా ఫైల్ మిస్ అయిందని

చెప్పండి, ఏ ఫైల్ మిస్ కాలేదు, మిస్ అయినట్లు నా దృష్టికి రాలేదు. కావాలంటే ఎంసిహెచ్ ప్రాపర్టీస్ కు సంబంధించిన విషయాలను మీకు సబ్‌మిట్ చేస్తాను, లేకపోతే ఈ హౌస్‌లో పెడతాను, ఎన్ని ప్రాపర్టీస్ వున్నాయో తెలుస్తుంది.

(అంతరాయం)

On the floor of the House చెబుతున్నాను, ఏ ఫైల్ మిస్ కాలేదు. ఫైల్స్ మిస్ అయినట్లు నా దృష్టికి రాలేదు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- ఈ విషయం గురించి రోజా పేపర్లో వచ్చింది, ఎందుకు మీరు ఆఫీసర్స్‌ను షీల్డ్ చేస్తారు? సంబంధిత అధికార్లను సస్పెండ్ చేసి ఎంక్వైరీ చేయండి. ప్రైమాఫసీ కేసు వుందని ఎసిబి వారు కూడా చెప్పారు, సంబంధిత ఆఫీసర్‌ను అక్కడే వుంచిన తర్వాత వాస్తవాలు ఎలా బయటకు వస్తాయి? ఎంక్వైరీ చేయడానికి ఒక హౌస్ కమిటీని వేయండి.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్:- అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేయమంటున్నారు, ఎంక్వైరీ చేయనిదే ఏవిధంగా సస్పెండ్ చేస్తాం, ఎంక్వైరీ చేసిన తర్వాత రుజువు అయితే తప్పకుండా సస్పెండ్ చేయడం జరుగుతుంది . దీనికి హౌస్ కమిటి అవసరం లేదు, ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఎంక్వైరీ చేస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఇంతకుముందు ఒక కేసును డ్రాప్ చేశారు, కృష్ణయాదవ్‌గారు, విజయరామారావుగారు ముఖాముఖి ప్రోగ్రాంలో మాట్లాడినపుడు కూడా ఆరోపణలు రుజువు అయ్యాయి.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్:- ఎంక్వైరీ కంటిన్యూ అవుతోంది, లేకపోతే ఆ ఇద్దరి అధికారులను అక్కడి నుంచి షిఫ్ట్ చేస్తాము.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- మీకు మంత్రిగారి నుంచి రిప్లై అవసరం లేదా?

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- ట్రాన్స్‌ఫర్ చేయడమన్నది పనిష్మెంట్ కాదు. ముందు అక్కడ వున్న ఆఫీసర్స్‌ను సస్పెండ్ చేసి ఎంక్వైరీ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. కరప్ట్ ఆఫీసర్స్‌ను షీల్డ్ చేయవద్దు, మీకు చెడ్డ పేరు వస్తుంది.

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్:- ప్రిన్సిపల్ సెక్రటరీగారు ఎంక్వైరీ చేస్తున్నారు. స్పీకర్‌గారు ఆదేశాలు ఇస్తే వారి ఇద్దరిని అక్కడి నుంచి షిఫ్ట్ చేసి, ప్రిన్సిపల్ సెక్రటరీ గారు రిపోర్టు ఇచ్చిన తర్వాత దాన్ని మీకు తెలియజేస్తాను.

శ్రీ డి.నాగేందర్:- నేను చాలా కాలం క్రితం రిటెన్‌గా మీకు ఒక కాంప్లెయింట్ ఇచ్చాను. నాంపల్లి సియారాతో భీమిరెడ్డి మీద ఇంతవరకు మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? ఏ ఆఫీసర్స్ మీదైతే ఆరోపణలు వచ్చాయో, వారిని అక్కడి నుంచి షిఫ్ట్ చేసి థొరోగా ఎంక్వైరీ చేయండి, ప్రాపర్‌గా రిపోర్టు వచ్చేలా చూడండి.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్:- ఆఫీసర్స్ మీద ఆరోపణలు వచ్చిన తర్వాత ఎంక్వైరీ చేయకుండా ఎలా సస్పెండ్ చేస్తాం? మీరు ఆదేశాలు ఇస్తే వారిద్దరినీ అక్కడి నుంచి షిఫ్ట్ చేస్తాం .

మేడమ్ స్పీకర్:- షిఫ్ట్ చేసి ఎంక్వైరీ చేయండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి:- ఇటువంటి వాస్తవాలు బయటకు రావాలంటే ముందు వారిని సస్పెండ్ చేయాలని మరొకసారి మీద్వారా మంత్రిగారిని రెక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎన్.ఎండి.ఫరూక్:- ఆఫీసర్స్ మీద వచ్చిన ఆరోపణలు రుజువైతే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం .

మ.1.30

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః కరప్ట్ ఆఫీసర్స్‌ను షీల్డ్ చేయవద్దని, సస్పెండ్ చేయాలని రెక్వెస్ట్ చేస్తున్నాను. మంత్రిగారు ఒప్పుకోవడం లేదు. కాబట్టి ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ సున్నం రాజయ్యః మేడమ్ స్పీకర్, అవినీతి అధికారులను సస్పెండ్ చేయకపోగా, హౌస్‌కమిటీ వేయనందుకు సిపిఎమ్ పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎం పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ డి.నాగేందర్ః అధ్యక్షా, మేము సమాచారం ఇచ్చాము. మా ఉద్దేశ్యం ఏమిటంటే, ఈ ప్రభుత్వం పదేపదే చెబుతుంది. అవినీతిపరులను ప్రోత్సహిస్తున్నారు. సియారా గెస్ట్ హౌస్, నాంపల్లిలో భీమ్‌రెడ్డి అనే అతను అవినీతి పనులు చేస్తున్నారు. ఇలాంటి అవినీతి పరులను ప్రోత్సహించడం మంచిదికాదు. మరొకసారి ఆలోచించండి. వారు అవినీతి కార్యక్రమాలు చేస్తున్నారు.

## 2000-2001 సం . నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

(కొనసాగింపు)

| | | | |
|---|---|---|---|
| 1. | అభ్యర్థన నెం . | XLII | గనులు, ఖనిజాలు |
| 2. | అభ్యర్థన నెం . | XLI | పరిశ్రమలు |
| 3. | అభ్యర్థన నెం . | XL | గ్రామీణ, లఘు పరిశ్రమలు |

| | | | |
|---|---|---|---|
| 4. | అభ్యర్థన నెం . | XXIII | కార్మిక, ఉపాధి కల్పన |
| 5. | అభ్యర్థన నెం . | XXVIII | ఉన్నత విద్య |
| 6. | అభ్యర్థన నెం . | LIV | క్రీడలు, కళలు, సంస్కృతి |
| 7. | అభ్యర్థన నెం . | XVIII | పాఠశాల విద్య |
| 8. | అభ్యర్థన నెం . | XIX | సాంకేతిక విద్య |
| 9. | అభ్యర్థన నెం . | LII | అల్పసంఖ్యాక వర్గ సంక్షేమం |
| 10. | అభ్యర్థన నెం . | XXIV | సాంఘిక సంక్షేమం |
| 11. | అభ్యర్థన నెం . | XXVII | మహిళా, శిశు సంక్షేమం |
| 12. | అభ్యర్థన నెం . | XXV | గిరిజన సంక్షేమం |
| 13. | అభ్యర్థన నెం . | XXVI | గిరిజన ఉప ప్రణాళిక |
| 14. | అభ్యర్థన నెం . | LIII | వెనుకబడిన తరగతుల సంక్షేమం |
| 15. | అభ్యర్థన నెం . | XXXVI | గ్రామీణాభి వృద్ధి |
| 16. | అభ్యర్థన నెం . | XXI | పట్టణాభి వృద్ధి |
| 17. | అభ్యర్థన నెం . | XLIX | స్థానిక సంస్థలకు, పంచాయతీ రాజ్ సంస్థలకు నష్టపరిహారములు మరియు కేటాయింపులు |
| 18. | అభ్యర్థన నెం . | LI | గృహ నిర్మాణం |
| 19. | అభ్యర్థన నెం . | XX | వైద్య మరియు ఆరోగ్య సేవలు |
| 20. | అభ్యర్థన నెం . | IX | రవాణవ పరిపాలన |
| 21. | అభ్యర్థన నెం . | XV | ప్రజా పనులు |
| 22. | అభ్యర్థన నెం . | XLIII | చిన్న తరహా ఓడరేవుల అభివృద్ధి |
| 23. | అభ్యర్థన నెం . | XLIV | రోడ్లు, వంతెనలు |
| 24. | అభ్యర్థన నెం . | II | గవర్నరు మరియు మంత్రి మండలి |
| 25. | అభ్యర్థన నెం . | IV | ఎన్నికలు |
| 26. | అభ్యర్థన నెం . | XI | సచివాలయం మరియు విధ పరిపాలన సర్వీసుల |
| 27. | అభ్యర్థన నెం . | I | రాష్ట్ర శాసనమండలి |
| 28. | అభ్యర్థన నెం . | XXII | సమాచారం మరియు ప్రచారం |
| 29. | అభ్యర్థన నెం . | XLVII | పర్యటన |

MADAM SPEAKER: Today is the 18th and last day of the discussion on Budget for the year 2000-2001. Now it is 1.30 p.m. and all the demands have to be voted.

{CUT MOTION Nos.156 to 325}

MADAM SPEAKER: Now I put the demands for grants to vote. The question is:

"That the Government be granted a sum not exceeding Rs.7,59,57,000/- under Demand No.XLII - Mines and Minerals",

"That the Governmnent be granted a sum not exceeding Rs.76,58,61,000/- under Demand No.VLI - Industries",

"That the Government be granted a sum not exceeding Rs.122,60,55,000/- under Demand No.XL - Village and Small Industries',

"That the Government be granted a sum not exceeding sRs.37,44,33,000/- under Demand No.XXIII - Labour and Employment",

"That the Government be granted a sum not exceeding Rs.935,09,70,000/- under Demand No.XXVIII - Higher Education",

"That the Government be granted a sum not exceeding Rs.138,47,74,000/- under Demand No.LIV - Sports, Art and Culture",

"That the Government be granted a sum not exceeding Rs.2970,35,80,000/- under Demand No.XVIII - School Education",

"That the Government be granted a sum not exceeding Rs.113,31,67,000/- under Demand No.XIX - Technical Education",

"That the Government be granted a sum not exceeding Rs.33,58,32,000/- under Demand No.LII - Minority Welfare",

"That the Government be granted a sum not exceeding Rs.552,52,79,000/- under Demand No.XXIV - Social Welfare",

"That the Government be granted a sum not exceeding Rs.279,86,96,000/- under Demand No.XXVII - Women and Children",

"That the Government be granted a sum not exceeding Rs.412,70,30,000/- under Demand No.XXV - Tribal Welfare",

"That the Government be granted a sum not exceeding Rs.93,52,27,000/- under Demand No.XXVI - Tribal Sub-plan",

"That the Government be granted a sum not exceeding Rs.283,48,21,000/- under Demand No.LIII - Backward Classes Welfare",

"That the Government be granted a sum not exceeding Rs.2641,56,85,000/- under Demand No.XXXVI - Rural Development",

"That the Government be granted a sum not exceeding Rs.510,95,22,000/- under Demand No.XXI - Urban Development",

"That the Government be granted a sum not exceeding Rs.94,13,92,000/- under Demand No.XLIX - Compensations and Assignments to Local Bdies and Panchayati Raj Institutions",

"That the Government be granted a sum not exceeding Rs.398,22,26,000/- under Demand No.LI - Housing",

"That the Government be granted a sum not exceeding Rs.1464,20,05,000/- under Demand No.XX - Medical and Health Services",

"That the Government be granted a sum not exceedingl Rs.30,99,45,000/- under Demand No.IX - Transport Administratiaon",

"That the Government be granted a sum not exceeding Rs.148,26,79,000/- under Demand No.XV - Public Works",

"That the Government be granted a sum not exceeding Rs.8,67,68,000/- under Demand No.XLIII - Minor Port Development",

"That the Government be granted a sum not exceeding Rs.1211,18,08,000/- under Demand No.XLIV - Roads and Bridges",

"That the Government be granted a sum not exceeding Rs.7,48,51,000/- under Demand No.II - Governor and Council of Ministers",

"That the Government be granted a sum not exceeding Rs.5,89,88,000/- under Demand No.IV - Elections",

"That the Government be granted a sum not exceeding Rs.316,18,57,000/- under Demand No.XI - Secretariat and other miscellaneous Administrative Servcices",

"That the Government be granted a sum not exceeding Rs.22,54,19,000/- under Demand No.I - State Legislature",

"That the Governmnent be granted a sum not exceeding Rs.72,76,06,000/- under Demand No.XXII - Information and Publicity" and

"That the Government be granted a sum not exceeding Rs.18,53,72,000/- under Demand No.XLVII - Tourism."

{Pause}

The motion was adopted and the demands were granted.

## ప్రభుత్వ బిల్లులు

## 2000, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా (ప్రజలు పాల్గొను) (సవరణ) బిల్లు

(ఎల్.ఎ. బిల్లు నెం . 36/2000)

SRI K.SRIHARI: Madam, I beg to move:

"That the Andhra Pradesh School Education {Community Participation} {Amendment} Bill,2000 be taken into consideration."

MADAM SPEAKER: Motion moved. Do you want to explain the salient features of this Bill?

SRI K.SRIHARI: If you ask me to do so, Madam. Otherwise, it is a very small amendment.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః అధ్యక్షా, విద్యాకమిటీలలో మహిళలను యాభై శాతం తీసుకోవడంలో కాంగ్రెసు పార్టీ తరపున హర్షిస్తూ .........

(అంతరాయం)

వద్దంటే చెప్పండి. మహిళలకు సముచితమైన స్థానం తీసుకురావాలని చూస్తున్నారు. మొట్టమొదటగా ఈ ఆర్డినెన్సును తీసుకువచ్చింది రాజీవ్‌గాంధీగారు. దానిననుసరించి, మహిళలకు సముచితమైన స్థానం ఇవ్వాలనే దానిలో కాంగ్రెసు పార్టీ ముందుంటుంది.

మ.1 .40

దీంట్లో సబ్‌క్లాజు ఇచ్చారు . ఎలక్షన్స్ లేకుండా, అప్రజాస్వామికంగా కాలవ్యవధిని ఇంకా పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము . పైన నేమో మహిళలు సగభాగమని బిల్లులో అంటున్నారు . క్రింద చూస్తే, ఎలక్షన్స్ లేవు అంటున్నారు . ఎలక్షన్సు లేనప్పుడు మహిళలకు సగభాగం ఏ విధంగా వస్తుంది . మాకు అర్థం కావడం లేదు . విద్యా కమిటిలు లాంచనప్రాయంగా వున్నాయి . వీటికి విధులుగాని, నిధులుగాని లేవు . కేవలం ప్రపంచబ్యాంకు యొక్క ఆదేశాలును అమలు చేస్తున్నామని చెప్పుకోవడానికి మాత్రమే విద్యా కమిలు ఏర్పాటు చేశారు . జండాలు లాక్కునే దగ్గర తగాదాలు వస్తున్నాయి . రాజకీయాలు చేయకూడదని, వారి విద్యాభ్యాసం దెబ్బ తింటుందని, విద్యార్థులకు

ఎన్నికలు తీసేసి, పెద్దలకు ఎన్నికలు పెట్టడం వల్ల పెద్దలు రాజకీయాలకు పాయేటటువంటి దానదిని మనం ఆపుచేయాల్సిని అవసరం వుంది . ఎండివో . కు గ్రాంట్సు ఇస్తున్నారు . ఖర్చు కూడా ఆయనే చేస్తున్నాడు . అదికాకుండా, విద్యాకమిటీలకే గ్రాంట్సు ఇస్తే కొంతవరకు చేశామనే తృప్తి అయినా మిగులుతుంది . అది కూడా లేదు . ఈ బిల్లు మూవ్ చేయడం – మహిళలకు ఇచ్చిన అవకాశాన్ని ఆ బిల్లులోనే గండి కొట్టిన వారవుతారని మంత్రిగారికి తెలియచేస్తూ దానిని సవరించుకోవాలని కోరుచున్నాను .

శ్రీ కడియం శ్రీ హరి :–మేడమ్ స్పీకర్ పాఠశాల విద్యను మెరుగు పర్చాలని, ప్రభుత్వ అధ్వర్యంలో ఉన్నత ప్రమాణాలను సాధించడానికి 1998లో ప్రజల భాగస్వామ్యం కొరకు స్కూలు ఎడ్యుకేషన్ ఏక్టును 1988లో తీసుకురావడం జరిగింది . అయితే ప్రస్తుతం వున్న కమిటి యొక్క టరమ్ అయిపోయింది . కొత్తగా కమిటిల ఎన్నికలు నిర్వహించవలసిన అవసరం వుంది . ఈ పాఠశాలల నిర్వహణలో మేనేజ్‌మెంటు కొరకు, ఎడ్యుకేషన్ స్టాండర్డు కొరకు మహిళలను అధ్యక్షులుగా వుంటె, ఫ్యామిలి లిటరెసి పై ఎక్కువ శ్రద్ధ వహిస్తారని ఉద్దేశ్యంతో మంచి లక్ష్యంతో ఈ కమిటీల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ చేయాలని ఈ ఎమెండుమెంటును తీసుకురావడం జరిగింది . వివేకానందరెడ్డిగారు చెప్పినట్లుగా వాయిదా వేసే ఉద్దేశ్యం లేదు . బిల్లులో ఒక ప్రొవిజన్ పెట్టాము . ఈ బిల్లు పాసు కాగానే ఇమ్మిడియేట్‌గా విద్య కమిటిలకు ఎన్నికలు నిర్వహించబోతున్నామని తెలియచేస్తున్నాను .

శ్రీ ఎన్ .రఘువీరారెడ్డి :– ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు . విశ్వాసాన్ని కోల్పోయారు . మండల్ ఎలక్షన్స్ పెట్టలేదు – జిల్లాపరిషత్తులకు పెట్టలేదు . హైకోర్టులో స్టే తెచ్చుకున్నారు . ఈ వన్ ఇయర్ ప్రొవిజన్ పెట్టుకుని,ఎలక్షన్స్ జరుపలేరు . డేట్ చెప్పండి? ఎపప్పటిలోగా పెడతారు? మండల్స్‌కు, జిల్లాపరిషత్తులకు ఎపుడు ఎన్నికలు పెడతారు?

శ్రీ ఎం . ధర్మారావు:– విద్యాకమిటిల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ పెట్టడం హర్షించదగిన విషయం . మహిళలపట్ల అంకితభావంతో నూటికి నూరు శాతం నేను దీనిని బలపరుస్తున్నాను . విద్యాకమిటిల్లో చొరవ బాగా వుండాలి . అవమానకరంగా వుంది . ఇమ్మిడియేట్‌గా ఎడ్యుకేషన్ కమిటిలకు ఎన్నికలు పెట్టాలని కోరుచున్నాను .

శ్రీ కడియం శ్రీహరి :– పేరెంట్సు కమిటి వుంది, స్కూలు ఎడ్యుకేషన్ కమిటి ఉంది – స్కూలు ఎడ్యుకేషన్ కమిటి వుంది . ఈ ఎమెండుమెంటును ఉపయోగించుకుని ఎన్నికలు వాయిదా వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు . ప్రజాస్వామ్యంపై నమ్మకం వుంది . సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ను ఎంకరేజ్ చేయాలని , పాఠషాల నిర్వహణను అభివృద్ధి చేయాలనే వీటిని తీసుకు వచ్చాము . మహిళలకు అవకాశం ఇవ్వాలని తీసుకువిచ్చాము . ఈ ఎమెండుమెంటు పాసు కాగానే వెంటనే ఎన్నికల షెడ్యూలు ఎనౌన్సు చేసి విద్యాకమిటిలకు ఎన్నికలు జరుపుతామని తమ ద్వారా మనవిచేస్తున్నాను .

Dr. M.V. MYSOORA REDDY: Madam, in the Statement of Objects and Reasons it is stated, "Since Anganwadis, Balwadi which fall under the adminitrative control of Woman and Child Welfare Department, which have already constituted "Mothers Committees" they need to be exampted" ఈ పేరా గ్రాఫ్‌ను మంత్రిగారు ఎక్సుప్లెయిన్‌చేయాలి . అందరి దగ్గర వున్నాయి కాపీలు .

శ్రీ కడియం శ్రీహరి :– ఇంతకు ముందు అంగన్‌వాడి, బాల్వాడి, ప్రిప్రైమరి స్కూల్సుకు కమిటిలను కాన్‌స్టిట్యూట్‌చేశాము . బాల్వాడి, అంగన్‌వాడి , మదర్ కమిటిస్ , వుమెన్ అండ్ ఛైల్డు వెల్ఫేర్ డిపార్టుమెంటు

కాన్స్టిట్యూట్‌చేస్తున్నారు . స్వీయ పర్యవేక్షణలో పనిచేస్తున్నారు . అవి అవసరం లేదని కాన్స్టిట్యూట్‌చేయడం లేదు . మదర్ కమిటిస్ వున్నాయి . ప్రి ప్రైమరి, అప్పర్ ప్రైమరి స్కూల్సు, హైస్కూల్సు కు మాత్రమే కమిటిస్‌ను ఏర్పాటు చేయడానికి దీనిని తీసుకువచ్చాము . ఢిఫరెంటు మేనేజ్‌మెంటు వస్తుంది .

డా. ఎం వి . మైసూరారెడ్డి :- ఈ స్కూల్సు ఏవి? ఆ స్కూల్సు ఏవి?

శ్రీ కడియం శ్రీహరి :- అంగన్‌వాడికి, బాల్వాడిస్‌కు , ప్రి ప్రైమరి, అప్పర్ ప్రైమరి స్కూల్సుకు, వుమెన్ అండ్ చైల్డు వెల్‌పేర్ డిపార్టుమెంటు ద్వారా మదర్‌కమిటిస్‌ను ఏర్పాటు చేశారు . మల్లీ ఏర్పాటు చేస్తే, ఒక ఇన్‌స్టిట్యూషన్ మీద రెండు మేనేజ్‌మెంట్ల సూపర్‌విజన్ వుంటుందని దానిని తీసివేశారు .

(అంతరాయం )

MADAM SPEAKER:- The question is:

"That ther Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2000 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered

## Clauses

MADAM SPEAKER:- There are no amendments to clauses 2 to 10, Clause 1, Enacting Formula and Long Title which are before the House. The question is:

"That Clauses 5 to 10, Clause 1, Enactiong Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clauses 2 to 10, Clause 1, Enaciong Formula and Long Title were added to the Bill

SRI K.SRIHARI:- Madam, I beg to move:

"That the Andhra Pradesh School Education (Community Participation (Amendment) Bill, 2000 be passed".

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2000 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, i.e., Sunday, the 17th September, 2000.

(The House then adjorned at 1.48 p.m. to meet again at 8.30 AM on Sunday, the 17th September, 2000)

***